ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమ వారము, ఫిబ్రవరి 26, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- II నంబరు --2

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 7

## MONDAY, THE 26th FEBRUARY, 2007

### 12 L.A. IX S. VOL-- II No. - 2

7 - Phalgun, 1928 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ  కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ  డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్  చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఎనిమిదవ రోజు )
సోమవారము, ఫిబ్రవరి **26, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

3. సభా సమక్షంలో పెట్టిన పత్రము

4. సభా కార్యక్రమము

5. జీరో అవర్

6. అర్జీ సమర్పణ

7. ప్రభుత్వ తీర్మానము

సెమీ కండక్టర్ పరిశ్రమకు కేంద్ర అనుమతిపై ధన్యవాదాలు తెలుపుట గురించి (ఆమోదించబడినది)

8. 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - సాధారణ చర్చ (4వ రోజు) (కొనసాగింపు)

9. ప్రకటన

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: We have received six adjournment motions today. The first one given notice of by Sri T.Devender Goud Garu and others regarding failure of the Government to protect the welfare of dalits by providing adequate budgetary allocations, is disallowed.

The other adjournment motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding allocation of funds under special component and tribal sub-plans to SCs and STs and to appoint nodal agencies for their utilization, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding implementation of recommendations of Punnayya Commission report and delay in appointing a new Chairman for S.C. Commission to solve the various problems of SCs and STs in the State, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding allocation of budget basing on the population to the SCs and STs and to solve their various problems, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the problems faced by dalits in the State including non-filling of SC backlog posts, inadequate budgetary allocations and delay in appointing a new Chairman for S.C. Commission, is also disallowed.

The last adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the action taken by the Government against the officers responsible for issuance of G.O.938 to control the freedom of media, is disallowed.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమ తమ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అనుమతించవలసిందిగా కోరసాగారు)
మీరు దయచేసి ఒక నిమిషం కూర్చోండి. మీరు ఈ రోజు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే ఈ రోజు బడ్జెట్‌పైన చర్చించే అవకాశం ఉంది. ఈరోజు క్వశ్చన్ అవర్ కాగానే,you complete the discussion and await Government's reply. మీరు చెప్పిన అంశాలన్నీ budget related అంశాలే. వాటినే మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ కింద ఇచ్చారు. We will go on to Question Hour. You take up in your budget.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : బడ్జెట్‌కు దీనికి సంబంధం లేదు సార్.

MR.SPEAKER: Immediately after Question Hour, we will go on to budget. Devender Goud Garu has already spoken for 2 ½ hours on the budget. Next speaker will continue on the budget. ఎస్....నర్సింహయ్యగారూ,వెంకటరెడ్డిగారూ, ఓవైసీగారూ, విజయరామారావుగారూ మీరందరూ మాట్లాడండి. You have ample time. Please put forward your argument and then await Government's reply. ఇంతేకాదు, బిఏసిలో మనం నిర్ణయం తీసుకున్నాము. ఎస్సీ, ఎస్టీ, బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్‌ను మొదటి డిమాండ్‌గా తీసుకుని

చర్చించాలని. ఆ నిర్ణయం ప్రకారం ఆ డిమాండ్స్ అన్నీ మొదటి డిమాండ్‌గా డిబేట్‌కు వస్తాయి కాబట్టి మీరు అప్పుడు మాట్లాడవచ్చు. Let us not waste any further time.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : ఇందులో ఆర్థిక భారం లేదు సార్ ......

మిస్టర్ స్పీకర్ : ఆర్థికంగా ఇబ్బంది లేకపోయినా, బడ్జెట్‌పైన మాట్లాడే సందర్భంలో చెప్పవచ్చు.

('ఆర్థిక భారం లేని దళితుల సమస్యల్ని పరిష్కరించాలి ' అని వ్రాసి ఉన్న ప్లకార్డులను సిపిఎం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

ఈరోజు బడ్జెట్‌పైన నాలుగవ రోజు చర్చ జరగబోతున్నది. ఇప్పటి వరకు కేవలం ఒకే ఒక సభ్యులు మాట్లాడారు. దయచేసి దానిని మీరంతా గమనించండి.

(అంతరాయం)

You complete the discussion and await Government reply. మీ సమస్య పరిష్కారం కావాలంటే ప్రసంగాల ద్వారానే అవుతుంది, అల్లరితో కాదు. బడ్జెట్‌పైన చర్చ జరిగే సందర్భంలో మాట్లాడండి. Now Question Hour. Question No.7313. We will go on to Question Hour. You take up in your budget,

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రభుత్వం ఏమి చెపుతుందో చెప్పమనండి. మేము కూర్చొంటాము.

MR.SPEAKER: We are in the midst of budget. ఈ రోజు నాలుగవ రోజు. ఇంతవరకు కేవలం ఒకే ఒక సభ్యుడు మాట్లాడారు. Only one party has spoken on the budget. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి దయచేసి. No, that is enough. బడ్జెట్‌పైన చర్చించడానికి ఇంకా మూడు రోజుల సమయం ఉంది. ఆ తర్వాత డిమాండ్స్ పైన చర్చ జరుగుతుంది. అందులో కూడా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ డిమాండ్సే మొదటి అంశంగా ఉంది. కాబట్టి మీరు అందులో మాట్లాడవచ్చు.......

("దళితుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను సిపిఎం పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు)

(ఈ దశలో తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

You have opportunity. Time is there. Kindly utlise it. This is what I am appealing.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : అధ్యక్షా, జి.ఓ.ఎం.ఎస్. నంబరు 17ను ప్రభుత్వం జారీ చేసింది.......

మిస్టర్ స్పీకర్ : ఈరోజు మీరే మాట్లాడుతారు. You are entitled to make your speech. మీరు చెప్పదలచుకున్నదంతా బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పండి. You are entitled to so much of time. The Government is entitled for its reply.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం)

మీరు ఈ అంశాన్ని హైలైట్ చేయాలనుకున్నారు. I disallowed the adjournment motion. ఈ అంశాన్ని చర్చించే మార్గాలు చూపించమన్నారు. అది చెప్పాను. What more do you want now? This is not proper.

(సిపిఎం పార్టీ సభ్యులు పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

గఫూర్ సాబ్, మీరంతా సీనియర్ సభ్యులు. మీకు అవగాహన ఉంది. ఈరోజు బడ్జెట్ పైన చర్చ కొనసాగుతుంది. ఈరోజు నాల్గవ రోజు. ఇప్పటివరకు ఎంత మంది సభ్యులు మాట్లాడారు?......

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, సార్, ఒక్క అవకాశం ఇవ్వండి.........

MR.SPEAKER: You speak today itself immediately after Question Hour. సమస్య పరిష్కారం కొరకు మార్గాలు చూపించాను. మళ్లీ అదే ఇబ్బంది పెడితే ఎట్లా? I have shown you the way. This is not good.

(అంతరాయం)

(" జనాభా ప్రాతిపదికన దళితులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి " , దళితుల సమస్యలు పరిష్కారించాలి " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను సిపిఐ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

మనం బడ్జెట్ జనరల్ డిస్కషన్ మధ్యలో ఉన్నాము. ఈరోజు, రేపు, ఎల్లుండి వరకు టైమ్ ఉంది. ఆ తర్వాత డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంది. అందులో కూడా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ డిమాండ్సే మొదటి డిమాండ్‌గా చర్చించబోతున్నాము. అప్పుడు వివరంగా మాట్లాడుకోవచ్చు. రాబోయే వారం, పది రోజులు చర్చ జరుగుతుంది. మీరు ఏ విషయం ప్రయార్టీ అనుకుంటారో, దాన్ని తీసుకుని మాట్లాడవచ్చు. The Government will reply. ఇప్పుడు అల్లరి చేస్తే ఏమి వస్తుంది? మీ ఉపన్యాసాల్లో చెప్పండి. Please go back to your seats. చంద్రశేఖర్‌గారూ, శాసనసభలో ఎప్పుడు పడితే అది మాట్లాడాలంటే ఎట్లా? ప్రశ్నోత్తరాల సమయం తర్వాత మీరు మాట్లాడండి. After the Question Hour, speak on the budget. బడ్జెట్‌పైన మాట్లాడేడప్పుడు చెప్పండి.

ఉ.8-40

మీకు ఇంకా ఎక్కువ అవకాశం ఉంది. మీరు స్టేట్‌మెంట్‌పై మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. బడ్జెట్‌పై చర్చలో వివరంగా మాట్లాడండి. You have an opportunity to speak. మీరు ఏమి చెప్పాలనుకున్నారో బడ్జెట్‌పై చర్చల్లో మాట్లాడండి. దానిమీద ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. I am sorry, this is not the way. గఫూర్‌గారూ, చంద్రశేఖర్‌గారూ you please go back to your seats. మీరు

లేవనెత్తిన అంశంమీద you have to have a solution.  Hon'ble Members, kindly realise.  Today is the 4th day of the general discussion on budget.  ఈ రోజు నాల్గవ రోజు.  ఇప్పటికి బడ్జెట్‌పై ఒకే ఒక్క సభ్యులు మాట్లాడారు.  ఈ విషయాన్ని మీరు దయచేసి గమనించాలి.  మీకు నేను అవకాశం ఇస్తున్నాను. మీరు వివరంగా మాట్లాడడానికి వేరే మార్గాలున్నాయని చెబుతున్నాను.  ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్‌పైననే మొదటి అంశాన్ని టేకప్ చేశాం .  డిమాండ్స్‌లో మీరు మీ కోరిక మేరకు we have got it to the first.  గఫూర్‌గారూ, మీరు మాట్లాడాలనుకొంటే మీరు మీ సీట్లకు వెళ్లి మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః  సార్, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

డా.జి.విజయరామారావుః  సర్, జీవో నం .17.....

మిస్టర్ స్పీకర్ః  మీరు మాట్లాడాలనుకుంటే మాట్లాడండి.  మీకు ఈ రోజు, రేపు, ఎల్లుండి మూడు రోజులు మాట్లాడడానికి అవకాశాలున్నాయి.  ఆ తరువాత డిమాండ్స్‌పైన అవకాశం ఉంది.  After question hour, we will go on to the budget.  Please go back to your seats.  You are in the midst of budget.  మీకు ఇంతకంటె బెటర్ అవకాశం రాదు.  మీరు వినండి.  గఫూర్‌గారూ,  మీరు స్టేట్‌మెంట్ కావాలంటున్నారు.  Please go back to your seats.  అవునండీ, మీ డిమాండ్స్ ఏమేమి ఉన్నాయో మీరు మాట్లాడండి.  ప్రభుత్వ రిప్లైలో అవన్నీ వస్తాయి.  Kindly go back to your seats.  దయచేసి మీరు మీ సీట్లకు వెళ్లండి.  You are all senior members. You have a responsibility.  I request you to go back to your seats.  దీనిలో చర్చించడానికి ఏమైనా ఇబ్బంది ఉంటే definitely I would have found a way-out.  దీనిలో ఇబ్బందే లేదు.  మీరు మాట్లాడాలనుకుంటున్నారు.  మాట్లాడండి.  There is no confusion.  I am sorry.

The House is adjourned for ten minutes.

(The House adjourned at 8.44 am.)

(విరామనంతరం సభ తిరిగి ఉదయం 10గం.16 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌ.సభ్యులు సార్,సార్ అని అంటూ అంతరాయం కల్గించసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)

మిస్టర్ స్పీకర్ : ఇంత సమయం అయిన తర్వాత కూడా సార్,సార్ అవసరం లేదు. నేను చెపుతాను. మీరు కూర్చోండి. The matter is resolved. All the questions are deemed to have been answered. Both the Short Notice Questions are postponed. All the Papers are deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

1. A copy of the Statement containing the details of Minor Irrigation Tanks taken up under Indiramma Cheruvu Scheme for comprehensive restoration in pursuance of the assurance given while answering L.A.Q. No. 6988 (Starred) on 21-02-2007.

## సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్ : అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద ఫ్లోర్ లీడర్స్ అందరూ ఒక్కొక్క నిమిషం సమయం తీసుకుని మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) : అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ముఖ్యంగా దళితుల సమస్యల గురించి చర్చ చేపట్టాలని అన్ని రాజకీయ పార్టీల వాళ్లు మిమ్మల్ని రిక్వెస్టు చేయడమయింది. ఈ సమస్య ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని మేము ప్రధానంగా డిమాండ్ చేశాము. దళితుల సమస్యల గురించి, వారిపై జరుగుతున్న అత్యాచారాల గురించి విచారించేందుకు గతంలో మా ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమీషన్‌ను ఏర్పాటు చేయడమయింది. ఆ కమీషన్ రాష్ట్రమంతటా తిరిగి, దళితుల సమస్యలన్నింటిని తెలుసుకుని ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టును అధ్యయనం చేసేందుకు అప్పట్లో చంద్రబాబునాయడుగారి నాయకత్వంలోని ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ కూడా వేయడం జరిగింది. మేమందరం అందులో సభ్యులం. మేము ఆ రిపోర్టునంతా స్టడీ చేసి, ఆ రిపోర్టు in toto ఆమోదించాము. ఆ రిపోర్టును ఆధారంగా చేసుకుని, చాలా జి.ఓ.లు ఇవ్వడం జరిగింది. అయితే ఆ కమీషన్ ఛైర్మన్ యొక్క పదవీకాలం మొత్తం పూర్తి కాకముందే అతన్ని బలవంతంగా తొలగించడానికి ఈ సభలో బిల్లును తీసుకుని రావడం జరిగింది. ఆ రోజు రికార్డులను మీరు ఒకసారి చూడండి. ఆ బిల్లును చర్చించే సందర్భంగా నేను మాట్లాడాను. పున్నయ్యగారు పెద్ద మనిషి, వారి ఆధ్వర్యంలోని కమీషన్ రిపోర్టు ఇచ్చింది, కనీసం వారి పీరియడ్ పూర్తయ్యేవరకైనా కొనసాగించండి అంటే, ఆగమేఘాల మీద బిల్లును పాస్ చేసుకుని ఛైర్మన్‌ను బలవంతంగా తొలగించారు.

తొలగించి ఇప్పటికి  దగ్గర దగ్గర రెండు సంవత్సరాలైంది.  ఇంతవరకు ఛైర్మన్‌ను కాని, సభ్యుల్ని కాని నియమించలేదు.  ఇందులో  నాన్ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉంది.....

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్‌గారూ, ఇప్పుడు కేవలం మెన్షన్ చేయడం వరకే.  ఈ ఇష్యూని చర్చకు చేపట్టినపుడు చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేము రిక్వెస్టు చేసేదేమిటంటే, వెంటనే ఛైర్మన్‌ను అపాయింట్ చేయండి.
ఉ. 10.20

అదే విధంగా నోడల్ ఏజెన్సీ పెట్టమని చెబుతున్నాము. నోడల్ ఏజెన్సీ పెట్టినట్లయితే ప్రభుత్వంలో జరుగుతున్న కార్యక్రమాలను రెవ్యూ చేసుకోవచ్చు.  ఇవన్నీ చెయ్యాలని  డిమాండ్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:  మనం లోపల అనుకున్నాము.  It is only an appeal. ఈ సబ్జెక్ట్ వచ్చినప్పుడు మీరు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.  మళ్లీ అన్ని వివరాలలోకి వెళ్తే ప్రాబ్లమ్ అవుతుంది. It is just an appeal and then the Government will react.  ఈ అంశం చర్చకు వస్తుంది. అప్పుడు మీ అభిప్రాయాలు తెలపవచ్చు. You just put an appeal.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :  అధ్యక్షా, అదే విధంగా ఈ సమస్య పైన సి.పి.ఎం పార్టీ  ప్రధాన కార్యదర్శి రాఘవులు గారు ఆమరణ నిరాహారణ దీక్షలో ఉన్నారు. ఆ పార్టీ తరపున వారు అనేక ఉద్యమాలు లేవనెత్తారు. చాలా సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది.  ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య దోరణి, మొండి వైఖరి కలసి  ఈనాడు ఏ సమస్య పరిష్కారం కావడం లేదు.  కనుక ఇమ్మీడియేట్‌గా  డిమాండ్స్‌కి అగ్రీ అవ్వాలి. ప్రభుత్వం యొక్క ప్రకటన ఉండాలని మేము డిమాండ్ చేస్తున్నాము. వారిని కూడా నిరాహారదీక్ష నుండి విరమింపచెయ్యాలని సభ ద్వారా మేము రిక్వస్ట్ చేస్తున్నాము.

డా.జి. విజయరామారావు :  అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న  దళితుల, గిరిజనుల కొరకు, వారిని సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు  స్పెషల్ కాంపోనెంట్  ప్లాన్, స్పెషల్ ట్రైబల్ ప్లాన్ క్రింద బడ్జెట్‌లో  అనేక డిపార్ట్‌మెంట్స్‌లో జరిగే కేటాయింపులలో 16 శాతం, 7 శాతం వాటాలు సెపరేట్ చేసి ఒక నోడల్ ఏజెన్సీ క్రింద జమ చేసి దళితుల, గిరిజనుల సమగ్రాభివృద్ధి కొరకు ఈ నిధులను ఖర్చు చేయాలని మొదటి నుండి మా టి.ఆర్.ఎస్ పక్షం నుండి డిమాండ్ చేస్తున్నాము. ఇదే కాకుండా పున్నయ్య కమీషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం తూచా తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడం ద్వారా దళితులను సమాజింగా ఆదుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పున్నయ్య కమీషన్ యొక్క రిపోర్ట్‌ను అమలు చెయ్యాలని,  అట్లాగే స్పెషల్ కాంపోనెంట్, స్పెషల్ ట్రైబల్ ప్లాన్ క్రింద అనేక డిపార్ట్‌మెంట్ల డబ్బులన్నీ  ఒక నోడల్ ఏజెన్సీ క్రింద తీసుకొచ్చి వారి సమగ్రాభివృద్ధి కొరకు ఖర్చు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.  మొన్నటి నుండి  సి.పి.ఐ (యం )  పార్టీ నేత రాఘ వులు గారు దళితుల సంక్షేమం కొరకు, దళితుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని నిరాహారదీక్ష చేస్తున్నారు.   ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి, ప్రభుత్వ పక్షాన మంత్రి మండలి సభ్యులను అక్కడకి పంపించి వారిని నిరాహారదీక్ష నుండి విరమింపచేసే విధంగా  ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రభుత్వ రియాక్షన్ బాగా ఉంటుందని మేము భావిస్తున్నాము. ఇంకా ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ప్రధానమైనటువంటిది ఏమిటంటే, జస్టిస్ పున్నయ్య గారి సిఫార్సులను అంగీకరిస్తూ నాలుగు జి.ఒలు ఇచ్చారు. ఆ జి.ఒల సారాంశం ఏమిటంటే, గ్రామ స్థాయి నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకూ మూడు మాసాలలో వారి మీద జరిగినటువంటి అట్రాసిటీస్, వాళ్లకున్న ఇబ్బందులను రెవ్యూ చెయ్యబడతాయి. వీటికి సంబంధించిన ఆ జి.ఒలను ఇంప్లిమెంట్ చెయ్యడానికి వీలుంది. అవి ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు. అసలు కమీషన్‌ని టైమ్ అవ్వకుండానే తీసివేశారు. దానికి సంబంధించి ఛైర్మన్ లేరు. డబ్బు లేదు. ఇది ఏర్పాటు చెయ్యాలి, ఈ జి.ఒను అమలుచెయ్యాలి. రెండవది, స్పెషల్ కాంపొనెంట్‌కి సంబంధించి 2500 కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో సగం కూడా ఖర్చు అవ్వలేదు. అయిదు వందల కోట్ల రూపాయలు పక్కకు వెళ్లాయి. ఎస్.సి కార్పొరేషన్ లోకి డెప్యుటేషన్ మీద వచ్చిన వారున్నారు. దాని వల్ల ఉపయోగం జరగడం లేదు. కాబట్టి నోడల్ ఏజెన్సీని సెపరేట్‌గా ఉంచాలి. దళిత బాటను వెయ్యమంటున్నాము. పల్లెబాట, పట్టణం బాట వేశారు. అదే విధంగా దళిత బాట వేసినట్లయితే ఉపయోగంగా ఉంటుంది. అధికారులు ఉన్న జి.ఒలు అమలుచేస్తున్నారో లేదో ఈ దళిత బాట ద్వారా తెలుస్తుంది. స్పెషల్ కాంపొనెంట్‌కు, జస్టిస్ పున్నయ్య సిఫార్సులకు గవర్నమెంట్ జి.ఒలు ఇచ్చింది. దళిత బాట వెయ్యడానికి ప్రభుత్వానికి పైసా ఖర్చు కాదు. దళితులకు కొద్దోగొప్పో రక్షణ కలుగుతుంది. కాబట్టి ఆ విషయం ఆలోచించండి. మా పార్టీకి సంబంధించిన నాయకులు కాకాపోయినా, కుల వివక్ష పోరాట సమితి నాయకులు సార్ ఆయన. ఆమరణ నిరాహారదీక్ష కాదు ఇన్‌డెఫినెట్ స్ట్రైక్‌లో ఉన్నాడు సార్. రేపు పెద్దఎత్తున ప్రదర్శన జరుగుతుంది. కాబట్టి వీటన్నిటి మీద ప్రభుత్వం రియాక్ట్ అవ్వాలని కోరుతున్నాము. ముఖ్యమంత్రి గారు స్వయంగా వెళ్తారో లేక మంత్రి వర్గ సహచరులను పంపుతారో తెలియదు. పంపించి డిస్కస్ చేస్తున్నామంటే ఒక మంచి వాతావరణం ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన అడిగారు. అధికార పక్షంలోకి వచ్చాక మరచిపోతున్నారనే చెడ్డ పేరు ఉంది. అది పోగొట్టుకోడానికి ఇవన్నీ చెయ్యవలసిన బాధ్యత వారి పై ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఈ సబ్జెక్ట్ పై చర్చ జరగడం లేదు. మనం లోపల అనుకున్నాము. వన్ వన్ మినెట్ అపీల్ చేసినతరువాత Government will react to it. Then, when the matter comes up for discussion ఆ టైంలో మీ మీ అభిప్రాయాలు చెప్పండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, దళితులకు సంబంధించినటువంటి సమస్యలకు సంబంధించి ఈ రోజు వాయిదాతీర్మానం ఇచ్చాము. ప్రధానంగా పున్నయ్య గారిని తొలగించిన తరువాత కమీషన్ ఏర్పాటు చెయ్యలేదు. కమీషన్ ఏర్పాటు చెయ్యాలని ప్రధానమైన డిమాండ్. దానికి ఆర్థికపరమైన సమస్యలు లేవు. ఎం.ఆర్.ఒలు, ఎస్.ఐలు గ్రామాలకు వెళ్లి 105 జి.ఒను ఇంప్లిమెంట్ చెయ్యాలి. వారానికి ఒకసారి రెవ్యూ చెయ్యాలి. నెలకు ఒకసారి మండల స్థాయిలో మీటింగ్ పెట్టాలి. ఇవి జరగడం లేదు. ఈ గవర్నమెంట్ వచ్చినతరువాత జి.ఒ.17 విడుదల చేశారు. ఎస్.సిల, ఎస్.టిల జనాభా ప్రతిపదికన బడ్జెట్ ప్లాన్‌లో కేటాయింపు చేస్తామని అన్నారు. అది కూడా అమలు చెయ్యమని కోరుతున్నాము. అలాగే, ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చెయ్యాలి. ప్రత్యేకంగా రాఘవులు గారు నాలుగు రోజుల నుండి నిరాహారదీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిరాహారదీక్షను విరమింపచెయ్యడానికి చర్య తీసుకోవాలి. అలాగే దళిత హక్కుల పోరాట సమితికి సంబంధించి సమూహిక ధర్నా ఇందిరా పార్క్ దగ్గర ఉంది. దళితుల భూములు

అన్యాక్రాంతం అయ్యాయని ఇంకా అనేక విషయాల పైన దళితులు ఉద్యమం చేస్తున్నారు. గవర్నమెంట్ సానుకూలంగా స్పందించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

جناب اکبرالدین اویسی۔ محترم اسپیکر صاحب ہماری ریاست کی آبادی کا 16.191 فیصد حصہ دلت و گریجن پر مشتمل ہے ۔ لیکن اس کے باوجود مسلسل ان کے ساتھ ناانصافی ہورہی ہے۔ ان کے ساتھ انصاف کیاجائے۔ جسٹس پونیا کمیشن بھی قائم کیا گیا تھا اور جی۔او۔ 17 جاری کیا گیا لیکن اس پر عمل آواری نہیں ہورہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتاہوں کہ جسٹس پونیا کی سفارشات پر عمل آواری کی جائے اور جی۔او۔ 17 جاری تو کیا گیا ہے لیکن اس پر عمل آواری نہیں کی جارہی ہے لہذا اس کی عمل آواری کو یقینی بنایاجائے۔ Special Component Plan and Nodal Agency میں فنڈ استعمال کرنے کیلئے جی۔او۔ میں گنجائش رکھی گئی تھی ۔ اس پر عمل آواری کی جائے۔ ایس۔ٹی۔ اور ایس۔سی۔ لوگوں کے ساتھ مسلسل ہورہی ناانصافی کو دور کرنے کیلئے میں حکومت سے اپیل کرتا ہوں۔

---

**ఉ. 10.30**

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, రాష్ట్ర జనాభాలో 16.2 శాతం వున్న దళితుల సమస్యపైన మనం రాజకీయాలకు అతీతంగా స్పందించవలసిన అవసరం వుంది. ఈరోజు వరకు అక్షరాశ్యత విషయం కానివ్వండి, యస్‌సి విద్యార్థులకు యివ్వవలసిన స్కాలర్‌షిప్స్ విషయం కానివ్వండి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచే విషయం కానివ్వండి, బ్యాక్‌లాగ్ పోస్టుల విషయం కానివ్వండి, యితర సమస్యలు కానీయండి అనేకం వున్నాయి. ప్రధానంగా అధికధరల సమస్య వారిని పట్టి పీడిస్తున్నది . యస్‌సి, యస్‌టి కార్పొరేషన్స్ యొక్క పథకాలకు అనేక బ్యాంకులు స్పందించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పథకాలను చేపట్టినప్పటికీ బ్యాంకుల ద్వారా స్పందన లేదు . ఏ రకంగా చూసినా దళితులు అన్యాయానికి గురి అవుతున్నారు. ప్రభుత్వం తగు విధంగా స్పందించి దళితుల కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మన రాష్ట్రంలో యింప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. అందుకోసం ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, దళితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. యస్‌సి, యస్‌టి కమిషన్స్‌ను పునరుద్ధరించి, యస్‌సి, యస్‌టిలకు న్యాయం కలిగేవిధంగా చేయాలని కోరుతున్నాను. జస్టిస్ పున్నయ్య గారు చేసిన రికమండేషన్స్, యస్‌సి, యస్‌టి కమిషన్స్ చేసిన రికమండేషన్స్‌ను అమలు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా,

( ‘ ఏ పార్టీ నుండి రాములు గారికి అవకాశం యిచ్చారు’ అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

మిస్టర్ స్పీకర్: అన్ని విషయాలు తరువాత చెబుతాను. రాజారావు గారూ, మాట్లాడండి.

శ్రీ యల్. రాజారావు:అధ్యక్షా,

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: చెబుతానని చెప్పాను కదా. రాజారావు గారిని మాట్లాడనీయండి.

( ' కొత్త పార్టీ పెట్టారా రాములు' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

శ్రీ యల్. రాజారావు: అధ్యక్షా, రాష్ట్రంలోని యస్‌సి, యస్‌టిలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విషయం అందరికీ తెలుసు. వీరికి సంబంధించి వీరి అభివృద్ధి కోసం రాజ్యాంగపరమైన చట్టాలు చేసినప్పటికీ, ప్రభుత్వాలు వాటిని సక్రమంగా అమలుచేయకపోవడం వల్ల , వారి సంక్షేమం వైపు ప్రభుత్వాలు సమగ్రమైన దృష్టిని సారించకపోవడం వల్ల ఆ ప్రాంతాలు యింకా వెనుకబడే వున్నాయి తప్ప అభివృద్ధి చెందలేదు. అటువంటి పరిస్థితుల్లో వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలని, తగువిధంగా నిధులను కేటాయించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ సామాజిక వర్గానికి సంబంధించిన చట్టాలను, జీవోలను ఖచ్చితంగా అమలుచేయాలని, అందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. వీరి సంక్షేమానికి సంబంధించి కొన్ని డిమాండ్స్‌తో సిపియం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ రాఘవులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నందున ప్రభుత్వం ముందుకు వచ్చి సమస్యల పరిష్కారం చేయాలని, వారితో ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేయాలని కోరుతున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దళితులకు సంబంధించి, వారి సమస్యలకు సంబంధించి స్వాతంత్ర్యం రాక పూర్వం నుండి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకమైన కృషి చేసిన విషయం మరలా ఈ సభలో చెప్పవలసిన పని లేదు.

( 'వారిని ఓట్ బ్యాంకుగా వాడుకున్నారు' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

( ముఖ్యమంత్రిగారు తమ స్థానంలో కూర్చున్నారు )

మిస్టర్ స్పీకర్: ఒక్క నిముషం చొప్పున మాట్లాడతామని, ఆ తరువాత ముఖ్యమంత్రిగారిని రియాక్ట్ కమ్మని చెప్పారు. ఆ సబ్జెక్ట్ వచ్చినప్పుడు మీ అభ్యంతరాలు చెప్పండి. It is not proper. Kindly bear for few minutes.

( డాక్టర్ యన్. జనార్దనరెడ్డి తమ స్థానంలో కూర్చునే ' అంత కోపం పనికి రాదు ముఖ్యమంత్రికి' అన్నారు )

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మహాత్మా గాంధీ గారు బ్రిటిష్ పరిపాలన నుండి ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఏదయితే ప్రాముఖ్యం యిచ్చారో అదే ప్రాముఖ్యం, అంతకంటే ఏమాత్రం తక్కువ గాని ప్రాముఖ్యం దళిత జనోద్ధరణకు యిచ్చారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి మహాత్మా

గాంధీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అటువంటి మహాత్మా గాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పార్టీ కాబట్టి .....

( ' ఆహా, ఓహో' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

( ముఖ్యమంత్రి తన స్థానంలో కూర్చున్నారు )

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూలు): వారికి అంత కోపం ఎందుకు?

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డి గారూ, I am appealing to you. This is not good. I am once again appealing to all the Members.

( Interruptions from Sri N. Janardhana Reddy)

Janardhana Reddy Garu, I am appealing once again. Please resume your seat. I am appealing to all the Members to kindly resume their seats. The Leader of the House is speaking in response to an appeal made by the Floor Leaders.

(Interruptions from Telugu Desam Party Benches)

Yes, the Chief Minster as the Leader of the House enjoys a right to expression. You should kindly understand that. When he speaks, minimum courtesy should be extended by listening to what he says.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నేను ఏమన్నాను సర్? నేను నోరు మూసుకున్నాను సర్.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి.

( శ్రీ డి. నరేంద్రకుమార్ తన స్థానంలో కాకుండా డాక్టర్ యన్. జనార్దనరెడ్డి పక్క స్థానంలో కూర్చున్నారు )

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతున్నారు?

( ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: What is this? You do not react to me like that. You first go and sit in your seat. What is this? I am making an appeal. This is not proper Mr. Narendra Kumar. This is not good. Every time when I make an appeal, you made it a policy to intervene. No, this is not good. If you want to speak, you can go to your seat and then speak from there. But this is not good.

( Interruptions)

దానికి అభ్యంతరం ఏమి వుందండీ? గంటన్నర సేపు హౌస్ పాండమోనియంలో వుంది. అందరూ కూర్చొని ఒక అభిప్రాయానికి వచ్చారు. సియం రియాక్ట్ కావాలని అడిగిన తరువాత, the Chief Minister is reacting. Let us finish it and then go on to the agenda.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, I want to make an appeal.

MR. SPEAKER: Kishan Reddy garu, please resume your seat. I do not want to hear all these appeals now.

శ్రీ డి. నరేంద్రకుమార్: మీరు ఈ విధంగా మేము ఏమి చెప్పామనేది వినకుండా చైర్‌లో కూర్చొని మా గురించి అనడం సరి కాదు.

MR. SPEAKER: I will tell you. ప్రతి పార్టీకి అవకాశం వచ్చింది. ఏ మెంబర్, ఏ పార్టీ నుండి మాట్లాడాలో నేను చెబుతాను.

మిస్టర్ స్పీకర్: మీరు వేరే సీట్‌లో కూర్చుని మాట్లాడితే ఎలా? If you want to consult your neighbouring Member, then it is good. But, ముందుకు వచ్చి కూర్చొని అల్లరి చేయడం not tolerable. నరేంద్ర garu.. ముందు సీటుకు వచ్చి కూర్చున్నారు. I am appealing to him that if he has any objection he can go to his seat and then raise it. All of us have to understand this situation. But, why do you want to make everything an issue. There are so many important issues. This is not a matter to be made an issue. Lot of business is there to be transacted.

డాక్టర్ యన్. జనార్దన రెడ్డి: స్పీకర్ సర్, నేను ఏమీ మాట్లాడలేదు. నేను నోరు తెరవక పోయినా నా పేరు చెప్పారు.

మిస్టర్ స్పీకర్: నువ్వు నోరు తెరవకపోతే అట్లాగే కూర్చో జనార్దనరెడ్డీ. I will be very happy. I will actually appreciate your patience.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నా పేరు ఎందుకు వచ్చింది?

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ముఖ్యమంత్రి గారికి అంత అసహనం ఎందుకు?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మహాత్మా గాంధీ వారసత్వం పుణికిపుచ్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. మహాత్మా గాంధీ వారసత్వం, పండిట్ జవహర్లాల్ నెహ్రూ వారసత్వం మాకు వుంది. ఇందిరా గాంధీ వారసత్వం మాకు వుంది. అంబేడ్కర్ వారసత్వం మాకు వుంది. జగజ్జీవన రాం వారసత్వం మాకు వుంది.

( 'రాజారెడ్డి వారసత్వం వుంది ' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ ')

దీనజన సముద్ధరణ గురించి ఇంత గట్టిగా పట్టించుకున్న పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్ తప్ప మరొకటి లేదు.

(' కొమిరెడ్డి రాములు వారసత్వం మీకు వుంది' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

(' మీది చంద్రబాబు వారసత్వం, యన్‌టి ఆర్ వారసత్వం కాదు' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ ' )

గడచిన మూడు, నాలుగు రోజులుగా మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాఘవులు .....

SRI D. NARENDRA KUMAR: Why don't you name them?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వారితో మాట్లాడించండి. తరువాత నేను మాట్లాడతాను.

( ముఖ్యమంత్రి తన స్థానంలో కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్: సభ్యులు మాట్లాడే సందర్భంలో ప్రతి పార్టీ నుండి కొన్ని అబ్జెక్షన్స్ రెయిజ్ చేశారు. కొంత విమర్శించారు. అనేక విషయాలు చెప్పారు. It is not good.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: రెండు గంటలు లోపల కూర్చున్నప్పుడు తలా ఒక నిముషం మాట్లాడతాము అని చెప్పి యిక్కడ గొడవ చేస్తున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఎవరి మీద కోపం ? దళితుల మీద కోపమా లేక వీరి మీద ( టిడిపి సభ్యుల వైపు చూపుతూ) కోపమా?

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డీ కూర్చోండి. నేను చెప్పేది వినండి. Please resume your seat.

ఉ.10.40

మీరు దయచేసి వినండి. ఇక్కడ నుండి మీరు మాట్లాడేటప్పుడు కూడా మీరు మీ అభిప్రాయాలూ చెప్పారు, విమర్శలూ చేశారు. అప్పుడు House was in order. నా అపీల్ తర్వాత ముఖ్యమంత్రి గారు రెస్పాండ్ అవుతామని చెప్పారు. మీరు మాట్లాడుతూ అనేక విషయాలు చెప్పారు. అది లేదు, ఇది లేదు అన్నారు.

(గౌ. సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

నువ్వు కూర్చో. Kindly resume your seat. Chief Minister garu, continue your clarification.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : I am sorry. కొంతమంది సభ్యులు మరీ ఓపిక లేకుండా వ్యవహరిస్తున్నారు. రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. మీరు నరేందర్ గారిని ' మీ సీట్లోకి వెళ్లి కూర్చోండి ' అంటే, ' ఆ ఏం చేస్తారు ' అని అనడం చాలా తప్పు. బేసిక్‌గా కొంచెం కల్చర్, సివిలిజేషన్ ఉండాలి.

అధ్యక్షా, గడచిన 4 రోజులుగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాఘవులు గారు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. దళితుల సమస్యల గురించి ప్రభుత్వ దృష్టికి, ప్రపంచ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అధ్యక్షా, ఇంతకు ముందు సభ్యులు మాట్లాడిన విషయంగా ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఎపాయింట్‌మెంట్ గడచిన 2 సంవత్సరాల క్రితం తీసి వేశారన్నారు. తర్వాత మళ్లీ ఎపాయింట్ చేయలేదని అన్నారు. ఇక్కడ మాట లు చెప్పినపుడు కూడా సత్యదూరమైన మాటలు మాట్లాడటం కొంచెం బాధాకరం. నాకు తెలిసి, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ టెర్మ్ అయిపోయి కొద్ది మాసాలు అయింది. ఆరు మాసాలో

ఏడు మాసాలో అయింది. 2 సంవత్సరాలైతే కాలేదు. సత్యదూరమైన మాటలు మాట్లాడి, అవకాశం వచ్చినపుడల్లా ఏదో విధంగా రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని బాధ వేస్తోంది.

ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌ను వీలైనంత త్వరలో ఎపాయింట్ చేస్తాము. ఇంతకు ముందు నరసింహయ్య గారు 10-15 నిమిషాల ముందు నన్ను కలిసి మాట్లాడినపుడు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్ లేని విషయాలను కొన్ని చేయాల్సిన విషయాలను మీ దృష్టికి తెస్తామని, త్వరగా చేయమని అడిగేరు. మాకు ఏమీ అభ్యంతరం లేదు. As a responsible opposition, it is your responsibility. మేము చేయాల్సిన పని లేట్ చేస్తే మా దృష్టికి తప్పకుండా తీసుకురండి. వారం రోజులు లేట్ చేసినా, నెల రోజులు లేట్ చేసినా ...this is a responsive Government. తప్పకుండా రెస్పాండ్ అవుతాము. ఎట్లాగూ ఎస్‌సి, ఎస్‌టి కాంపొనెంట్‌కు సంబంధించి ఎక్స్‌పెండిచర్ కాంపొనెంట్ చట్ట ప్రకారం డివిజబుల్‌కి తీసుకువెళ్లేది, బడ్జెటరీ ఎలొకేషన్స్‌లో డివిజబుల్ కాంపొనెంట్‌లో ఖర్చులలో ఎస్‌సి, ఎస్‌టిలకు కలిపి 22 నుంచి 23 శాతం వరకూ పెట్టవలసి వస్తుంది. దాదాపు 23 శాతం పెట్టవలసి వస్తుంది. దీనికి సంబంధించి, సభ్యులకు గుర్తుండవచ్చు, గవర్నరు గారి ప్రసంగంలో కూడా చెప్పడం జరిగింది. ఇంతకు ముందు సంవత్సరాలలో చాలా తక్కువగా ఉండేది. కాని ఈ సంవత్సరం, అంటే నడుస్తున్న సంవత్సరంలో 2005-06, 2006-07కు సబ్‌స్టాన్షియల్‌గా పెరిగింది. 23, 24 కాదు 25 వరకూ వచ్చినా ఆశ్చర్యపోము.

( గౌ. సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీకు మళ్లీ అవకాశాలు వస్తాయి. we r in the midst of Budget Session. జనరల్ బడ్జెట్ తర్వాత ఇమీడియెట్‌గా వెల్ఫేర్ బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి. దాని మీద మీకు అవకాశం ఉంటుంది. Basing on your request only, the Chief Minister is reacting. అర్ధగంట నుంచి అనేక అంశాలు తెచ్చారు. Kindly try to understand the things. I am making repeated appeals. Now, we have to close it.

(గౌ. సభ్యులు డా. ఎన్. జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

జనార్దన రెడ్డి గారూ, what is this? What is that reaction? Kindly resume your seat.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు) : వారి నుంచి, వీరి నుంచి రన్నింగ్ కామెంటరీ లేకుండా వారిని చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : అందుకే నర్సింహయ్య గారితో చెప్పాను, అర నిమిషం అంటారు అర్ధ గంట చేస్తారు అని. This is not good. అట్లా, ఇట్లా వేళ్లు చూపించడం ఏమిటండీ? Is it a fighting arena? Those kinds of gestures are not good. What is the meaning of threatening like that? Is it a fighting? Once again I am appealing to all the Members to resume their seats.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గఫూర్ గారు చెప్పిన మాటే నేను కూడా రిపీట్ చేస్తున్నాను. ఏ సభ్యుడు మాట్లాడుతున్నా, సభా నాయకుడు గాని, ప్రతిపక్ష నాయకుడు గాని మాట్లాడుతున్నపుడు విన్నాక, మరల రియాక్టు కావడానికి ప్రయత్నం చేస్తే, సభను సజావుగా నడిపించుకుంటాము. లేకపోతే వారు మాట్లాడుతున్నపుడు రన్నింగ్ కామెంటరీ చెప్పడం, అది విని మరొకరు కామెంటరీ చెప్పడం వల్ల పర్పస్

లేకుండా పోతుంది. సీరియస్ సమస్య గురించి ప్రొద్దుట నుంచి సభను వాయిదా వేసుకుని, తమరి అధ్యక్షతన కూర్చుని, అందరం అంగీకారానికి వచ్చిపుడు, నరసింహయ్య గారొక సలహా చెప్పారు, ముఖ్యమంత్రి గారు సొల్యూషన్ చెప్పి, మొత్తం మీద సమస్య ప్రాధాన్యత ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఏమి చర్యలు ఎప్పుడు తీసుకోవాలనేది చెప్పాలనుకున్నారు. దయచేసి విని, ఇంతటితో దీనిని ముగించి, వారు జవాబు చెప్పేక, ఎవరైనా ఏదైనా యాడ్ చేస్తే ప్రాపర్‌గా ఉంటుంది తప్ప, రన్నింగ్ కామెంటరీ అటు వైపు నుంచి గాని, ఇటువైపు నుంచి గాని వాంఛనీయం కాదు. దయచేసి, నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి, అర్థం చేసుకోమని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి ఈ సంవత్సరమే 23 శాతం కాదు, 24, 25 శాతం కూడా ఖర్చు కావడానికి అవకాశం ఉంది. దీనికి సంబంధించి డెఫినిట్‌గా ఫ్రీక్వెంట్‌గా ఫిగర్సు చూడటం, రెవ్యూ చేయడం నా లెవెల్లో కూడా అవుతోంది. ఈ సంవత్సరానికి సంబంధించి, అల్టిమేట్ ఫిగర్స్ గురించి డేట్ కూడా నిర్ణయించమని మా అధికారులకు చెప్పడం జరిగింది. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు తప్పనిసరిగా ఏ లెవెల్లో ఖర్చు చేయాలో అంతకంటే ఎక్కువగా ఖర్చు పెట్టే చర్యలు తీసుకోడానికి గడచిన రెండు సంవత్సరాలుగా ఆదేశిస్తున్నాము. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో టోటల్ పెర్ఫార్మెన్స్ ఫిగర్స్ తీసుకునే కార్యక్రమం జరుగుతోంది. నరసింహయ్య గారు అడిగినట్లు, దీనికి సంబంధించి, ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసే కార్యక్రమం చేశాం. దానిలో మునిసిపల్ పరిపాలన సెక్రటరీ, ప్లానింగ్ ఆధ్వర్యంలో ఈ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. It is doing its work very regularly and systematically. దీనికి సంబంధించిన డీటెయిల్సు తప్పనిసరిగా సభ ముందు, ప్రజల ముందు కూడా ఉంచడానికి ప్రయత్నిస్తాము. ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కు సంబంధించి ఎపాయింట్‌మెంటు వీలైనంత త్వరగా may be in the next 1 or 2 months తప్పకుండా చేస్తాము. ఎందుకంటే, ఎవరిని నిర్ణయించాలనే కార్యక్రమం జరుగుతోంది.

ఉ. 10 . 50

దీనికి ఇతర ఆప్షన్స్‌కూడా చూస్తున్నాము . ఏవరైతే దీనికి బాగా వుంటారో సీరియస్‌గా గమనించే కార్యక్రమం జరుగుతున్నది . వచ్చే 1, 2 మాసాలలో ఈ కార్యక్రమం పూర్తిచేస్తాము . మానిటరింగ్ కమిటీకి సంబంధించినంతవరకు తమరు చెప్పినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ , ప్లానింగ్‌గారి ఆధ్వర్యంలో ఈ వ్యవస్థ కూడా చాలా చక్కగా జరుగుతున్నది . I would request Sri Raghavulu through this House - మీరు అనుమతిస్తే సీనియర్ మంత్రిగారు కోనేరు రంగారావుగారు, మారెప్పగారిని ఈ రోజు వెళ్లి , సభ తరపునుండి వారిని కోరి నిరాహారదీక్ష విరమింపజేయాలని కోరి, వెంటనే ఈ రెండు విషయాలలో స్పందిస్తున్నాము. మిగతా విషయాలు కూడా ఎస్‌సి ఎస్‌టి లకు ఏ ఏ విధంగా మేలుచేయాలో .........దళితబాట అంటే ఆ కాన్సెప్ట్ ఏమిటో నాకు అర్థం కావడంలేదు . దళితులకు సంబంధించిన ప్రతిమేలు చేసి దళితబాట అయితే మాకు ఏ విధమైన ఇబ్బంది ఉండకూడదు . దళితులకు సంబంధించి ప్రతిమేలు చేసేవిధంగా ఈ రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంది . మా నిబద్ధతను ఏ విధంగానూ శంకించవలసిన అవసరం లేదు . I once again request the Ministers to go to Sri Raghavulu and request him to call off the Hunger Strike.

MR. SPEAKER: The Ministers will go to Sri Raghavulu and request him. Narasimhaiah garu - if you want, you can join them.

# జీరో అవర్

శ్రీ పి . కేశవ్ (ఉరవకొండ) ః స్పీకర్ సర్, రాష్ట్రప్రభుత్వం ఈ నెల 20వ తేదీన జీవో నెం . 938 ను విడుదల చేసింది . మనం అందరం శాసనసభలో కూర్చున్నాము అంటే రాజ్యాంగం ప్రసాదించిన ఆర్టికల్స్ ద్వారా కూర్చున్నాము . రాజ్యాంగం ప్రసాదించిన ఆ పదవిలో కూర్చుని , రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పూర్తిగా కాలరాచే విధంగా ఈ రోజు రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నది . పత్రికా స్వేచ్ఛ ఏదయితే ఉందో, వాక్ స్వాతంత్ర్యం రాజ్యాగం ఆర్టికల్ 19 ద్వారా మనకు ఏదైతే ప్రవసాదించిందో దానిని పూర్తిగా నాశనం చేసేవిధంగా కంకణం కట్టుకుని, ఉదయం నుండి రాత్రివరకు ఈ ప్రభుతం ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అంటుంటే, ఏదో ఈ రాజ్యం చూద్దమనుకుంటే ఇందిరమ్మగారి ఎమర్జన్సీ రాజ్యం మాకు కనిపిస్తుంది . 1975 కాలంలో ఏ విధంగా అయితే , పత్రికలను, ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందో , అదే దారిలో ఈ జీవో నెం . 938ను తీసుకునివచ్చిన సందర్భం కనిపిస్తుంది . ఆ ఎమర్జన్సీ చీకటిరోజులను తెచ్చేదానికి నాంది గానే మళ్లీ ఈ ప్రభుత్వం ఈ జీవోను మొదలుపెట్టింది . ప్రభుత్వ వ్యతిరేకవార్తలు రాసే పత్రికలు ఏవైనా వారి నోళ్లు నొక్కడానికి కోర్టుల చుట్లూ తిప్పి శారీరకంగా, మానసికంగా , ప్రతిపక్షాలను ఏ విధంగానయితే వేధిస్తున్నారో, పత్రికలపై కూడా దాడి పెంచడానికి ఈ ప్రభుత్వం ఈ జీవో విడుదల చేసింది . ఎందుకు ఆ జీవోను తీసుకుని వచ్చారు, ఎవరిని బెదిరించడానికి, ఎవరిని భయపెట్టడానికి తీసుకుని వచ్చారు, మళ్లీ ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు అనేది ఈ రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలి . మా డిమాండ్ చాలా స్పెసిఫిక్‌గా ఉందిసార్ . ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం నాలుగు నెలలపాటు సుదీర్ఘంగా కసరత్తుచేసి ముఖ్యమంత్రిగారి ఆధ్వరంలో జరిగిన మీడియా వాచ్, ప్రభుత్వాల మీద వాచ్‌చేసే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంది, పత్రికలకు ఉంది కానీ పత్రికల మీద వాచ్‌చేసే బాధ్యత ప్రభుత్వం పెట్టుకుని దానికి స్వయాన ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు అని జీవోలో ఉంది కాబట్టి , వాస్తవాలు సభద్వారా ప్రజలకు తెలియాలి కాబట్టి ఆ నోట్ ఫైల్ ఈరోజు శాసనసభ ముందు పెట్టమంటున్నాము . అందులో చాలా అంశాలు దాగి వున్నాయి సార్ . సభను తప్పుదోవ పట్టించారు అనే అనుమానం ఉంది . ముఖ్యమంత్రిగారు మీటింగ్ అసలు జరగలేదు అన్నారు . ఇవన్నీ చూస్తే పత్రికలలో నిన్న ఒక కథనం వచ్చింది .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను .

శ్రీ పి . కేశవ్ ః నోట్ ఫైల్ పెట్టమనండి సార్ .

మిస్టర్ స్పీకర్ ః మీరు మిగతాపార్టీలకు కూడా అవకాశం ఇవ్వాలి . జీరో అవర్లో ఇంతే ఉంటుంది .

శ్రీ పి . కేశవ్ ః నోట్ ఫైల్ పెట్టమనండి సార్ .

MR. SPEAKER: You have raised the matter in Zero Hour. జీరో అవర్లో ఇంతకంటే స్కోప్ ఉండదు . If you want further discussion, you come under a different rule.

శ్రీ పి . కేశవ్ ః స్టేట్‌మెంట్ ఇస్తారా ? చెప్పమనండి .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలనుండి లేచి నిలబడి నోట్ ఫైల్ సభముందుంచాలని డిమాండ్ చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః కేశవ్ గారూ, జీరో అవర్‌లో లేవనెత్తిన ప్రతి అంశం, Government will make note of it and send its reply to the Member concerned. This is an established practice. మీకు తెలిసే ఉంటుంది . మీకు ఇంకా సమాచారం కావాలంటే you come under a different rule.

శ్రీ పి . కేశవ్ ః స్టేట్‌మెంట్ ఇమ్మనండి .

మిస్టర్ స్పీకర్ ః జీరో అవర్లో లేవనెత్తి మళ్లీ ఈ పద్దతి, ఆ పద్ధతి అంటే మీకు ప్రొవిజన్స్ ఉన్నాయి . Let us not waste too much of time. .మీకు తెలుసు . జీరో అవర్లో మీ నియోజక వర్గానికి సంబంధించిన ముఖ్య సమస్యలు లేవనెత్తడానికి అవకాశం ఉంటుంది . ఈ అవకాశం అందరు సభ్యులకు ఉంటుంది . వారు కూడా ఉపయోగించుకోవాలి . You are all well aware of the rule. ప్రతిసార్ ప్రొవిజన్ చెబుతున్నాను, ఇంకా ఏమి చెప్పాలో చెప్పండి . మీరు మ్యాటర్ సీరియస్‌గా భావించితే you avail a different rule. I will examine and admit it.

శ్రీ పి . కేశవ్ ః సార్, వారిని రెస్పాండ్ కమ్మని చెప్పండి . ప్రాపర్‌గా రెస్పాండ్ కమ్మని చెప్పండి .

మిస్టర్ స్పీకర్ ః జీరో అవర్లో ఇంతకంటే ఏమి ఉంటుంది ? Do you want me to continue with Zero Hour or not?

శ్రీ నోముల నర్సింహయ్య ః స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సార్ .

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, ఎట్లా వుంటుంది చెప్పండి . మీరు ప్రతినిముషం లేచి దానిపై స్టేట్‌మెంట్, దీనిపై స్టేట్‌మెంట్ ఇవ్వమనండి అంటే ఈ హౌస్ నడుస్తుందా లేదా ? Why a statement? You will have a discussion on that.

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు, కాపాడండి, కాపాడండి, పత్రికాస్వేచ్ఛను కాపాడండి అని నినాదాలు చేయసాగారు )

ఉ.11.00

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఎస్. రామలింగారెడ్డిగారూ, మాట్లాడండి. మైక్ యూజ్ చేయండి.

( అంతరాయం )

MR. SPEAKER: I am appealing once again to all the Floor Leaders. Kindly listen to me. జీరో అవర్‌లో ఉన్నాము. You understand the Zero Hour. జీరో అవర్‌లో ఒక అంశాన్ని సభ దృష్టికి తెస్తారు. But you have raised the issue and the Government reacted. If you want further discussion, you come under a different rule. There is a provision available to you. You kindly avail that. But in Zero Hour, stalling the House is not good. జీరో అవర్‌లో హౌజ్‌ని ఇలా చేయడం మంచిది కాదు.

( కాపాడండి, కాపాడండి పత్రికా స్వేచ్ఛను కాపాడండిఅని తెలుగు దేశం పార్టీ నుండి కొందరు సభ్యులు అనసాగారు.)

మొదలు సభా సాంప్రదాయాలు కాపాడండి. Is this the way? This is very bad attitude. It is not good.

( ఈ సందర్భంగా సభ్యులు శ్రీ కె. రోశయ్య మాట్లాడాలని నిలబడ్డారు )

ఔను, వారేదో చెబుతున్నారు కాదు. మీరు చెప్పిన దానికి వారు రియాక్ట్ అవుతున్నారు. మీరు మీ మీ సీట్లలోకి వెళ్లండి. మీరు దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి. I am appealing to you ప్రభుత్వం రియాక్ట్ అవుతోంది. ఛైర్ నుండి అప్పీల్ చేసినా వినేది లేదా? మీ మీ సీట్లలో కూర్చోండి. ప్రభుత్వం రియాక్ట్ అవుతుంది.

( తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తమ తమ సీట్లలోకూర్చున్నారు )

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఈ రోజు ప్రశ్నోత్తరాలు ప్రారంభం కాకుండానే, రాఘవులుగారు దీక్షలో కూర్చున్నారు. కాబట్టి దానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రతిపక్షాలూ, ప్రభుత్వం కలిసి కొంత చర్చ జరిగిన తరువాత ఒక అంగీకారానికి వచ్చి వారి దీక్ష విరమింపచేయడానికి వచ్చాము. ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకున్నారు. ఇక్కడున్న వారందరూ అనుభవం కలిగిన వారు. జీరో అవర్‌లో మెన్షన్ ఏదైనా చేస్తే తరువాత దాని మీద స్టేట్‌మెంట్ ఉంటుందా? ఇతర నిబంధనల క్రింద వారి ఇష్టం వచ్చిన అంశాలను లేవనెత్తితే స్పీకర్‌గారి అనుమతి తీసుకొని అది బిజినెస్‌లోకి వస్తే చర్చించడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ రాఘవులుగారి అంశం అయిన తరువాత సభ నడుపుకుందామనే భావనతో ఉన్నాము. కానీ మరల జీరో అవర్‌లో అదే 938 జీ.ఓ, ఇంకేదైనా కావచ్చు. ఆ జీ.ఓ., ప్రస్తావన చేసి దాని మీద ప్రకటన చేయడం అంటే ఎలా సబబు. కార్యక్రమాలు సబబుగా నడుపుకోవడానికి దోహదం అవుతుందా? ఇదివరలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో జీరో అవర్‌లో ప్రస్తావన వస్తే ప్రకటన చేసే సాంప్రదాయం ఉందా? అలా లేదు. ఏదైనా ప్రధాన్యత కలిగిన విషయమయితే మరొక రూపంలో రమ్మనమనండి, దాని మీద ప్రభుత్వం తగు రీతిలో స్పందించి చెప్పడం జరుగుతుంది. జీరో అవర్‌లోని అంశాలకు ప్రకటనలు చేస్తే, రోజుకు దాదాపు ఆరు, ఏడు ప్రకటనలు చేయవలసి వస్తుంది. నేను అప్పీల్ చేస్తున్నాను. సభలో నడుపుకోవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. వాటన్నింటిని ప్రక్కనపెట్టి సభా సాంప్రదాయాన్ని వృథా చేయడం మంచిది కాదు. దయచేసి మరొక్కసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మీరు జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ కావాలని డిమాండ్ చేశారు. మీరు అలా కోరినప్పుడు it is upto the Government whether to make a Statement or not. It is the discretion of the Government. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. You give me a notice under a different

provision. Minister has clearly stated. You make use of a different provision. రామలింగారెడ్డిగారు మీరు పూర్తి చేయండి.

(ఈ సందర్భంలో కొందరూ తెలుగు దేశం పార్టీసభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి (దొమ్మాట): అధ్యక్షా, ఈ రోజు జీరో అవర్‌లో చాలా ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించాలని అనుకున్నాము. ప్రధాన ప్రతిపక్షం ప్రజాస్వామబద్ధంగా నడుపుకోవలసిన తెలుగు దేశం పార్టీ వారు సహచర సభ్యులను చూడడం లేదు. సుదీర్ఘంగా భంగం కలిగిస్తున్నారు. ఈ ప్రజాస్వామ్యంలో వారి చర్యలకు నిరసనగా జీరో అవర్‌లో నిరసిస్తున్నాము. నేను ఏమీ మాట్లాడడం లేదు. ( కూర్చున్నారు )

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో హౌజ్‌ని ఈ విధంగా తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. మీరు చర్చ కావాలంటే నోటీస్ ఇవ్వండి. మిగతా వారు ఎవరూ మాట్లాడకూడదు అంటే మంచిది కాదు. మీరు నిరసన తెలపాలంటే రూల్ ప్రకారంగా రండి. నోటీస్ ఇవ్వండి.

శ్రీ పి. కేశవ్: అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ప్రభుత్వం రెస్పాండ్ కావడం లేదు.

MR. SPEAKER: You give me a notice. I will examine it and post it.

శ్రీ కె. రోశయ్య: సభ జరగకుండా ఇలా రోజూ సభా సమయాన్ని వృధా చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా లేదు. తమ అనుమతితో వారు సభలో ఉండి చర్చల్లో పాల్గొనాలంటే ఉంటారు. వెళ్లిపోవడం పనిగా పెట్టుకున్నవారిని సభ నుండి బయటకు పంపించవలసి ఉంటుంది. తమరు అనుమతిస్తే ఎవరెవరిని పంపించాలో చెబుతాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తమ తమ స్థానాలలో కూర్చున్నారు )

MR. SPEAKER: The House cannot be taken to ransom like this. In Zero Hour each political party gets an opportunity. If you think it so serious, you give me a notice.

( అంతరాయం )

I am making an appeal. This is the final Appeal. In Zero Hour, the Members will have to raise the issues relating to their respective Constituencies. Government will make a note and send necessary reply to the concerned Member. This is the arrangement. It is not a rule.

( ఈ సందర్భంలో శ్రీ ఎస్. రామలింగారెడ్డి పోడియం వద్దకు చేరుకుని తనకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినా మాట్లాడనివ్వడంలేదని అక్కడే బైఠాయించారు )

MR. SPEAKER: I am making an Appeal. Please resume your seat.

( శ్రీ ఎస్. రామలింగారెడ్డి తమ స్థానానికి చేరుకున్నారు )

ఉ.11.10

(అంతరాయం)

శ్రీ ఎస్. రామలింగారెడ్డి :- అధ్యక్షా, అధ్యక్షా.

MR. SPEAKER : I am making an Appeal. This is Zero Hour. ఇది రూల్స్‌లో లేదు. It is a provision created. ఇమీడియట్‌గా ఉన్న నియోజకవర్గాలలోని అంశాలు, లేక జిల్లాలోని అంశాలు ప్రస్తావించుకోవచ్చు. నియోజకవర్గాలలో ఉన్న ఇబ్బందులను లేవనెత్తగా ప్రభుత్వం వాటని నోట్ చేసుకొంటుంది. It is not a rule. జీరో అవర్‌లో అనాడల ప్రాధాన్యమనుకొన్న అంశాలను మీరు డెఫినెట్‌గా రెయిజ్ చేయవచ్చు. గవర్నమెంట్‌ని డిమాండ్ చేయడం , దానిపై స్టేట్‌మెంట్ ఇవ్వాలని అనడం it is not possible in Zero hour. If you feel it as important, there are other rules and you can avail any one of them. సుమారు 15 నిమిషాల నుండి I have been repeatedly making an appeal. ఇంకా వేరే రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి. వాటిని వినియోగించుకొని నాకు నోటీస్ ఇవ్వండని, ఇస్తే నేను ఎగ్జామిన్ చేస్తానని చెప్పాను. జీరో అవర్‌లో వివిధ పార్టీల వారు ఇంకా మాట్లాడాల్సి ఉంది. In a situation like this, it is the responsibility of all the Floor Leader to kindly cooperate with the Chair so that I can facilitate an opportunity for all the Members. దాన్ని పట్టుకొని మీకు ఎన్నో సార్లు రిపీట్ చేశాను. జనార్ధనరెడ్డి గారు Zero Hour cannot be converted into a Debate. It cannot be converted into a controversy. అనేక ప్రొవిజన్స్ మనకు ఉన్నాయి. ఉదయం ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై రెండు గంటల సమయం మాట్లాడుకొన్నాము. సభలో పార్టీల వారీగ ఒక్కో నిమిషం మాట్లాడడానికి అవకాశాన్ని కోరారు. అది అరగంటకు పైగా అయింది. ప్రస్తుతం జీరో అవర్‌కి వచ్చాము. ఇప్పుడు జీరో అవర్‌లో హౌజ్ స్టాల్ చేస్తున్నారు. బడ్జెటుపై చర్చించడానికి ఇది నాలుగవ రోజు. బడ్జెటుపై నేటి వరకు ఒక్క సభ్యుడే మాట్లాడారు. ఎల్లుండి ముగించాల్సి ఉంది. ఇప్పుడు సమయం 11.15ని.లు అవుతోంది. If every Member wants to express for hours, it will not be possible for the House to move forward. You have to understand this. ఛైయిర్ నుండి పలు మార్లు అప్పీల్ చేశాను. You have to be sensitive to it. I request all the Floor Leaders to kindly bear this in mind.

(అంతరాయం)

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) :- అధ్యక్షా, మళ్లీ మీరు వారి పార్టీకే అవకాశం ఇస్తే ఎట్లా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కిష్టారెడ్డి గారు మీరు మీ సీట్‌లో కూర్చోండి. మీరు దయచేసి వినండి. వారు జీరో అవర్ సబ్జక్టుపై మాట్లాడడం కాదు. జీరో అవర్ లో అన్ని పార్టీలకు అవకాశాలు రావడానికి, సభలో ఉన్న ప్రాక్టీసెస్, పొజిషన్స్ సభ్యులందరికి అవగాహన కల్పించడానికే నేను ప్రయత్నం చేశాను. నేను చెప్పిన విషయాలపై స్పందించి, సహకరించే విషయంలో ఆయన ప్రస్తావిస్తారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :- అధ్యక్షా, జీరో అవర్‌లో ముఖ్యమైన అంశాలను ప్రస్తావించే అవకాశం సభ్యులకు ఉంటుంది. ప్రస్తావించిన అంశం యొక్క ప్రాధాన్యతను బట్టి ప్రభుత్వం స్పందిస్తుంది. ఆ విధంగా స్పందించిన సాంప్రదాయాలు అనేక ఉన్నాయి. అనేక పర్యాయాలు జీరో అవర్‌ని ఆధారంగా చేసుకొని

ప్రభుత్వాలు స్టేట్మెంట్స్ కూడా ఇచ్చాయి. ఆ విధంగా ముందుకు వెళ్లాము. జీ.ఓ. నెం. 938 విషయం రాష్ట్రంలో సెన్సిటీవ్ అంశంగా ఉంది. ఈ అంశంలో దేశమంతా కన్సర్న్గా ఉంది. రోజుకో మాట మాట్లాడుతున్నారు. ముఖ్య మంత్రి గారు జీ.ఓ. జారీ విషయం తెలియదని అన్నారు.

MR.SPEAKER : Please don't go into the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అది వాస్తవం కాదు. మేము ఈ విషయంపై అడిగినప్పుడు, ప్రభుత్వం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్టేట్మెంట్ ఇవ్వాలా, అక్కరలేదా. ప్రభుత్వం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్టేట్మెంట్ ఇవ్వాలి. మీరు ఇప్పుడు వేరే రూల్ ప్రకారం ప్రస్తావించమని అంటున్నారు.

MR.SPEAKER : You give me a notice.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము నిన్న అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చాము. అర్థాంతరంగా సభ వాయిదా పడింది. కనీసం ఏమి జరిగిందో రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందా, లేదా. ఏమి నోటీస్ ఇస్తాము. మీరు ఎప్పుడు చెపుతారో చెప్పమనండి. లేకపోతే చెప్పము అని చెప్పమనండి. ముఖ్యమంత్రి గారు ఆనందంగా నవ్వుతున్నారు. ఒక వెకిలి నవ్వు నవ్వు తారు. సభలో ఇవన్నీ ఎమిట ండి. రోశయ్యగారు రూల్స్ మాట్లాడతారు.

MR.SPEAKER : I have already made it clear. you come under a different rule. You give me a notice. I will examine it.

శ్రీ ఎస్.రామలింగారెడ్డి :- అధ్యక్షా, జి.ఓ.938 జారీ చేయడం అప్రజాస్వామ్యం అని మాకు తెలుసు. As a Journalist మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

MR.SPEAKER : On the subject only. Kindly bear with me. మీకు జీరో అవర్లో లేవనెత్తడానికి అవకాశం వచ్చింది. You kindly confine to the issue only.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి :- అధ్యక్షా, మన రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర నక్సలైట్స్ది . తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు, నక్సలైట్స్ ఉద్యమంలో ఉన్న వారిని జనజీవన స్రవంతిలోకి రమ్మని ఆహ్వానించాయి. వారి పిలుపు మేరకు నక్సలైట్స్ వచ్చారు. వారిపై ఉన్న కేసులు ఎత్తి వేస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, రాజకీయాల్లో కుడా అవకాశాలు కల్పిస్తమని చెప్పారు. అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్న చందంగా కొంతమందిపై కేసులు ఎత్తివేసి, చాలా మందిపై ఇప్పుడు కేసులు పెడుతున్నారు. జైలుకి పంపిస్తున్నారు. ఇది సరైన సాంప్రదాయం కాదు. వీరి విషయాన్ని పరిశీలించడానికి ప్రత్యేకమైన కమీషన్ని ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో విచారించి, హామీ ఇచ్చిన ప్రకారం నక్సలైట్స్పై కేసులు ఎత్తివేయాలి. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నక్సలైట్స్ విధ్వంసం చేసి చాలా మంది ఇళ్లను, వాహనాలను ధ్వంశం చేశారు. నక్సలైట్స్ చేత చంపబడిన వారి కుటుంబాలకు ఇంతవరకు ఆర్థిక సహాయం అందలేదు. ఆనాడు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించారే కానీ అందరికీ అందలేదు.

ఈ ప్రభుత్వం ఆలోచించి నక్సలైట్స్ చేతుల్లో నష్టపోయిన వారికి సహాయం చేయాలి. సరెండర్ అయిన నక్సలైట్స్‌కి కూడా ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, కేసులు ఎత్తి వేసే విషయం, నష్ట పరిహారం చెల్లించే విషయమై ప్రతి రెండు, మూడు మాసాలకు ఒక పర్యాయం సమీక్ష జరుగుతోంది. సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని వారికి న్యాయం చేస్తాను.

శ్రీ కె. లక్ష్మణమూర్తి (నాగూరు) :-అధ్యక్షా, దాదాపు 33రకాల గిరిజన ఉత్పత్తులను జీ.సి.సి. సంస్థ సేకరిస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం ప్రజలు చింతపండుని ఎక్కువగా పండిస్తున్నారు. గత సంవత్సరం చింతపండు ధర కిలోకి 12 రూపాయల చొప్పున జి.సిసి. సంస్థ కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం కేవలం ఆరు రూపాయలకే కొనుగోలు చేసింది. ఈ విషయమై జి.సి.సి. ఎమ్.డి. కార్యాలయం వద్ద 12వ తేదీన దర్నా చేయగా కిలోకి రెండు రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. నేడు మార్కెట్‌లో చింతపండు ధర రూ.60లు ఉంది. గిరిజనులకు సహాయాన్ని అందించాల్సిన జి.సి.సి.కి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి సపోర్టింగ్ ప్రైస్‌ఇవ్వక పోవడం వల్ల జి.సి.సి. గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేయడం లేదు. జి.సి.సి. కొనుగోలుచేసే చింతపండు ధరను కనీసం రూ. 15లుగా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంవత్సరం జీ.సిసి.కి అదనం బడ్జెటు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బడ్జెటు పెంచాల్సిందిగా 28-2-07న ఏజన్సీ బంద్ జరపాలని నిర్ణయించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చింతపండు ధరను పెంచడానికి బడ్జెటు కేటాయించాలని కోరుతున్నాను.
ఉ.11.20

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పక పరిశీలన చేస్తాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, లో లెవెల్‌లో ఉన్న ముస్లిం మైనారిటీలకు సంబంధించిన అంశం ఇది. ఫిబ్రవరి, 21 వతేదీ, 2007 వ సంవత్సరం వీరి ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ అనే కార్యక్రమం నిర్వహించబడింది. లక్షలాది ముస్లింలు ఉన్నా ఈ వక్ఫ్ బోర్డు కు జ్యుడిషియల్ అధికారాలు లేకపోవడం మూలంగా చట్ట బద్ధమైన కార్యక్రమాలు అమలు చేయబడటం లేదు. ఆ విధంగా చట్ట బద్ధంగా కార్యక్రమాలు అమలు చేయబడాలంటే దానికి ఒక కమీషనరేటును ఏర్పాటు చేయవలసి ఉంది. ఆ విధంగా కమీషనరేటును ఏర్పాటు చేయవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రూ. లక్షా 86 వేల కోట్ల విలువ చేసే వక్ఫ్ బోర్డు ఆస్తులు ఉంటే , అందులో ఇప్పటికే లక్షా 60 కోట్ల విలువ గల ల్యాండు ల్యాండు గ్రాబర్స్‌చే ఆక్రమించబడ్డాయి. 2 వేల కేసులు ఆర్‌డిఓ కార్యాలయంలో పరిష్కారం కాకుండా పెండింగులో ఉన్నాయి. రంగా రెడ్డి జిల్లాలో అన్యాక్రాంతం చేయబడిన భూముల విలువ రూ. 25 వేల కోట్లు ఉంది. హైటెక్ సిటీ వద్ద గుట్టల బేగం పేటలో రూ. 25 వేల కోట్ల విలువ చేసే భూములు దాదాపు 10 సంవత్సరాల నుంచి బిల్డర్స్ స్వాధీనంలో ఉన్నాయి.

మనకు హిందూ దేవాలయ  చట్టం ఏ విధంగా ఉందో దానికి , సంబంధించి న్యాయ బద్ధమైన జ్యుడిషియల్ అధికారాలు ఎలా ఉన్నాయో ఆ విధంగా ఈ వక్ఫ్ బోర్డుకు జ్యుడిషియల్ అధికారాలు  ఉండాలి. అలా ఉండాలంటే, ఒక కమీషనరేట్‌ను దానికి  ఏర్పాటు చేయాల్సి ఉందని, ఆ విధంగా చేస్తే తప్ప అన్యాక్రాంతం కాబడిన  వక్ఫ్ ల్యాండ్సు తిరిగి వారికి చేరవనీ, కాబట్టి  ఆ విధంగా ఒక  కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ  మహమ్మద్ ఫరీదుద్దీన్:   అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.  తగు విధంగా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

جناب سیّد احمد پاشاہ قادری۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ شراب کی دوکانیں جگہ جگہ کھولی جارہی ہیں۔ یہ دوکانیں کھولنے کے لئے قوانین مدون کئے گئے ہیں۔ قانون آبکاری کے مطابق شراب کے دوکانیں تعلیمی اداروں اور عبادت گاہوں کے قرب و جوار میں نہیں ہونے چاہیئے۔ اس کے برخلاف شہر حیدر آباد میں نئی نئی شراب کی دوکانیں کھولی جارہی ہیں۔ یہ بڑے افسوس کی بات ہیکہ آبکاری کے عہدیداروں کے علم میں یہ بات لائی گئی لیکن وہ اس پر کوئی کاروائی نہیں کر رہے ہیں۔ مجلس اتحادالمسلمین اس پر احتجاج کرتی ہے کہ شہر حیدر آباد اور ساری ریاست آندھرا پردیش میں جہاں کہیں بھی شراب خانیں عبادت گاہوں ،تعلیمی اداروں اور عدالتوں کے قریب کھولے گئے ہیں اُنہیں فوری کاروائی کرتے ہوئے بند کروائیں اور اُن دوکانوں کے لائسنس منسوخ کردیئے جائیں ۔ شہر حیدر آباد میں قلی قطب شاہ اسٹیڈیم کی ایک ملگی میں شراب کی دوکان کھولی گئی ہے جس کے صرف 10 فٹ قریب ہی ایک عبادت گاہ واقع ہے اور اس دوکان کے سامنے سٹی کالج واقع ہے ۔ اسی طریقہ سے پتھر گٹی پر ایک لاج ہے اس لاج کے نیچے ایک شراب کی دوکان ہے جس کی وجہہ سے لوگوں کی جانب سے شراب لاج میں لاتے ہوئے مئے نوشی کی جارہی ہے ۔ اُس دوکان کے قریب ہی ایک مسجد واقع ہے۔ وجئے نگر کالونی میں ایک بلڈنگ کی پہلی منزل پر ایک کالج واقع ہے اور اس بلڈنگ کے نیچے کی ملگی میں شراب کی دوکان چلائی جارہی ہے ۔ کنئور ضلع میں بھی ایک شراب کی دوکان عبادت گاہ کے قریب واقع ہے ۔ پولیس کی جانب سے ان شراب کی دوکانات والوں کے خلاف کوئی کاروائی نہیں کی جارہی ہے۔ آبکاری قانون کے مطابق شراب کی دوکانیں عبادت گاہوں' تعلیمی اداروں اور عدالتوں کے قریب نہیں کھولی جانی چاہیئے لیکن اس قانون پر عمل آواری نہیں ہورہی ہے۔ محکمہ آبکاری کی جانب سے شراب کی دوکانیں کھولنے کی اجازت کیلئے محکمہ پولیس کی جانب سے کوئی رپورٹ نہیں منگوائی جارہی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ عبادت گاہوں ،تعلیمی اداروں اور عدالتوں کے قریب میں کوئی شراب کی دوکان نہ کھولی جائے اور جو دوکانیں فی الوقت ان مقامات پر موجود ہیں فی الفور کاروائی کرتے ہوئے اُنہیں بند کروا دیا جائے۔

جناب محمد فرید الدین ۔ معزز رکن نے جو کہا ہے میں اس کو نوٹ کرلیا ہوں متعلقہ منسٹر سے کہہ کر اس پر کاروائی کی جائے گی۔

---

శ్రీ ఎల్. రాజా రావు : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కోత జరుగుతున్నది. ఇప్పుడు విద్యార్థులకు పరీక్షల సమయం . కాబట్టి, ఈ విద్యుత్ కోత కారణంగా విద్యార్థులు చదువుకునేందుకు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. కాబట్టి మార్చి, ఏప్రిల్ రెండు మాసాల కాలం విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను విద్యుత్ కోత లేకుండా ఉండేట్లు అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : స్పీకరు గారూ, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరీక్షా సమయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, విద్యుత్ కోత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్) : అధ్యక్షా, గద్వాల్ నియోజక వర్గంలో గుర్రం గడ్డ అనే ఐ ల్యాండు గ్రామం ఉంది. ఇక్కడ 1500 లకు పైగా జనాభా ఉంది. దాదాపు 15 వేల ఎకరాల భూమిలో వారు వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే అక్కడ నివసించే వారంతా ఏ చిన్న విషయానికైనా ఊరు విడచి రావాలంటే పుట్టిని ఆధారం చేసుకుని, పుట్టిపై ప్రయాణించి ఇతర ప్రాంతాలకు రావలసి ఉంటుంది. అందు వల్ల వారు రోగాలు, రొచ్చులు వచ్చినప్పుడు, గర్భిణీ స్త్రీల వైద్యం కొరకు దేనికైనా సరే ఈ పుట్టి ద్వారా ప్రయాణం సాగించ వలసి ఉంటుంది. అందువల్ల వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రజలు రాత్రి పూట ఈ విధంగా ప్రయాణం చేయవలసి రావడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. మహబూబ్ నగర్‌లోని కొల్లాపూర్ మండలానికి చెందిన మందాలపల్లి గడ్డ వద్ద ఈ విధంగా పుట్టిలో ప్రయాణం చేస్తున్న ప్రజలకు జరిగిన ప్రమాదం గురించి తమకు తెలుసు. ఆ పుట్టిలో ప్రయాణిస్తున్న 50 మంది మునిగి పోయి ప్రాణాలు కోల్పోయారు. ఈ రకమైన రాకపోకల ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కాబట్టి నా మనవి ఏమంటే, ఇక్కడి ప్రజల రాకపోకల సౌకర్యార్థం ఒక లో లెవెల్ కాజ్‌వే నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టాలి. అందుకు ఆర్.ఆర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టరు గారిని అక్కడి ప్రజలు కోరడం జరిగింది. కలెక్టరు గారు అందుకు ఒప్పుకున్నారు. కాబట్టి , లో లెవల్ కాజ్ వే నిర్మాణం చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, వారు చెప్పిన అంశాన్ని తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

డాక్టర్ సిహెచ్. వంశీ కృష్ణ (అచ్చంపేట) : అధ్యక్షా, శ్రీశైలం ఈస్టు, శ్రీశైలం వెస్టు కాల్వ గానీ 1976-1977 సంవత్సరం ప్రాంతంలో నిర్మించడం జరిగింది. ఇక్కడ నిర్మించబడిన క్వార్టర్సు ఎ.పి. జెన్కో, మేజర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్నాయి. అవి ఎ,బి,సి,డి కేటగిరీలకు చెందినవి. ముఖ్యంగా బి కేటగిరీకి చెందిన క్వార్టర్సులో చాలా వరకు ఇబ్బందులు ఉన్నాయి. అదే విధంగా డి క్యాటగిరీ క్వార్టర్సు శిథిలావస్తలో ఉన్నాయి.

దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఖాళీగా ఉన్న క్వార్టర్సును ఫోర్త్ క్లాస్ స్టాఫ్‌కు కేటాయించే విధంగాను , పేద ప్రజలైన ఎస్‌సి, ఎస్‌టి తదితరులకు కేటాయించ వలసిందిగాను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు తప్పక తెలియజేస్తాను.

శ్రీ పి. శ్రీనివాసుల రెడ్డి (కోవూరు) : గత ప్రభుత్వం తెలుగు దేశం హయాములో సహకారం రంగంలో ఉన్నటువంటి షుగర్ ఫ్యాక్టరీలు అన్నీ కూడా అమ్మివేయడం జరిగింది. ఆ నాడు ఆ పార్టీకి అనుకూలంగా ఉన్న కొంత మంది కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల విలువ చేసే షుగర్ ఫ్యాక్టరీలను తక్కువ రేటులో కొనుక్కోవడం జరిగింది. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా ముఖ్యమంత్రి గారు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు శాసన సభ్యుల కోర్కెను మన్నించి రైతాంగానికి మంచి చేయాలన్న విధంగా , సహకార రంగ అభివృద్ధికి గాను తిరిగి చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించడం, కోట్లాది రూపాయల పెట్టుబడులను పెట్టి ఈ రోజు రైతులకు మళ్లీ పునర్ వైభవం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నది. ఈ విధమైన పరిస్థితులలో గతంలో ఎవరైతే కాంట్రాక్టర్సు ఈ ఫ్యాక్టరీలను కొన్నారో వారు సుప్రీం కోర్టుకు పోయి, తిరిగి తమకు ఫ్యాక్టరీలను ఇప్పించాలని పిటిషన్సు పెట్టుకున్నారన్న విషయం ఈ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లైతే ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ఈ ప్రభుత్వం ఆ విధంగా కేసులు పెడుతున్న వారిని అడ్డుకోవలసిన అవసరం ఉంది.

ఉ.11.30

దీని మీద ప్రభుత్వం స్పందించి వెంటనే సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి.వేసి ప్రభుత్వం తరుపున మన వాదన వినిపించండి. అన్ని షుగర్ ఫ్యాక్టరీస్ నిలబెట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ముందు వుందని గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ దీని మీద తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. అధికారులతో వారిని పిలిపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

## అర్జీ సమర్పణ

MR. SPEAKER : Now petitions.

MRS. CHRISTINE LAZARES (Nominated) : Thank you for giving me this opportunity. This is a plea on behalf of the children who are erstwhile labour of 22 slums around Hyderabad city. About 650 children had gathered and they have made a demand for mid day meal scheme and education. This is very important. They have given an appeal to me and through you I request the Hon'ble Minister to kindly see that they have their education in the Bridge Courses or SSA and also the mid day meal scheme.

## ప్రభుత్వ తీర్మానము

### సెమీ కండక్టర్ పరిశ్రమకు కేంద్ర అనుమతిపై ధన్యవాదాలు తెలుపుట గురించి

(ఆమోదించబడినది)

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు ఆన్‌ద రిజల్యూషన్.

Dr. Y.S. Rajasekhara Reddy : I beg to move the following Resolution:

"This House unanimously resolves to thank Dr. Manmohan Singh, Hon'ble Prime Minister of India, Dr. Dayanidhi Maran, Hon'ble Union Minister for Communications and IT and Government of India for approving the Semiconductor Policy. This House also thanks Smt. Sonia Gandhi, UPA Chairperson for her unstinted support and guidance in this regard. This Policy will be immensely useful for the development of Semiconductor Manufacturing Industry in Andhra Pradesh State."

MR. SPEAKER : Resolution moved.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఫ్యాబ్‌పాలసీ ఎనౌన్సు చేసిన సందర్భంగా మీ అనుమతితో కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టదల్చుకున్నాను. ఈ సెమీ కండక్టర్సు చిప్పు అన్నవి పార్ట్ ఆఫ్ అవర్ డైలీ లైఫ్ ఈ సెమీ కండక్టరు చిప్స్ మనం సెల్‌ఫోన్సులో, టి.వి.లలో, మ్యూజిక్ సిస్టమ్స్‌లో , కార్లలో, రిఫ్రిజరేటర్సుల్లో , సెట్‌లైట్సులో, మిసైల్సులో, ఇది వాడని ప్రదేశం అంటూ కనపడదు. ఆఖరికి మైక్స్‌లో కూడా సెమీ కండక్టర్సు చిప్పు వుంటాయి. మన దేశంలో ఇంతవరకు సెమీ కండక్టర్సు మ్యాను ఫ్యాక్చరింగ్స్ పరిశ్రమ అనేది కమర్షియల్ స్టేటస్ ఇంతవరకు జరగలేదు. Electronic Manufacturing Industry is a very large sector. మొత్తం ప్రపంచంలో 1200 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 55 లక్షల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం వున్నది. భారత దేశంలో సెమీ కండక్టర్సు వాడకం ప్రతి సంవత్సరం దాదాపు 35 శాతం పెరుగుతున్నది. 2015 సంవత్సరంలో కల్లా దేశంలో సెమీ కండక్టర్లు దాదాపు 2 లక్షల కోట్ల రూపాయలు వాడతారని ఒక ఆలోచన ఉన్నది. ప్రపంచంలో Electronic Manufacturing always develops in clusters. ఎక్కడైతే పరిశ్రమ ఒకటి మొదలు అవుతుందో అక్కడ మిగిలిన పరిశ్రమలు కూడా దాని చుట్టూ రావడానికి అవకాశం వుంటుంది. క్లస్టర్ అంటనే ఒక చోట ఒక మంచి పరిశ్రమ వస్తే దాని చుట్టూ చాలా పరిశ్రమలు రావడానికి చేసే ప్రక్రియ, ఈ క్లస్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ అంటారు. ఉదాహరణకు తైవాన్ దేశంయొక్క జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం కేవలం ఒక ఐ.టి. సైన్సు పార్కు అన్నది అనే దాంట్లోనే వస్తుంది. అట్లానే సౌత్‌కొరియాలో 25 శాతం స్థూల జాతీయ ఉత్పత్తి కేవలం ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలో వస్తుంది. చైనాలో, సౌత్‌కొరియా, తైవాన్‌లలో ఇటువంటి దేశాలలో చాలా పెద్దఎత్తున ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలో ముందుకుపోయాయి అంటే దాని కి కారణం ఒక చోట మంచి ఫ్యాబ్ ఇండస్ట్రీ వస్తే దానిచుట్టూ అల్లుకుంటున్న చాలా ఇతర పరిశ్రమలు వస్తాయి. అందుకే ఈ ఫ్యాబ్‌సిటీ ఇండస్ట్రీ రావాలంటే మంచి ఫైనాన్షియర్ ఇన్‌సెంటీవుస్ ప్రభుత్వాలు ఇవ్వాలి. వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలి. ఇటువంటి కార్యక్రమాలు అన్ని కూడా ఫ్యాబ్ పరిశ్రమ రావడంవల్ల జరగడానికి అవకాశం వుంటుంది. అందుకే ఎక్కడైన కూడా మంచి ఫ్యాబ్ పరిశ్రమ ఎక్కడ వస్తుందో చాలా తీవ్రంగా ప్రతి ఒక్కరు కూడ ఆలోచించ తగ్గది.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్యాబ్ పరిశ్రమ ఈ దేశంలోరావాలి, ఈ దేశంలోఎక్కడ రావాలి అంటే మన రాష్ట్రంలో రావాలి . మన రాష్ట్రంలో మొట్టమొదటి ఫ్యాబ్ పరిశ్రమ వస్తే దాని చుట్టూ ఇతర పరిశ్రమలు రావడానికి అవకాశం వుంటుంది. ఫ్యాబ్ ఇండస్ట్రీని ఇక్కడ తీసుకురావడానికి చాలా కష్టపడ్డాము. నేను సోనియాగాంధీగారితోను, మన్మోహన్‌సింగ్‌గారితోను, ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ డా.మౌంటెసింగ్ అహులువాలియాతోను, యూనియన్ మినిస్టర్ ఫర్ ఐ.టి. కమ్యునికేషన్ దయానిధిమారన్‌గారితోను, యూనియన్ మినిస్టర్ ఫర్ ఫైనాన్సు చిదంబరంగారితోను చాలాసార్లు మాట్లాడడం, వారికి ఉత్తరాలు రాయడం కూడా జరిగింది. In fact, we have led all Party M.Ps. delegation also for locating the first Fab at Hyderabad. ప్రధానమంత్రి శ్రీమన్మోహన్‌సింగ్‌గారిని, శ్రీదయానిధి మారన్‌గారిని కలిశాము. చాలా ఇతర రాష్ట్రాల నుంచిThere was a severe intense competition. కర్నాటక కూడ ఈ ఫ్యాబ్ పరిశ్రమ అక్కడికి తరలించుకుపోవాలని చెప్పి వారి రాష్ట్రానికి సంబంధించి పార్లమెంటు సభ్యులు అందర్ని తీసుకొని వెళ్లి ఆల్‌పార్టీ డిలిగేషన్ వారు కూడా పోయారు. తమిళనాడు కూడా చాలా తీవ్రంగా ప్రయత్నం చేసింది. మనం చేసిన ప్రయత్నంవల్ల మరీ ముఖ్యంగా సోనియాగాంధిగారి, మన్మోహన్‌సింగ్‌గారి ఆశీర్వాదంవల్ల ఇతర దేశాలలో మన రాష్ట్రంపైన ఒక నమ్మకం, విశ్వాసంవల్ల మనపైన ఉన్న విశ్వాసంవల్ల ఈ ఫ్యాబ్ పరిశ్రమ హైద్రాబాదులో లొకేట్ కావడానికి ఒక అవకాశం వచ్చింది. ఇప్పటికే మొదటిదశ ఫ్యాబ్ పరిశ్రమ పనులు కూడా మొదలు అయ్యాయి. ఈ ఫ్యాబ్ పరిశ్రమవల్ల చుట్టూ ఇంకా ఎక్కువగా ఫ్యాబ్ పరిశ్రమలు రావడానికి అవకాశం వుంటుంది. అన్నిటి కంటే ప్రధాన ఉద్దేశ్యం ఏమంటే మామూలుగా ఐ.టి. సెక్టారులో గ్రోత్‌వస్తే ఇది ఒక High end employment. బాగా ఇంజనీరింగ్ చదువుకున్నవాళ్లకు ఐ.టి. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్సుకు వాళ్లకి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. కాని ఫ్యాబ్ పరిశ్రమవల్ల ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీవల్ల చిన్నచిన్న వాళ్లకి ఉద్యోగావకాశాలు వస్తాయి, ఐటిఐ, డిప్లొమో చదివిన వాళ్లకి ఈ పరిశ్రమలో చాలా ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. వచ్చే 10 సంవత్సరాలలో కొన్ని లక్షల మందికి ఉద్యోగావకాశాలు ఈ ఫ్యాబ్ పరిశ్రమ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీవల్ల ఈ రాష్ట్రానికి రాగల్గుతాయని ఉద్దేశిస్తున్నాము, ఆశిస్తున్నాము. అందుకే ఈ ఫ్యాబ్‌పాలసీ తీసుకొస్తూ మొత్తం పరిశ్రమ పెట్టుబడిలో 25శాతం పెట్టుబడిని సబ్సిడిగా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం అన్నది చాలా గొప్ప విషయం . మిగిలిన చాలా ఇతర దేశాలలో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేశాయి. మన దేశం ఇప్పుడే కొంచెము ఆలశ్యంగా అయినా ఇటువంటి కార్యక్రమం చేసింది కాబట్టి మళ్లీ ప్రత్యేకంగా ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌గారికి, దీనికి సంబంధించిన మంత్రి శ్రీదయానిధిమారన్‌గారికి, వారికి అవసరం మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం తరుపున తగు విధంగా స్నేహం సహకారం ఇస్తూనే శ్రీమతి సోనియిగాందీగారు, యూ.పి.ఎ. చైర్‌పర్సన్‌గారికి హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ రిజల్యూషన్ యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.40

డా. ఎన్. జనార్ధనరెడ్డి: సర్, ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రిజల్యూషన్‌కు ఓరల్ ఎమండ్ మెంట్ కోరుతున్నాను. ప్రధానమంత్రిగారి ఇంపార్టెన్స్ తగ్గించటం బాధాకరం. అది మంచిది కాదు. ఆనాడు ఐ.టి. సెక్టార్‌ను ప్రమోట్ చేస్తున్నప్పుడు ఆనాడు ఇక్కడ కూర్చున్న ప్రతిపక్షం, కాంగ్రెస్‌పార్టీ ఐ.టి. కాదు, పంప్ సెట్స్ కావాలని మాట్లాడారు. ఈనాడు పంప్‌సెట్స్‌కు కరెంట్ ఇవ్వటంలేదు. ఐ.టి.గురించి మాట్లాడుతున్నారు, చాలా సంతోషం, దానిని ఖండించటంలేదు. ఆనాడు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం ఇందుకు కావలసిన ల్యాండ్ ఎక్విజిషన్ చేయటం జరిగింది. ఒక విజన్‌తో మేము ముందుకుపోయాము. ఇప్పటికైనా, ఆలస్యంగానైనా వీరు ప్రారంభించటానికి ముందుకువచ్చినందుకు చాలా

సంతోషం. దానిపై మేమేమీ అనటంలేదు. ఈ ప్రైమ్ మినిస్టర్‌గారికి తప్పనిసరిగా థాంక్స్ చెప్పాలి. దయానిధి మారన్‌గారికి కూడా థాంక్స్ చెప్పాలి. 'This House also thanks Smt. Sonia Gandhi, UPA Chairperson for her unstinted support and guidance in this regard' అని చెప్పారు. ఏమి గైడెన్స్ ఇచ్చారు సర్? ఈ ఒక్క సెంటెన్స్‌కు మేము ఓరల్ ఎమండ్‌మెంట్ కోరుతున్నాము. గతంలో చంద్రబాబునాయుడుగారు ఒక విజన్‌తో దీనిని తీసుకువచ్చారు. వారికి కూడా థాంక్స్ చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? ప్రతిదానికి సోనియా భజన చేయటం కరెక్ట్ కాదు. అందుకోసమే ఈ ఓరల్ ఎమండ్‌మెంట్‌ను యాక్సప్ట్ చేయాలని ప్రతిపాదిస్తున్నాము, కోరుతున్నాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము. సోనియాగాంధీగారి పేరు ఉండటం తప్పులేదు. వారు యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ కాబట్టి తప్పులేదు. మేము ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. ఫ్యాబ్ పాలసి ప్రకటిస్తారా, లేదా, సెమికండక్టర్ పాలసిపై ఎప్పుడు తీర్మానం చేస్తారని చాలాకాలంగా ఎదురుచూస్తున్నాము. ఆలస్యం అయినప్పటికీ ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవటం, హైదరాబాద్ సరిహద్దులలో ఇది రావటం తద్వారా చాలామందికి ఉపాధి అవకాశాలు కలగటం రాష్ట్ర ప్రగతికి మంచిది. కాబట్టి సి.ఎమ్.గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాము. ప్రధానంగా ఈ సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్‌కు సంబంధించి ఫ్యాబ్ సిటి ఏర్పాటు అనేది మన ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, అభ్యున్నతికి బాసటగా నిలుస్తుంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా నిరుద్యోగ సమస్య కూడా కొంతవరకు పరిష్కారం అవుతుంది. కాబట్టి దీనికి సంబంధించి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నామని తమరిద్వారా తెలియచేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, on behalf of MIM Party, I fully support this Resolution which has been moved. At the same time, I would like to remind this House and also thank the Congress Government that previously whatever development used to come, it used to come in the parts of new city of Hyderabad, like Hi-Tech City. All the Multi National Companies which had come had come at Gachibowli, Hi-Tech City and at Jubilee Hills. In this connection, I would also like to remind and recall that in the Second Budget Session of this House, I had moved a question and it was admitted. The question was that "is there any proposal of any industrial area coming in and around the Old City of Hyderabad"? The reply given by the Government was that "yes, the Government is considering and a hardware park would come up." Our Party was repeatedly requesting and demanding that employment generation and industrial growth should be addressed in and around the old city and now Fab City, Gem and Apparel Park are coming in the old city. I thank the Government for considering this part and having given this Fab City in parts of Old City.

Once again, I would like to request the Government that when such industries are coming around the old city... Maheswaram is also in the old city, special instructions should be given that they should also open up training and recruitment cetnres in parts of old city so that old city youth would get employment. I thank you very much that a long

pending of MIM Party was addressed by the Congress Government and it has been well taken. I fully support this Resolution moved by the Hon'ble Chief Minister.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, మన రాష్ట్రంలో సెమికండక్టర్స్‌కు సంబంధించిన మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీ తీసుకురావటం కోసం చాలా రోజులుగా ప్రయత్నించటం జరుగుతోంది. ఈరోజు ఈ ఫ్యాబ్ సిటి మనకు అనేక రకాలుగా ఉపయోగపడటానికి అవకాశం ఉన్నది. అందులో ప్రత్యేక ఆర్థిక మండళ్లుగాని, మిగతా సెమికండక్టర్స్‌గాని రావటానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసి చాలా ఉపయోగపడుతుంది. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు నేను భారతీయ జనతా పార్టీ తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ తీర్మానంపై మీకు లిఖితపూర్వకంగా ప్రతిపాదించటం జరిగింది. మనమెప్పుడైనా సరే ప్రభుత్వానికి, పార్టీకి మధ్యన డిఫరెన్స్ ఉంచవలసిన అవసరం ఉన్నది. ఇటీవలి కాలంలో ప్రభుత్వానికి సంబంధించి వచ్చే ప్రకటనల్లో, పోస్టర్లలోగాని ప్రభుత్వానికి, పార్టీకి డిఫరెన్స్ లేకుండా పోయింది. ఈనాడు మనం ఒక క్రొత్త అనారోగ్యకరమైన సాంప్రదాయాన్ని ఈ రాష్ట్రంలో, దేశంలో ప్రవేశపెడుతున్నాము. భవిష్యత్తు తరాలకు ఇది మంచి సాంప్రదాయం కాదు. గత అనేక సంవత్సరాలుగా గాంధీభవన్‌కు, సెక్రటేరియట్‌కు డిఫరెన్స్ ఉంచాలని అనుకున్నాము. గాంధీభవన్‌ను, సెక్రటేరియట్‌ను ఒకటిచేయటమే కాకుండా కేంద్రప్రభుత్వానికి, కాంగ్రెస్‌పార్టీకి కూడా డిఫరెన్స్ లేకుండా చేస్తున్నారు. గతంలో జార్జ్ ఫెర్నాండెజ్‌గారు ఎన్.డి.ఎ. ఛైర్మన్‌గా ఉన్నప్పుడు జార్జ్ ఫెర్నాండెజ్‌గారి ఫోటో, అడ్వర్టైజ్‌మెంట్స్, పోస్టర్స్ వేయలేదు. యు.పి.ఎ. ఛైర్‌పర్సన్‌గారికి ధన్యవాదాలు చెప్పటం అనేది కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన అంతర్గత విషయం తప్ప, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా వారి సహకారం తీసుకోవాలి తప్ప తీర్మానంలో, పోస్టర్స్‌లో, కరపత్రాలలో, పేపర్ అడ్వర్టైజ్‌మెంట్స్‌లోవారి పేరు వేయటం గవర్నమెంట్‌కు సంబంధించి చేసే ప్రారంభోత్సవాలు సోనియాగాంధీగారిచేత చేయించటం మంచి సాంప్రదాయం కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కొన్ని స్కీమ్స్, విధానాలు పెట్టుకున్నాము. ఆ విధానాలను ఉల్లంఘించి వ్యవహరించటం భవిష్యత్తులో అనారోగ్యకరమైన సాంప్రదాయాలకు దారితీస్తుంది. కనుక ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచించి లక్ష్మణరేఖను దాటకూడదని కోరుతున్నాను. ఈ తీర్మానంనుండి శ్రీమతి సోనియాగాంధీగారి పేరు తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఈ తీర్మానం ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని, కేబినెట్ కొల్లీగ్స్‌ను అభినందిస్తున్నాను. మిత్రులు చెప్పారు, సోనియాగాంధీగారి విషయం చర్చకు వచ్చింది. ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ అనే భావనలో వారు మాట్లాడారు. వారు యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ ప్రక్రియ నడపటంలో వారు కీలకపాత్ర వహించారు. వారిని ముఖ్యమంత్రిగారు కన్విన్స్‌చేసి ఫ్యాబ్‌సిటి మనకు వచ్చేట్లు చేశారు. కనుక వారిని అభినందించటం సమర్థనీయమే. దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఒక ఆల్‌పార్టీ డెలిగేషన్ తీసుకెళ్లి, అందులో ఎన్. జనార్ధనరెడ్డిగారు, చంద్రబాబునాయుడుగారిని కూడా తీసుకెళ్లి సోనియాగాంధీగారికి ధన్యవాదాలు చెప్పి రావాలని కోరుతున్నాను. వారి కృషి లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ రాకపోయేది.

ఉ.11.50

శ్రీమతి డి.కె. అరుణః అధ్యక్షా, ఫ్యాబ్‌సిటీ కోసం మన పక్క రాష్ట్రాలైన కర్నాటక, తమిళ్‌నాడు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది మన రాష్ట్రానికే రావటం చాలా గర్వకారణం. అందువల్ల దానికి కారకులైన మన

ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారికి, శ్రీ దయానిధి మారన్ గారికి, శ్రీమతి సోనియా గాంధీ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మనం ఇవ్వాళ సంకీర్ణ ప్రభుత్వాల యుగంలో ఉన్నాము. ఈ సంకీర్ణ యుగంలో వివిధ పార్టీలు కలిసి, మరీ ముఖ్యంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు....... ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీల పార్టిసిపేషన్ లేకపోయినా వారి మద్దతుతో కేంద్రంలో ప్రభుత్వంకొనసాగుతున్నది. అటు ప్రభుత్వానికి కావలసిన మెజారిటీ ఇచ్చే విషయంలో సోనియా గాంధీగారు యు.పి.ఎ.చైర్‌పర్సన్‌గా ప్రధానమైన భూమికను పోషిస్తున్నారు. అదృష్టం కొద్దీ ఆవిడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఉండటం కాకతాళీయం. ఆవిడ కాంగ్రెపార్టీ అధ్యక్షురాలిగానే కాకుండా మన రాష్ట్రం అదృష్టం కొద్దీ యు.పి.ఎ. చైర్‌పర్సన్‌గా కూడా ఉండటం వల్ల....... మరీముఖ్యంగా మన రాష్ట్రంలో ఐ.టి. పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని మేం ఆవిడ దగ్గరకు రెండుసార్లు వెళ్లి మనకు ప్రత్యేకంగా సహాయం చేయాలని కోరటం జరిగింది. నేను ఇంతకుముందు మనవిచేసినట్లుగా ఐ.టి. ఇం జనీర్ ఉద్యోగాలనే కాకుండా మన రాష్ట్రంలోని సామాన్య పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని, చిన్న చిన్న ఐ.టి.ఐ. మరియు డిప్లమో ఉద్యోగాలను కూడా దృష్టిలో పెట్టుకొని వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో...... ఇంతకుముందు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు చెప్పినట్లు హైదరాబాదు పాత పట్టణం లోని వారికి ఉద్యోగావకాశాలు రావటం లేదని..... చాలాసార్లు ఈ అంశం చాలా డిమాండుగా ఉంది కాబట్టి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని జరిపించటానికి మీరు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని సోనియా గాంధీ గారిని రెండు సార్లు కలిసి మాట్లాడి ఆవిడ సహాయంతో ఈ ఫ్యాబ్‌సిటీని ఇక్కడకు తీసుకురావటం జరిగింది. కాబట్టి ఈ రిజల్యూషన్ ఈ శాసనసభలో తీసుకురావటం జరిగింది. అందుచేత I would request both T.D.P. and B.J.P. to kindly cooperate and take part in the House adopting unanimous Resolution.

(సభలో హర్షధ్వానాలు )

**NON OFFICIAL AMENDMENT** :

SRI G.KISHAN REDDY : Sir, I beg to move:

" That the name of Smt.Sonia Gandhi, UPA Chairperson be deleted from the Resolution"

MR. SPEAKER : Non- official Amendment moved. The question is :

" That the name of Smt.Sonia Gandhi, UPA Chairperson be deleted from the Resolution."

(Pause)

The motion was negatived and the Amendment was lost.

MR. SPEAKER : The question is :

" That this House unanimously resolves to thank Dr.Manmohan Singh, Hon'ble Prime Minister of India, Dr.Dayanidhi Maran, Hon'ble Union Minister for Communications and IT and Government of India for approving the Semiconductor Policy. This House also thanks Smt.Sonia Gandhi, UPA Chairperson for her unstinted support and guidance in this regard. This Policy will be immensely useful for the development of Semiconductor Manufacturing Industry in Andhra Pradesh State."

(Pause)

MR. SPEAKER : The motion was adopted and the Resolution was passed.

(అంతరాయం )

డా. ఎన్.జనార్ధన రెడ్డిః త్రీనాట్ ఫోర్స్ తీసుకోండి సార్ .........

MR. SPEAKER : 74s and 304s have been postponed. We will take up general discussion on the Budget.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - సాధారణ చర్చ (4వ రోజు) (కొనసాగింపు)

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ రోశయ్యగారు ఈ నెల 19వ తేదీనాడు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2007 - 08 సంవత్సరపు బడ్జెట్‌పై నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా తమరికి నేను నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రతి బడ్జెట్ సమావేశాలలోనూ సమావేశాల మొదటి రోజున సభనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ గారు ప్రసంగించటం ఆనవాయితీ. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వం యొక్క ఆలోచనా సరళి, ప్రభుత్వం యొక్కపనితీరు, ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఏమి చేయబోతుందో అన్నవి ఆ ప్రసంగంలో చెప్పటం జరుగుతుంది. మన ఈ సమావేశాలలో కూడా గవర్నర్ గారి ప్రసంగంలో కూడా మనకు వారు చెప్పటం జరిగింది. గవర్నర్ గారి ప్రసంగంపై అన్ని పక్షాల నాయకులు మాట్లాడిన తరువాత గవర్నర్ గారిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి గారు చివరన సమాధానం ఇచ్చే చర్చలో పాల్గొంటూ అనేక విషయాలు వారు ప్రస్తావించటం జరిగింది. అదే ప్రకారంగా మొన్న 19వ తారీఖునాడు ఆర్థిక శాఖామాత్యులు రోశయ్య గారు గవర్నర్ గారి ప్రసంగానికి అనుగుణంగా బడ్జెట్‌లో అంకెలతో సహా ఈ రాష్ట్ర శాసనసభకు బడ్జెట్ ప్రవేశపెట్టటం జరిగింది. అధ్యక్షా, budget is an annual financial statement of receipts and expenditure. బడ్జెట్ అనేది కేవలం ఆదాయ, వ్యయ పట్టికో లేక తీర్మానాలో అని మాత్రమే కాక వర్ధమాన దేశాలలోసామాజిక, ఆర్థిక అభ్యున్నతిని సాధించటానికి, సమతుల్యమైన ప్రగతిని అందుకోవటానికి బడ్జెట్ ఉపయోగపడుతుందని గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ రోశయ్య గారు తమ ప్రసంగంలో చెప్పటం జరిగింది. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన ప్రొఫెసర్ అమర్త్యసేన్ గారు బడ్జెట్ అంటే చెప్పిన అర్థం ఏమిటంటే బడ్జెట్ అంటే కేవలం అంకెల గారడీ కాదని,కరువు, పేదప్రజలు, బాల కార్మికులు, స్త్రీపురుషుల మధ్య వివక్షత, విద్య, వైద్యం వంటివి అన్ని విధాలుగా ప్రజలందరికీ కల్పించాలనే అంశాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, ఆ శాస్త్రానికి మానవత్వ భావాన్ని జోడించాలన్న గొప్ప వ్యక్తి శ్రీ అమర్త్య సేన్. బడ్జెట్‌అంటే కేవలం కాగితాలలో చూపించే కూడికలు, తీసివేతలు అని తప్పుగా అనుకున్నాము. వీటికి మానవ దృక్పథాన్ని జోడించాలని, ముఖ్యంగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో సభకు సమర్పించిన బడ్జెట్‌లు మానవ దృక్పథాన్ని అలవరచుకొని పేదల బాగోగులు చూడటానికి ఉపయోగించాలని చెప్పటం జరిగింది.

(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్షో స్థానంలో ఉన్నారు)

మ.12.00

అధ్యక్షా, గౌరవనీయులు రోశయ్యగారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెటు నాకు తెలిసినంతవరకు అది 12వ బడ్జెటు . 12 పర్యాయాలు ఓటాన్ ఎకౌంటు గాని, ఫుల్ బడ్జెటు గాని ప్రవేశపెట్టిన ఘనత ఈ రాష్ట్రంలో వారికే దక్కింది. దేశంలోని మిగతా రాష్ట్రాలలో కూడా ఇన్ని ఎక్కువ పర్యాయాలు బడ్జెటు ప్రవేశపెట్టిన ఏ ఇతర ఆర్థికశాఖామాత్యులు లేరనే భావన నాది. అలాంటి రోశయ్యగారిని ఒక క్లర్క్‌గా, ఒక ఎకౌంటెంటుగా అభివర్ణిస్తూ, ఈ బడ్జెటును ప్రవేశపెడుతున్నారనే మాట నాకన్నా ముందు తెలుగుదేశం పార్టీ తరఫున ఈ చర్చలో పాల్గొన్న గౌరవనీయులు దేవేందర్‌గౌడ్‌గారు అనడం చాలా విచారకరం,అభ్యంతరకరమని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో తెలుగుదేశం పార్టీ దాదాపు 1994 నుంచి 2004 వరకు పది సంవత్సరాల పాటు పరిపాలన చేసిన సందర్భంలో , 1994 లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోతూ సర్‌ప్లస్ బడ్జెటుతో తెలుగదేశం పార్టీకి అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది. దాదాపుగా రూ. 158 కోట్ల సర్‌ప్లస్‌ను మనం వారికి అప్పజెప్పడం జరిగింది. అయితే కేవలం పది సంవత్సరాలలో రూ. 21990 కోట్ల డెఫిసిట్ బడ్జెటును వారు మనకు తిరిగి అప్పజెప్పడం జరిగిందనే మాట మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రూ. 158 కోట్ల సర్‌ప్లస్ వుండే బడ్జెట్‌ను కేవలం పది సంవత్సరాలలో రూ. 21990 కోట్ల డెఫిసిట్ మైనస్ బడ్జెటుకి తీసుకొచ్చిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను. అలాంటి డెఫిసిట్ బడ్జెటును కేవలం రెండున్నర సంవత్సరాలలో రోశయ్యగారు ప్రవేశపెట్టిన మూడు బడ్జెట్లలో, ఎంత తక్కువగా ఈ బడ్జెటు డెఫిసిటును తీసుకరాగలిగామంటే, కేవలం రూ. 33 కోట్ల డెఫిసిటుతో ఈ సంవత్సరం బడ్జెటును గౌరవనీయులు రోశయ్యగారు ప్రవేశపెట్టడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను. దానికి వారిని అభినందించాల్సింది పోయి వారినేదో క్లర్క్ అనో, అకౌంటెంటనో అంటున్నారు, ఇంకా నయం గుమాస్తాకు బదులు చప్రాసీని చేస్తారేమో, అంత నీచంగా, శోచనీయంగా మాట్లాడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను . ఆర్థిక నిర్వహణ సక్రమంగా చేసి ఎక్కువ మైనస్ బడ్జెటును కేవలం రూ. 33 కోట్ల మైనస్ బడ్జెటుకు తీసుకురాగలిగారు రోశయ్యగారు. ఈరోజు ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశించినట్లుగా, వచ్చే సంవత్సరంలో మైనస్ బడ్జెటు పోయి పూర్తిగా సర్‌ప్లస్ బడ్జెటు ఈ రాష్ట్రంలో రాబోతోంది, అందుకు అభినందిస్తున్నామని చెప్పి ఉంటే చాలా చక్కగా ఉండేది . 12 పర్యాయాలు బడ్జెటు ప్రవేశపెట్టడం, రెండున్నర సంవత్సరాలలో ఆర్థిక నిర్వహణ సక్రమంగా చేసిన ఘనత రోశయ్యగారికే దక్కుతుంది. పోయిన సంవత్సరం రూ. 50వేల కోట్ల బడ్జెటును వారు ఈ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సంవత్సరం రూ. 75 వేల కోట్లకు పైబడి, అంటే దాదాపు గా రూ. 81వేల కోట్ల బడ్జెటును ఈరోజు వారు ప్రవేశపెట్టడం జరిగింది. రాబోయే సంవత్సరంలో లక్ష కోట్ల రూపాయల బడ్జెటును వారు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెడతారని మనసారా కోరుకుంటూ, ఆ రికార్డు కూడా వారికే దక్కాలని ఆశిస్తున్నాను. ఈరోజు కేవలం అంకెలు చెప్పుకోవడం కంటె గొప్ప విషయమేమంటే, మనం ఇంత పెద్ద స్థాయిలో బడ్జెటు పెంచుకుంటూ పోతున్నాం మరి ప్రజలపై ఏదైనా భారం వేశారంటే ఎక్కడా కూడా ఒక కొత్త ట్యాక్స్ లేదనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. 2003-04 లో ట్యాక్స్‌ల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 13 వేల కోట్లకు పైబడి ఉంటే, ఈరోజు ట్యాక్స్‌లు, ట్యాక్స్ వసూళ్లు ఏమాత్రం పెంచకుండా సక్రమమైన నిర్వహణ ద్వారా దాన్ని రూ. 31వేల కోట్లకు చేర్చడం జరిగింది. విద్యుత్ ఛార్జీలు గాని, మనం వినియోగించే వస్తువులు తదితర వాటిపై ఎక్కడా కూడా ట్యాక్స్‌లు వేయకుండా రూ. 13వేల కోట్ల

నుంచి ఈ మూడు సంవత్సరాలలో రూ. 31 వేల కోట్లకు మనం పెంచుకోవడం జరిగింది, ఈ విషయంలో తప్పకుండా ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వం డెఫిసిట్ బడ్జెటులో ఉన్నపుడు, వాళ్ళు ప్రతి దానికీ రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి వేస్ అండ్ మీన్స్ ద్వారానో, ఓవర్ డ్రాఫ్ట్ ద్వారానో డబ్బు వస్తేనే ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి ఉండేది. కాని దాదాపు ఈ మూడు సంవత్సరాలలో ఒక్క నయాపైసా కూడా వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ రూపంలో తీసుకోకుండా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దిన ఘనత ఈనాడు ప్రభుత్వానికి ఉందనే మాట సవినయంగా మనవి చేస్తున్నాని. అదే పోయిన ప్రభుత్వం దాదాపు రూ. 6వేల కోట్లు వేస్ అండ్ మీన్స్ పై తీసుకుని ప్రభుత్వాన్ని నడిపించడం జరిగింది. బడ్జెటులో ఉండే డెఫిసిట్‌ను బాగా తగ్గించుకోవడం వల్ల, ఈరోజు ద్రవ్య బాధ్యత – బడ్జెటు నిర్వహణ చట్టం, 2005 క్రింద లక్ష్యాలకు అనుగుణంగా ద్రవ్య లోటును నియంత్రించడం వలన కేంద్రం నుంచి మన రాష్ట్రానికి రూ. 2004-05, 2005-06 సంవత్సరాలలో నిర్ధేశిత లక్ష్యాలను సాధించడం వల్ల కేంద్రం నుంచి మొదటి సంవత్సరం రూ. 1078 కోట్ల వడ్డీ రాయితీ, రెండో సంవత్సరం రూ. 1143 కోట్ల రుణ మాఫీ సహాయం మనం పొందగలిగాం . అదే ఆర్థిక క్రమశిక్షణ 2008-09 వరకు కొనసాగిస్తే ఇంకా ఎక్కువగా మనం కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీలు పొందడానికి అవకాశం ఉంటుంది.

చంద్రబాబు నాయుడుగారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుంటే , వారి హయాంలో ప్రపంచబ్యాంకు నుంచి రూ. 42వేల కోట్ల అప్పులు తీసుకరావడం జరిగింది. ప్రపంచబ్యాంకు నుంచి అప్పులు తీసుకరావడం తప్పని నేను చెప్పడం లేదు. తీసుకొచ్చిన అప్పుల వల్ల రాష్ట్రంలో అసెట్స్ క్రియేషన్ జరిగితే, దాని వల్ల రాష్ట్రానికి లాభం చేకూరితే, దానివల్ల ఆదాయం పెరిగితే, ప్రజల కోరికలు తీరితే అది అందరికీ సంతోషమే . అలాగాకుండా తీసుకొచ్చిన రూ. 42వేల కోట్లలో సగానికి సగం రూ. 21999 కోట్లను డెఫిసిట్ బడ్జెటును కవర్ చేయడానికి వాళ్ళు వాడుకోవడం జరిగింది. 31.2.2004 నాటికి ఆస్తులు, అప్పుల దామాషా చూస్తే, 50 : 100 వున్నాయి. 1994 వరకున్న కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఆస్తులు, అప్పులకు సంబంధించి 101 : 100 రేషియో ఉంది. అటువంటిది ఈ పది సంవత్సరాలలో సగానికి సగం ఆస్తులు కరిగిపోయి దామాషా 50 : 100 వచ్చింది.

అదే ప్రకారంగా వాళ్ల ప్రభుత్వ ప్రాధాన్యతలను చూస్తే, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలను భ్రమలో ఉంచడానికి, వారికి మాయ చూపించడానికి ఒక విదేశీయుడైనటువంటి మెకెన్జీ తో విజన్-2020 అనే ఒక గొప్ప కలల పుస్తకాన్ని వ్రాయించారు. ఆ విజన్-2020 డాక్యుమెంటును 1995లో వ్రాయిస్తే, 2020 నాటికి ఆ 25 సంవత్సరాలలో వారికి ఉన్నటువంటి లక్ష్యాలను సాధించడానికి రూ. 30 లక్షల కోట్లు అవసరమవుతాయి, అటువంటి డాక్యుమెంటును వాళ్లు వ్రాయించడం జరిగింది. ఆ రూ. 30 లక్షల కోట్లను ఎక్కడ నుంచి తెస్తారు, ఎలా సాధ్యమవుతుందని అడుగుతున్నాను. 2020 వచ్చేసరికి ఈ ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ అయిపోతుందని, స్వర్ణాంధ్రప్రదేశ్ వెలిగిపోతుందనే భ్రమ కలిగించడానికే ప్రయత్నం చేశారే తప్ప మరొకటి కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆనాటి వారి ప్రాధాన్యతలలో వ్యవసాయానికి చోటు లేదు. భారతదేశం వ్యవసాయిక దేశం . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా వ్యవసాయిక రాష్ట్రమే . ఒకప్పుడు 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వు న్నారు, ఈనాడు 65 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. గ్రామీణ వ్యవస్థలో ని ప్రజలు నూటికి నూరు శాతం వ్యవసాయంపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆధారపడి బతుకుతున్నారు. అలాంటి వ్యవసాయానికి మీరు పూర్తిగా ప్రాధాన్యత తగ్గించి, వ్యవసాయానికి అవసరమైన సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం

చేసి, ఆ వ్యవసాయ వెన్నెముకను పూర్తిగా తుంచేయడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను. దానికి ఉదాహరణగా మనం ఒకసారి ఏడో పంచవర్ష ప్రణాళికను చూస్తే, ఏడో పంచవర్ష ప్రణాళిక 1985 నుంచి 1990 వరకు వుంది.

ను.12.10

1985-90వరకు ఏడవ పంచవర్షప్రణాళిక. ఆ కాలంలో భారతదేశం యొక్క గ్రోత్‌రేటు 6 శాతం మాత్రమే ఉంది. ఆంధ్రప్రదేశ్ యొక్క గ్రోత్ రేటు 7.45 శాతం ఉంది. భారతదేశం కంటే చాలా ఎక్కువ ఉంది. 8వ పంచవర్షప్రణాళిక 1992-97కాలంలో భారతదేశ పెరుగుదల రేటు 6.69 శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్ పెరుగుదల రేటు 5.41 శాతం ఉంది. 9వ పంచవర్షప్రణాళిక 1997-2002 కాలంలో భారతదేశ గ్రోత్‌రేటు 5.5 శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్ గ్రోత్‌రే టు 5.07 శాతం ఉంది. 10వ పంచవర్ష ప్రణాళిక 2002-2007కాలంలో పెరుగుదల రేటు భారతదేశం 7.5 శాతం ఉంటే మన రాష్ట్రానికి సంబంధించి 6.8 శాతం మాత్రమే ఉంది. 8,9,10 వ పంచవర్షప్రణాళికలలో పెరుగుదల రేటు భారతదేశం కంటే ఆంధ్రప్రదేశ్ పెరుగుదల రేటు చాలా తక్కువగా ఉంది. దీనికి ప్రధానం కారణం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్య చేయడమే కారణమని మనవి చేస్తున్నాను. వ్యవసాయిక రంగంలో మన గ్రోత్‌రేటు దాదాపు 4 శాతం నుండి 5 శాతం వరకు ఉంటే రాను రాను పడిపోయి 4, 3, 2.2 శాతం వరకు పడిపోయింది. ఈ పరిస్థితిని అధిగమించడానికి కొత్తగా 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తిరిగినిలబెట్టాలని , ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయానికి కావలసిన సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగా లక్ష కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఒక కోటి ఎకరాలను సాగులోకి తీసుకురావాలని ఈ ప్రభుత్వం చేయడం చాలా గొప్ప విషయం . ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల ఆర్థిక లోటు తగ్గటమే కాకుండా మనం రాష్ట్రంలో తలసరి ఆదాయం కూడా పెరగడం జరిగింది. 2005-6లో ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క తలసరి ఆదాయం చూస్తే రు.26211 కోట్లు ఉంది. ఇది మొత్తం సగటు రాష్ట్ర ఆదాయంకంటే అధికంగా ఉందని చెప్పడానికి చాలా గర్వపడుతున్నాను. ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్‌రేటు చూస్తే 1984 నుండి 94 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 2.41శాతం ఉండేది. 1994 నుండి 2004 మధ్యలో 1.1 శాతానికి పడిపోయింది. ఎంప్లాయ్‌మెంట్ రంగంలో, వ్యవసాయ రంగంలో, నీటిపారుదల రంగంలో విద్యుచ్ఛక్తి రంగంలో దేనిలో చూసిన పది సంవత్సరాల కాలం చీకటి కాలం అని భావించాలి.

7వ పంచవర్షప్రణాళికలో 4.49 శాతం జిడిపికి, జిఎస్‌డిపికి వ్యవసాయ కంట్రిబ్యూషన్ 4.49 శాతం ఉండేది. 8వ పంచవర్షప్రణాళికలో కేవలం 3.84 శాతానికి పడిపోయింది. 9వ పంచవర్షప్రణాళికలో 3.07 శాతానికి పడిపోయింది. 10వ పంచవర్షప్రణాళికలో 2.88 శాతం మాత్రమే వ్యవసాయం యొక్క కంట్రిబ్యూషన్, ఈ రాష్ట్ర జిఎస్‌డిపికి అది పడిపోయింది.

ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొన్ని రంగాలలో పెట్టుబడి పెడితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశ్యముతో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు, ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు భావించారు. గతంలోలాగే ఈ సంవత్సరం కూడా అందరం ఊహించినట్లుగా ఈ సంవత్సరం కేటాయింపులు రు.80,996కోట్లు బడ్జెట్ అయితే ప్రణాళికా వ్యయం రు.32,973.17 కోట్లు ప్రణాళికేతర వ్యయం రు.48 కోట్లుకు ఉంది. ఇంత పెద్దయెత్తున ప్లాన్ బడ్జెట్ ఏ రాష్ట్రంలో కూడా లేదు. ఈ ప్లాన్

బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే అత్యధిక భాగం నీటిపారుదల రంగానికి కేటాయించడం జరిగింది. 2007-8 సంవత్సరానికి రు.13.2 కోట్లు , పోయిన సంవత్సరం బడ్జెట్ కేటాయింపుతో పోలిస్తే 30 శాతం పెరిగింది. వ్యవసాయ రంగంలో ఈ సంవత్సరం కేటాయింపులు రు.2141 కోట్లు అంటే పోయిన సంవత్సరంతో పోలిస్తే 20శాతం పెరిగింది. గృహ నిర్మాణానికి సంబంధించి ఈ సంవత్సరం అత్యధికంగా రు.5443కోట్లు కేటాయిస్తే పోయిన సంవత్సరం కేవలం రు.1823కోట్లు మాత్రమే. అంటే 300 శాతం పెరిగింది. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని పదే పదే చెప్పడం జరిగింది. కాని సంక్షేమానికి సంబంధించి ఈ సంవత్సరం రు.4057 కోట్లు అయితే పోయిన సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే 25 శాతం పెరిగింది. ఎస్‌సి వెల్ఫేర్ క్రింద రు.1716 కోట్లు పోయిన సంవత్సరం కంటే 11 శాతం ఎక్కువ ఉంది. ఎస్‌సిలకి సంబంధించి రు.684 కోట్లు అంటే పోయిన సంవత్సరం కంటే 6 శాతం ఎక్కువగా ఉంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి రు.533 కోట్లు కేటాయిస్తే , పోయిన సంవత్సరం రు.390కోట్లు అంటే 37 శాతం అధికంగా కేటాయింపు చేయడం జరిగింది. మైనారిటీలకు పోయిన సంవత్సరం రు.69 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రు.123కోట్లు అంటే 72 శాతం పెంచడం జరిగింది. వుమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు పోయిన సంవత్సరం రు.581 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రు.1001కోట్లు అంటే 72శాతం పెంచడం జరిగింది. అదే విధంగా హెల్త్ పైన రు.2726కోట్లు ఈ సంవత్సరం కేటాయించారు. పోయిన సంవత్సరం కంటే 29 శాతం అధికంగా ఉంది. విద్యకు సంబంధించి ఈ సంవత్సరం కేటాయింపులు రు.7858కోట్లు అయితే పోయిన సంవత్సరం కంటే 16 శాతం పెరిగింది. స్కూల్ఎడ్యుకేషన్‌కు ప్రతి గ్రామంలో పదవ తరగతి వరకు ప్రతిఒక్కరూ చదువుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అందుకని ఈ సంవత్సరం రు.6181 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే పోయిన సంవత్సరం కంటే 17 శాతం ఎక్కువగా ఉంది.
మ . 12.20

హైయర్ ఎడ్యుకేషన్‌కు ఈ సంవత్సరం రు. 1445 కోట్లు కేటాయించగా గత సంవత్సరం కేటాయింపు కంటే యిది 16 శాతం ఎక్కువగా వుంది. టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ సంవత్సరం రు. 232 కోట్లు కేటాయించగా పోయిన సంవత్సరం కేటాయింపు కంటే యిది 14 శాతం ఎక్కువగా వుంది. అదే విధంగా గ్రామీణ వ్యవస్థలో రోడ్లకు ఎంతో ప్రాముఖ్యం వుంది. అటువంటి రోడ్ల నిర్మాణానికి, మరమ్మత్తులకు ఈ సంవత్సరం అత్యధికంగా రు. 1750 కోట్ల కేటాయింపు జరిగింది. అంతే కాకుండా ఈ రబీ సీజన్‌లో విద్యుత్ కొరత వల్ల రైతులు పంట నష్టపోతున్నారనే వుద్దేశంతో, మన రాష్ట్రంలో అయ్యే ఉత్పత్తి సరిపోవడం లేదనే వుద్దేశంతో ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్తును కొనడం కోసం రు. 1250 కోట్లు ఈసంవత్సరం కేటాయించడం జరిగింది. ఇది విద్యుత్ సబ్సిడీ రు. 1400 కోట్లకు అదనంగా కేటాయించడం జరిగిందనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రధాన రంగాలలోని కేటాయింపులను ఒకసారి విశ్లేషిస్తే ఈనాడు నీటిపారుదల రంగానికి రు. 13 వేల కోట్ల పైన కేటాయింపు జరిగింది. తెలుగుదేశం పార్టీ వారు ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాలు పరిపాలన చేసినప్పుడు నీటిపారుదలకు ఎంత కేటాయింపు చేశారో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. వారు 9 సంవత్సరాల పాలనలో కేవలం రు. 10 వేల కోట్లు మాత్రమే నీటిపారుదలకు ఖర్చు చేయడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను.

మనకు కృష్ణా, గోదావరి, పెన్న, మరెన్నో జీవనదులు వున్నాయి. గోదావరి నుండి 300 టియంసి, కృష్ణ నుండిం 1000 టియంసి నీరు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఈనాటి వరకు సాగుకు అనుకూలంగా వుండే భూమి 3 కోట్ల 89

లక్షల 71 వేల 784 ఎకరాలు కాగా  కేవలం 1 కోటి 28 లక్షల 81 వేల 461 ఎకరాల భూమికి మాత్రమే సాగునీటిని  మనం యివ్వగలిగాము.  ఈనాడు సముద్రంలోకి వృధాగా  పోతున్న 4000 టియంసి నీటిని మనం కాపాడుకోగలుగుతే  మిగిలిపోయిన ప్రాంతాలకు అదనంగా  1 కోటి 3 లక్షల 50 వేల 957  ఎకరాలకు నీరు యివ్వగలుగుతాము.  ఈనాడు ముఖ్యమంత్రి చాలా ధైర్యంతో ఆలోచించి 1 కోటి ఎకరాలకు నీరు యిచ్చే 46 పెద్ద  ప్రాజెక్టులు రాష్ట్రంలో మొదలుపెట్టిన విషయాన్ని  సవినయంగా మనవిచేస్తున్నాను.  పోయిన ఒక్క సంవత్సరం రు. 10 వేల కోట్లు  నీటి పారుదల రంగానికి కేటాయించాము.  తెలుగుదేశం ప్రభుత్వం గత 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో  రు. 10 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.  ఈ సంవత్సరం అత్యధికంగా రు. 13 వేల కోట్లు నీటి పారుదల ప్రాజెక్టులకు  కేటాయించడం జరిగిందనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను.  ఈనాడు ఈ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున మొదలుపెట్టినప్పుడు ఇదే నాయకులు ఇది యాంబిషస్ ప్రోగ్రామ్  అని, డబ్బు ఎక్కడి నుండి తెస్తారని అన్నారు.  ఈనాడు బడ్జెట్  కేటాయింపులు చేసి డబ్బు ఖర్చు చేస్తూ వుంటే , నీరు ఎక్కడ వుంది అని వారు అడుగుతున్నారు.  భగవంతుడు కరుణించి వర్షాలు పడుతూ వుంటే, డబ్బు, నీరు రెండూ వచ్చాయి.  అందువల్ల కొనసాగుతున్న ప్రాజెక్టులలో అవినీతి జరుగుతూ వుందనే మాట  ఎన్నో పర్యాయాలు చెబుతున్నారు.  ముఖ్యంగా జనార్దనరెడ్డి గారిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. మనం హచ్ యాడ్ చూస్తూ వుంటాము.   "Wherever you go our net work follows"  అని వస్తూ వుంటుంది.  ఒక పిల్లవాడు ముందుకు నడుస్తూ వుంటే వెనుకనే పెంపుడు కుక్క పోతూ వుంటుంది.  అదే విధంగా ఈ రోజు వారు ఏమి మాట్లాడినా నీటిపారుదల రంగంలో  కరప్షన్ వుందంటూ హచ్ అడ్వర్‌టైజ్‌మెంట్ మాదిరిగా  చెబుతున్నారు తెలుగుదేశం పార్టీ వారు.  జనార్దనరెడ్డి గారికి ఏమి అవినాభావ సంబంధం వుందో గాని  కల్వకుర్తి ఎత్తిపోతల వొదిలిపెట్టడం లేదు.  కట్ట పుస్తకాలు పట్టుకొని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిపోతూ వుంది, జరిగిపోతూ వుంది, జరిగిపోతూ వుంది అనే ఫోబియాతో  ఆయన వున్నారనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను.  వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలోని 8 లక్షల ఎకరాలకు సాగునీటిని యిచ్చే కార్యక్రమం ఈనాడు మేము చేస్తున్నాము.  మేము చిన్నప్పటి నుండి వింటున్న ప్రాజెక్ట్  ' భీమా ' ప్రాజెక్ట్, కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ యివన్నీ మొదలుపెట్టడం జరిగింది.

(' జనార్దనరెడ్డి గారి పేరు తెచ్చారు, నోటీస్ యిచ్చారా?' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ ')

ఈ ఒక్క సంవత్సరమే, ఈ ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాకు రు. 1500 కోట్లు కేటాయించడం జరిగింది. రాబోయే రోజుల్లో ఒక్క సంవత్సరంలో భీమా ప్రాజెక్టును పూర్తి చేసి 2 లక్షల ఎకరాలకు  నీరు యివ్వడం కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.  కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ మొదలైన ప్రాజెక్టులను  రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో  పూర్తి చేసి మహబూబ్‌నగర్ జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో దాదాపు 8 లక్షల ఎకరాల పైచిలుకు ఆయకట్టును  ఈనాడు సాగులోకి తీసుకువస్తూ వుంటే , ఆ జిల్లా వాసులు అంతకంటే ఎక్కువ ఏమీ కోరుకోవడం లేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

( టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, ఈరోజు ప్రాజెక్టుల పనులు జరుగుతూ వున్నాయి.  అనేక ప్రాజెక్టులకు శాంక్షన్స్ యిస్తున్నారు. ఈరోజు ఇపిసి విధానం ద్వారా ప్రభుత్వ ధనాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారనే మాట చెబుతున్నారు. అధ్యక్షా, చిన్న ఉదాహరణ చెబుతాను.

( ' కాంట్రాక్టర్స్‌కు దోచిపెడుతున్న మాట వాస్తవం' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )
చైర్మన్: నథింగ్ విల్ గో ఆన్ రికార్డ్. ప్లీజ్ సిట్ డౌన్.

డాక్టర్ జి. చిన్నారెడ్డి: 1979 – 80 సంవత్సరంలో ఈయొక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు స్వర్గీయ అంజయ్య గారు శంకుస్థాపన చేశారు.

( టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

ఆనాడు వుండే యస్‌యస్‌ఆర్ రేట్స్ ప్రకారం కేవలం రు. 76.40 కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్ట్ కొరకు అంచనా వేశారు. ఐదు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తి కావలసి వుంది.

( ఇంటరప్షన్స్ )

ఈనాడు 20 సంవత్సరాలు దాటిపోయి 2007 సంవత్సరంలోకి వచ్చినా యింకా పని మిగిలి వున్న విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. 1979–80 సంవత్సరంలో రు. 76.40 కోట్లు వుంటే ఈ ప్రాజెక్ట్ అంచనా 2005–06 సంవత్సరంలో వున్న యస్‌యస్‌ఆర్ రేట్స్ ప్రకారం రు. 1224 కోట్లకు పెరిగిందనే మాట మనవి చేస్తున్నాను. ఇది ఎవరి నిర్వాకం అని అడుగుతున్నాను. అదే యిపిసి పద్ధతిని చూడండి. ఒక ప్రాజెక్టుకు రు. 1400 కోట్లు ఎస్టిమేషన్ వేసి యిపిసి పద్ధతిలో బిడ్డర్స్‌ను పిలిచి పని అప్పచెప్పి , రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని, ఒక్క నయాపైస కూడా పెరగడానికి వీలులేదని అంటే , ఆ విధంగానే పనులు నడుస్తున్నాయి. జూరాల పని ఆనాడే చేసి వుంటే ఇపిసి పద్ధతిలో రు. 76.40 కోట్లతో రెండు సంవత్సరాల్లోబ వర్క్స్ కాకపోతే ఐదు సంవత్సరాల్లో పూర్తయ్యేవి. 20 సంవత్సరాలు అదనంగా తీసుకునే అవకాశం వుండేది కాదు. ఇపిసి విధానం కొత్త విధానం ఏమీ కాదు. మీరు అధికారంలో వున్నప్పుడే, మీ ప్రభుత్వాన్ని నడిపినప్పుడే మీరు మొదలుపెట్టిన విధానమే. దానికి మెరుగులు దిద్ది, లోపాలను సరిదిద్ది ఈ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను మొదలుపెట్టాము. మొదలుపెట్టడం గొప్ప కాదు. పూర్తి చేసి డబ్బు ఖర్చు చేయడం కూడా గొప్ప కాదు. ఖర్చు చేసే డబ్బు ద్వారా రైతులయొక్క ప్రతి ఎకరా భూమికి నీరు యివ్వాలనేది ఈ ప్రభుత్వ ప్రధాన ప్రయత్నం, ఆలోచన అని సవినయంగా మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఈరోజు జరుగుతున్న మంచి పనులకు మీరు సహకరించండి. మీరు నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా మీ ఆలోచనలను ప్రభుత్వానికి జోడించండి. అలా కాకుండా ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతే తమ వునికి పోతుందనే భావనతో తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలలో భయాందోళనలను సృష్టించడానికి ప్రయత్నం చేయవద్దని సవినయంగా మనవి చేస్తున్నాను.
మ. 12.30

ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాను చూస్తున్నాము. ఆర్‌డియస్ పెద్ద ప్రాజెక్ట్. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన రోజున ఆ ప్రాజెక్టు ప్రారంభించబడింది. అలాంటి ప్రాజెక్టుకు ఈనాడు కన్‌స్ట్రక్షన్ స్లూయిసెస్ వున్నాయి. తుంగభద్రలో నీరు వున్నా ఆ నీరు మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చే పరిస్థితి లేదు. రంధ్రాలను మూయించండి అని ఆనాడున్న ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆనాడు రైతులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ ముందుకుపోయి రంధ్రాలు మూయడానికి ప్రయత్నం చేస్తే , రాయలసీమ నాయకులు,

రాయలసీమ రైతులు, మహబూబ్‌నగర్ జిల్లా నాయకులను, రైతులను రాళ్లతో కొట్టి, వేట కొడవళ్లతో వేటాడినా ఆ ప్రభుత్వం రక్షించే పరిస్థితి లేదు. ఏ కోర్టు కూడా ' మీరు చేస్తున్నది తప్పు. రంధ్రాలు మూయించాలి' అని చెప్పిన పాపాన పోలేదు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కన్‌స్ట్రక్షన్ స్లూయిసెస్ గురించి రెండు జిల్లాల నాయకులకు చెప్పి మూయించడం జరిగిన విషయం మనవిచేస్తున్నాను. గత 50 సంవత్సరాలుగా నానుతున్న సమస్యకు ఈనాడు తెరదించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆర్‌డియస్ ప్రాజెక్టుకు రు. 72 కోట్లు కేటాయించి ఈ ప్రాజెక్టును అధునికీకరించే ప్రయత్నం ఈఁబ ప్రభుత్వం చేస్తున్నది.

కొల్లేరు విషయం మాకన్నా తమకు బాగా తెలుసు. కొల్లేరులో ఎంత కాలంగా ఆక్రమణలు చోటుచేసుకున్నాయనేది ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కొల్లేరు ప్రక్షాళన కార్యక్రమం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకుంటే, రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా లేకుంటే జరిగి వుండేదా? ఈనాడు స్వంత పార్టీ ఎంఎల్‌ఏలు ఎదురు నిలబడినా ' యిది వీలు కాదు. మనం ప్రకృతిని పరిరక్షించుకోవాలి. అందుకోసం కొల్లేరు ప్రక్షాళన జరగాలి. ఎవరు యిందువల్ల నష్టపోయినా ప్రభుత్వానికి బాధ్యత లేదు' అని కొల్లేరు ప్రక్షాళన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే. నేడు జరుగుతున్న జలయజ్ఞం కార్యక్రమాన్ని పూర్తిగా సమర్థించవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. కేవలం యిది ధన యజ్ఞం అని తప్పుడు ఆరోపణలు చేయడానికి ప్రయత్నించవద్దని టసవినయంగా మనవి చేస్తున్నాను. అదే ప్రకారం ప్రకృతిలో వస్తున్న మార్పులు గమనించి, వనరుల వినియోగం సమర్థవంతంగా వుండే విధంగా ప్రణాళికాబద్ధంగా చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. వర్షపు నీరు, వరద నీరు సకాలంలో నిల్వ చేసుకునే విధంగా జలాశయాలు, సాగునీటి వనరులు నిర్మించడంలో వారు ఘోరంగా విఫలం అయినారు. వాటిని ప్రారంభించడానికి ఆనాడు వారు ఆసక్తిని కనబరచలేదు. ఫలితంగా వరద నీరు ప్రిజర్వ్ చేయకుండా సముద్రం పాలు చేశారు. కరువు నెలకొని వున్న వెనుకబడిన ప్రాంతాలకు త్రాగునీరు, సాగునీరు యివ్వలేని దుస్థితి ఆనాడు ఏర్పడింది. కరువు ప్రాంతాలను రక్షించే శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆనాటి ముఖ్యమంత్రి తలపుకు రాలేదు. ఆయన అధికారంలో వున్నప్పుడు ప్రతి ఏడు కరువు వస్తూ వున్నా దాన్ని ఎదుర్కొనే శాశ్వత చ ర్యలను ఏమాత్రం తీసుకోని విషయం సవినయంగా మనవిచేస్తున్నాను. 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు వుంటే , ఆ కాలంలో కనీసం ఒక్క భారీ ప్రాజెక్ట్ కూడా చేపట్టిన పాపాన వారు పోలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. వారు చేపట్టిన కొన్ని పథకాలు కూడా నాసిరకంగా వుండడం వల్ల ఈనాడు అనేక కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేయవలసిన అదనపు బాధ్యత ఈ ప్రభుత్వం పైన పడింది. కండలేరు, వెలుగోడు, చిత్రావతి, మద్దిలేరు, యోగి వేమన, అలగనూరు, తెలుగుగంగ, యస్‌ఆర్ వన్ అండ్ టు జలాశయాలు ఏ విధంగా కట్టారో , ఏ విధంగా నిర్వహించారో ప్రత్యేకంగా ఈనాడు చెప్పవలసిన అవసరం లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆనాడు సాగునీటి పథకాలు, నిర్మాణం పనులు నిర్లక్ష్యం చేయడమే కాకుండా కావలసిన కేంద్ర అనుమతులు కూడా సంపాదించకుండా పూర్తిగా విస్మరించారు. ఈనాడు ప్రభుత్వం ఆయా పనులు చేపట్టడమే కాకుండా సకాలంలో అనుమతులను సాధిస్తోంది. 1994 నుండి 2004 వరకు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో వారు 17 అనుమతులు మాత్రమే తీసుకురావడం జరిగింది. తదుపరి అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల కాలంలో 79 అనుమతులను సాధించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇందులో ప్రధానంగా పర్యావరణం, అటవీ అనుమతులు 22, పోలవరం, పులిచింతల పథకాలకు పర్యావరణం అనుమతి ప్రభుత్వం సాధించిన విషయం సవినయంగా మనవిచేస్తున్నాను. సత్వర సాగునీటి ప్రయోజన పథకం క్రింద అత్యధిక గ్రాంట్‌తోబాటు రుణం మన రాష్ట్రానికి లభించింది. ఏటా కనీసం రు. 8 వేల కోట్ల రుణం సాధించడానికి ఈ

ప్రభుత్వం పూనుకుంది. 2005-06 సంవత్సరంలో రు. 1030.05 కోట్లు రుణం మంజూరైంది. 1996- 97 నుండి 2003 - 04 వరకు అప్పటి ప్రభుత్వం రు. 870 కోట్లు మాత్రమే సాధించగలిగింది. అంటే ఏటా రు. 87 కోట్లు మాత్రమే ఆనాడు ఎఐబిపి క్రింద ఆ ప్రభుత్వానికి లభించింది. 2006-07 ఆర్థిక సంవత్సరంలో రు. 1038 కోట్లు లభించింది. రు. 4000 కోట్ల సహాయం కేంద్రం నుండి పొందాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రధానమంత్రి ఆర్థిక ప్యాకేజ్ క్రింద 25 ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అతి త్వరలో సాధించబోతున్నాము. రాష్ట్రానికి ప్రధానంగా అవసరమైన సాగునీటి కార్యక్రమం, జలయజ్ఞం కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల కాలంలో ఫలితం చూస్తాము. ' భారత్ నిర్మాణ్' కార్యక్రమం క్రింద దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఎకరాల భూమికి సాగునీటిని అందించాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూ వుంటే, మన ఒక్క రాష్ట్రమే కోటి ఎకరాల భూమికి సాగునీటిని అందించే ప్రయత్నం చేస్తోంది. ఈనాడు యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ గారు, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు, రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు , ఎవరు వచ్చినా ముఖ్యమంత్రితో ' మీ ప్రాజెక్టులు ఎట్లా జరుగుతున్నాయి? ఎన్ని ఎకరాలకు నీరు లభించబోతున్నది? మీ ప్రాజెక్టుల నిర్వహణ గొప్పగా వుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శవంతంగా వుండాలి' అని చెబుతూ వచ్చారు. దాన్ని వీరు ఓర్చుకునే పరిస్థితిలో లేరు. ఢిల్లీకి కప్పం కడుతున్నారు కాబట్టి మీ నాయకులను పొగుడుతున్నారు అని వారు దిగజారి మాట్లాడుతున్నారు. ఢిల్లీకి కప్పం అంటున్నారు. ఢిల్లీ ఏమయినా బోసి పోయిందా? ఢిల్లీలో వుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. దేశం లోని 30 రాష్ట్రాలకు గాను సగం రాష్ట్రాలను కాంగ్రెస్ పార్టీ పాలించడం లేదా? ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండి ఢిల్లీ వారికి కప్పం కడుతున్నందున వారు యిక్కడికి వచ్చినప్పుడు వీరిని పొగుడుతున్నారా? మంచి పని చేసినప్పుడు మెచ్చుకోవాలని కోరుతున్నాను. మీరు మంత్రులుగా వున్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కప్పం కట్టే వారా? ఆ అలవాటును మీరు మర్చిపోలేదా? మీ ముఖ్యమంత్రికి మీరు కప్పం కడితేనే బాగా పనిచేస్తున్నట్లుగా చెప్పేవారా? వారికి మనసులో తప్పుడు ఆలోచనలు ఎందుకు వస్తున్నాయో నాకు తెలియదు. భారతదేశాన్ని పరిపాలిస్తూ వుంది కాంగ్రెస్ పార్టీ. సోనియా గాంధీ గారు కానీయండి, ప్రధానమంత్రి గారు కానీయండి, ఎవరు మన రాష్ట్రానికి వచ్చినా మంచి జరుగుతూ వుంటే మంచి జరుగుతోందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని వారంటే, డప్పు కొడుతున్నారని, పొగుడుతున్నారని దిగజారుడు మాటలను వారు మాట్లాడుతున్నారు. వారి పద్ధతిని మార్చుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. అదే విధంగా వారి మైండ్ సెట్‌ను కూడా మార్చుకోమనండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మన దేశంలో, మన రాష్ట్రంలో ప్రధానమైనది వ్యవసాయ రంగం . గతంలో వారు వ్యవసాయమే శుద్ధ దండగ అన్నారు. ఆనాడు ప్రభుత్వంలో అత్యున్నత స్థానంలో వున్న నాయకుడు వ్యవసాయం శుద్ధ దండగ అంటే ఆ శాఖను ఎవరు పట్టించుకుంటారు? చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండగా వ్యవసాయ కేటాయింపులు, ప్రణాళికా పెట్టుబడులు తగ్గించడమే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభానికి గురి కావడానికి కారణమని చెప్పవచ్చు . 1980 ప్రాంతంలో వ్యవసాయ పెట్టుబడులు సరాసరిన 6 శాతం చొప్పున పెరుగుతే , చంద్రబాబు నాయుడు అధికారంలో వున్న కాలంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఆయొక్క పెరుగుదల 1.5 శాతానికి పరిమితమైందని మనవి చేస్తున్నాను. వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి రేటు యిరవైవ దశకంలో 3.5 శాతం వుండేది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా వారి నిర్ణయాల వల్ల అది కేవలం 2.3 శాతానికి పడి పోయిందనే విషయం మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

ఆనాడు వ్యవసాయాభివృద్ధికి కావలసిన సాగునీటి వనరులు అత్యంత ముఖ్యమైనవి. వారు ముఖ్యమంత్రిగా ఆ నాడు ఆ రంగాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికే కాదు, దేశ ప్రజలందరికీ తెలుసని సవినయంగా మనవి చేస్తున్నాను.

మ.12-40

అదే విధంగా సాగునీటి సౌకర్యాల నిర్వహణ, కల్పన దిగజారిపోవడంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధిచేసిన ఆయకట్టుకు కూడా సక్రమంగా తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో నీరు అందించలేకపోవడంవల్ల సాగు విస్తీర్ణం పడిపోయింది. వారి పాలనలో వ్యవసాయోత్పత్తి, వ్యవసాయ ఉత్పాదకత తిరోగమనం పాలైందని సవినయంగా మనవి చేస్తున్నాను. వ్యవసాయ రంగానికి వ్యవస్థాగత పరపతి సౌకర్యం ఎంతో కీలకమైనది. రైతుల అవసరాలమేరకు వారికి రుణసౌకర్యం మెరుగుపరచవలసింది పోయి ప్రతి ఏటా గత ప్రభుత్వం దానిని తగ్గించివేశారని మనవి చేస్తున్నాను. వేగిరంచేసిన ఆర్థిక సంస్కరణలు వ్యవసాయ రంగాన్ని కృంగదీశాయి. రైతులను సంక్షోభంలోకి నెట్టి ఆత్మహత్యలవైపు వారిని నెట్టడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

2004లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్నం పెట్టే రైతు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న ఉద్దేశ్యంతో రైతుల ఆత్మహత్యలు ఆపడానికి నేటి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొనడం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

ఈనాడు ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్లనే ఈ రోజు ముఖ్యంగా 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి ఈనాటివరకు మీరు చూస్తే ఎప్పుడూ లేనంత అధికాహారోత్పత్తి 2005-06లో సాధించడం జరిగింది. 169.50 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేయడం జరిగింది . దానికన్నా రెండవ బెస్ట్ 2000-01 సంవత్సరంలో 160.27 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తిచేయడం జరిగింది. ఈ సంవత్సరం అనగా 2006-07లో ఉత్పత్తి గత సంవత్సరంకంటె కొంత తగ్గింది, దానిని నేను కాదనడంలేదు. దానికి ప్రధాన కారణం పదమూడు జిల్లాలో వరదలు వచ్చాయి, తొమ్మిది జిల్లాల్లో కరవు వచ్చింది. మన రాష్ట్రంలోని ఇరవై మూడు జిల్లాల్లో హైదరాబాదు మినహా మిగిలిన 22 జిల్లాల్లో వరదలు, కరవు వల్ల పంట నష్టం అయిందనే మాట ఎవరూ కాదనడంలేదు. పంట నష్టం జరగడంవలననే ఉత్పత్తి కొంచెం తగ్గిందని తెలియజేస్తున్నా ను. అందుకని మనం కరవు నివారించాలన్నా, వరదలు నివారించాలన్నా శాశ్వత పరిష్కారం ప్రాజెక్టులు కట్టడం తప్ప మరొకటి కాదని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. ప్రాజెక్టులు కట్టడంవలన వరదలను నివారించవచ్చు, నీటిని నిల్వ చేసుకోవచ్చు. ఈ నీటిని కరవుబారిన పడుతున్న జిల్లాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంటుంది. అందుకని ప్రభుత్వం చాలా పెద్దఎత్తున జలయజ్ఞం చేపట్టింది.

(అంతరాయం)

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యం చాలా పెద్దఎత్తున పెంచడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోయేనాటికి రాష్ట్రంలో ఖరీఫ్, రబీ రెండింటికీ కలిపి ఏడు వేల కోట్ల రూపాయల రుణ సౌకర్యం మాత్రమే రైతులకు దొరిలేది. కానీ మన దగ్గరున్న అంచనాల ప్రకారం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి చిన్న, సన్నకారు రైతులందరికీ మనం రుణాలు ఇవ్వాలంటే ముప్పై వేల కోట్ల రూపాయలు రుణంకోసం కేటాయించవలసిన అవసరముంది. ముప్పై వేల కోట్ల రూపాయలు రుణాలకోసం కేటాయించవలసి ఉన్నా వారు అధికారంలో ఉన్న కాలంలో ఏనాడూ ఏడువేల కోట్ల రూపాయలకు మించి కేటాయించలేదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సర కాలంలో రుణాలకోసం రెండింతలు కేటాయింపులు పెంచుకుని పద్నాలుగు వేల కోట్లకు పెంచడం జరిగింది. గత సంవత్సరం, ఈ సంవత్సరం చూసుకుంటే దాదాపు ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు రైతులకు రుణంగా కల్పించాలని ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నం చేస్తున్నది.

గతంలో అప్పులపైన పద్దెనిమిది శాతం చొప్పున ఉన్న వడ్డీ రేట్లను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులపై ఉన్న ప్రేమతో దానిని 12 శాతానికి తగ్గించడం జరిగింది. దాని తరువాత కేంద్ర ప్రభుత్వం 5 శాతం తగ్గించిన తరువాత 7 శాతానికి, 5 శాతానికి మనం రుణ సౌకర్యం కల్పిస్తున్నాం . మన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ రఘువీరారెడ్డిగారు కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ముందు కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ శరద్ పవార్‌గారికి రాబోయే కేంద్ర బడ్జెట్‌లో రైతులకు మూడు శాతం వడ్డీ రేటుకే రుణాలు రైతులకిచ్చే విధంగా ప్రయత్నం చేయాలని లేఖ రాయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి ఆలోచన కూడా మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తున్నట్లుగా రాష్ట్రంలోని రైతాంగానికి అదే విధంగా అనగా పావలా వడ్డీకే ముప్పై వేల కోట్ల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

అదే విధంగా వ్యవసాయానికి కావలసినటువంటి ముఖ్యంగా వ్యవసాయ విస్తరణాధికారుల విషయంలో గత ప్రభుత్వం ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో నేను చెప్పవలసిన అవసరంలేదు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక పర్యాయాలు గొంతు చించుకొని రాష్ట్రంలో ఉన్న రెండు వేల వ్యవసాయ అధికారులు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దాదాపు మూడు వేల నుంచి నాలుగు వేల మంది విస్తరణాధికారుల పోస్టులు భర్తీ చేయమని కోరాం గానీ అప్పటి ప్రభుత్వం మా మాట విన్న పాపాన పోలేదు. కేవలం ఎన్నికలు దగ్గర పడుతున్నాయని వ్యవసాయానికి ఏమాత్రం సంబంధంలేని పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన వారిని వారి పార్టీకి కావలసిన వారిని గ్రామీణ స్థాయిలో విస్తరణాధికారులుగా పెట్టడం జరిగింది. అలాంటి వారితో ఏమి ఉపయోగం ఉంటుంది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖాళీగా ఉన్న అగ్రికల్చరల్ ఆఫీసర్ పోస్టులు గానీ, వ్యవసాయ విస్తరణాధిరుల పోస్టులు గానీ చాలావరకు భర్తీచేయడం జరిగింది. ఇంకేమైనా పోస్టులు మిగిలినట్లయితే వాటిని కూడా వీలైనంత తొందరగా భర్తీ చేస్తామంటున్నారు. కేవలం ఐదారు గ్రామాలకు ఒక విస్తరణాధికారి, మండలానికి వ్యవసాయాధికారి ఉంటే సరిపోదనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి ఒక ఆదర్శ రైతును ఒకరిని కాకపోతే ఇద్దరిని లేదా ముగ్గురిని ఎంపికచేసి వ్యవసాయ విశ్వవిద్యాలయంద్వారా వారికి శిక్షణనిప్పించి వారి ద్వారా అధునాతన టెక్నాలజీని lab to land అందించాలనే గొప్ప ప్రయత్నాన్ని ప్రభుత్వం చేయబోతున్నది. అందుకని ఈ విషయంలో మీద్వారా ప్రభుత్వానికి నా మనవి ఏమంటే వ్యవసాయానికి సంబంధించి ఒక్కో గ్రామంలో ఒక్కో రైతును ఎంపిక చేసి వారిద్వారా అధునాతన టెక్నాలజీ రైతులకివ్వాలని ఏ విధమైన ప్రయత్నం చేస్తున్నారో

ఇది చాలా చక్కటి నిర్ణయం . కేవలం వ్యవసాయమే కాకుండా పశువైద్యశాలలో కూడా పశువైద్యులు తక్కువగా ఉన్నందువల్ల పశుపోషణ సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉన్నందువలన వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వెటర్నరీ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసుకొనడం జరిగింది. అయినా ఆ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులై వస్తున్నవారి సంఖ్య చాలా తక్కువగా ఉంది కాబట్టి ఖాళీలను కూడా భర్తీ చేయలేకపోతున్నారు. అందుకని వ్యవసాయ విస్తరణాధికారిగా గ్రామంలో ఉన్న ప్రోగ్రెసివ్ రైతును ఎంచుకొని శిక్షణనిచ్చి గ్రామంలో సేవలందించమని ఆదేశాలిస్తున్నారు. అదే విధంగా పశుపోషణ విషయంలో కూడా శ్రద్ధ వహిస్తున్నటువంటి వ్యక్తిని ఎంపికచేసుకొని పశువులకు వచ్చే రోగాల విషయంలో బేసిక్ నాలెడ్జి విషయంలోగానీ, ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్గానీ, క్యాటిల్ రేరింగ్కు కావలసిన శిక్షణ ఇప్పించి గ్రామంలో ఒక వ్యక్తిని పెట్టగలిగితే పశుపోషణ కూడా పెంచుకోగలుగుతాము. దానితోబాటు కోళ్ల పెంపకం కూడా పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. షీప్ రేరింగ్ పెంచుకోవలసిన అవసరముంది. అదే మాదిరిగా వ్యవసాయం, పశుపోషణే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న రోగాలు వస్తుంటాయి. జలుబు, జ్వరంలాంటి చిన్న చిన్న అనారోగ్యాలకు గురౌతున్న గ్రామాలలోని పేదలు, కూలి నాలీ చేసుకునేవారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావాలంటే వారికి సాధ్యమయ్యే పనికాదు. అందుకని ఈ ఆరోగ్య ఉప కేంద్రాలు ఐదారు గ్రామాలకు ఒకటి చొప్పున ఉంటున్నందున అలాంటి ఉపకేంద్రాలలో వ్యవసాయం, పశుపోషణలాంటి విషయాలలో ఒక వ్యక్తిని ఎలా పెట్టాలనుకుంటున్నామో, అలాగే చిన్న చిన్న రోగాలు వచ్చినప్పుడు వారిని చూసి, మందులిచ్చే విధంగా గ్రామంలో ఒకరికి తర్ఫీదు ఇస్తే బాగుంటుందని నా వ్యక్తిగత ఆలోచన. అదే విధంగా మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని మనం పూర్తిగా ఆ గ్రామాల్లో అందించడానికి అవకాశముంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా నీటి సంఘాలున్నాయి. గ్రామాలలో కావలికారులు ఉన్నారు. వారిని మనం నీటికారులు అని కూడా మనం అంటాం.

మ. 12.50

వాళ్లకు కావలసిన సూచనలు కూడా నీటిపారుదల శాఖ ద్వారా ఇవ్వగలిగితే, నీటి నిర్వహణ పైన కూడా గ్రామాలలో రైతులకు అవగాహన కలిగించేవాళ్లమవుతామని నేను మనవిచేస్తున్నాను. మంచినీటి వ్యవస్థని గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్నా, చిన్న చిన్న మైనర్ లీకేజెస్, బోరింగ్ చెడిపోవడం, మోటర్ కాలిపోవడం ఇవన్నీ ఉంటాయి. వీటిని చూడడానికి గ్రామంలో ఒక వ్యక్తిని నియమిస్తే, ఎవరో మండలం నుండి వస్తాడు చేస్తాడు అనే బాధ ఉండదు. విద్యుత్కి సంబంధించి, ఫ్యూజ్ పోయినా, లైన్ కట్ అయినా అలాంటి వాటిని చూడడానికి లైన్మ్యాన్ ఉంటాడు. అయిదారు గ్రామాలకు ఒకడుంటాడు. మన ఇంట్లో ఫ్యూజ్ పోయినా, బల్బు పోయినా విద్యుత్‌చక్తి చూడడానికి ప్రతి ఊరులో ఒకరుంటే బాగుంటుంది. అలాంటి వ్యక్తిని మనం ఎంపికచేసుకొని వ్యవసాయంలో ఏ మాదిరిగా ఏ విధంగా ఇస్తున్నామో, అదే విధంగా ఆ రంగంలో ఉన్న వ్యక్తికి ఇస్తే గ్రామంలో కరెంట్ సమస్య వచ్చినప్పుడు గ్రామంలోనే ఉంటాడనే మాట మనవిచేస్తున్నాను. మంచినీటి వ్యవస్థలో, సాగునీటి వ్యవస్థలో, కరెంట్ వ్యవస్థలో గ్రామ ప్రాంతాలలో ఏర్పాటు చెయ్యగలిగితే, గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసిన వారమవుతాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెటర్నరీ విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. తప్పకుండా సీట్లు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు అగ్రికల్చర్ పాలిటెక్నిక్స్ ప్రతి జిల్లాలలో పెట్టాము. వెటర్నరీ పాలిటెక్నిక్స్ కూడా మనం ప్రతి జిల్లాలో పెట్టడానికి ప్రయత్నం చేస్తే ఎక్కువ మంది డిప్లమా హోల్డర్స్‌ను ప్రొడ్యూస్ చేసిన వారమవుతాము. తద్వారా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి అనుబంధంగా ఈ పశు పోషణ గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, గతంలో కరవు ఉన్నప్పుడు ఆనాడు పనికి ఆహార పథకం పేరుతో కేంద్రం పెద్ద ఎత్తున డబ్బు ఇస్తే, అనేక కార్యక్రమాలను మనం చేపట్టాము. ఈనాడు దేశ వ్యాప్తంగా రెండు వందల జిల్లాలు కరవు బారిన పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలలో వర్షపాతం తక్కువగా ఉందని, జాతీయ ఉపాధి హామి చట్టం పేరుతో ఒకొక్క జిల్లాకు కనీసం వంద కోట్ల రూపాయలు కేటాయించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ ప్రకారంగా చేపట్టిన ఈ పనులు చాలా బాగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ ఉపాధి హామి పనులు ఏ రకంగా జరుగుతున్నాయో అది అందరూ ఆదర్శంగా తీసుకోవాలి, ఈ మాదరిగా చెయ్యాలని ప్రతి ఒక్కరూ చెప్పుకోవడం జరుగుతుంది. గతంలో పనికి ఆహార పథకం క్రింద బియ్యం వస్తే ఏమి జరిగింది అధ్యక్షా? ఆ రోజు దాదాపుగా ఉపాధి హామి పథకం అమలులో దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శమని జాతీయ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ప్రశంసించడం హర్షనీయం. జాతీయ ఉపాధి హామి పథకం క్రింద 13 జిల్లాలలో 650 మండలాలలో 13,251 గ్రామ పంచాయతీలలో 48 వేల 555 నివాస ప్రాంతాలలో 48 లక్షల 40 వేల 719 జాబ్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. 1555.92 కోట్ల రూపాయల విలువ చేసి 2 లక్షల 47 వేల 981 మందికి పనులకు పరిపాలనా మంజూరు ఇవ్వడం జరిగింది. 27 లక్షల పోస్టాఫీసు అకౌంట్స్ ద్వారా 380 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు వేతన రూపంలో ఇవ్వడం జరిగింది. పని దినాలను కల్పించడం జరిగింది. ప్రతి లబ్ధిదారునికి భారత ప్రభుత్వం 80 రూపాయలు కనీస వేతనంగా ఇస్తే, ఈనాడు 84.95 రూపాయలు కనీస వేతనంగా ప్రతి ఒక్కరికీ ఈనాడు దొరుకుతుంది.

అధ్యక్షా, గతంలో పనికి ఆహార పథకం క్రింద 3600 కోట్ల రూపాయల విలువైన బియ్యం వస్తే ఈ రాష్ట్రంలో ఏమి జరిగిందో నేను కొత్తగా ఈ సభకు చెప్పవలసిన అవసరం లేదు. అధ్యక్షా, తమరికి బాగా తెలుసు. లండన్ సంస్థ అయినటువంటి ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ ఇన్స్‌టిట్యూట్ వాళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి పనికి ఆహార పథకం మీద అధ్యయనం చేసి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, దీంట్లో 1/3 మా పార్టీ నాయకులు, కార్యకర్తలు తిన్నా ఏమి ఫరవాలేదు అనే మాట చెప్పారంటే, ఈ రాష్ట్ర ప్రజలపైన, బీద ప్రజలపైన ఎంత ప్రేమ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అందుకని చాలా పెద్ద ఎత్తున గతంలో దుర్వినియోగం జరిగింది. ఇప్పుడు ఆ విధంగా జరగకూడదని చాలా పారదర్శకంగా బ్యాంకులలో అకౌంట్స్ ఓపెన్ చేసి, పోస్టాఫీసులలో అకౌంట్ ఓపెన్ చేసి ఈ జాతీయ ఉపాధి హామి చట్టాన్ని చేపట్టడం జరుగుతుంది. అధ్యక్షా, ఆనాడు రెవెన్యూ మంత్రిగా అశోక్ గజపతి రాజు గారు ఉన్నారు. నేను ఈ పక్కన ప్రతిపక్షంలో కూర్చున్నాను. వారు ఈ పక్క కూర్చొని 20 శాతం నిధులు దుర్వినియోగమయ్యాయనే మాట చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ఆరోజు దుర్వినియోగం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఆనాడు కార్యకర్తలకు, నాయకులకు, ఎం.ఎల్.ఏలకు తినడానికి అవకాశం ఇచ్చారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వంలో, వాళ్లు ఈ మాదిరిగా సంపాదించుకున్నారు, మాకు ఏమి దొరకడం లేదు అనే మాట వినిపిస్తుంది. రాజకీయాలనేవి ఒక యజ్ఞం, ఒక పవిత్ర కార్యక్రమం. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రామారావు గారి లాంటి మహానాయకుడిని గద్దె దింపి, వారు ఆ గద్దె పైన ఎక్కిన తరువాత, తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి కార్యకర్తలకు, నాయకులకు తినడానికి ఆస్కారం ఇచ్చారు. ఆనాడు అవినీతికి అంతులేకుండా పోయింది. ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం ఉన్నప్పుడు గాంధి గారు, నెహ్రూ గారు, వల్లభాయ్ పటేల్ గారు బ్రిటీష్ ప్రభుత్వంతో ఉంటే, మనకు స్వాతంత్ర్యం వచ్చేది కాదు. వాళ్లు త్యాగం చేశారు కాబట్టి

మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి, పారదర్శకంగా, నీతివంతమైన పరిపాలన ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాయి. ఒక సిద్ధాంతానికి కట్టుబడి బీద ప్రజల కొరకు పాటు పడండి అనే ఉద్దేశ్యంతో ఈ పార్టీ, ఈ ప్రభుత్వం కార్యకర్తలకు చెబుతుంది. అనేక పర్యాయాలు వాళ్లు కూడా ఒప్పుకోవడం జరిగింది. పరిశ్రమల పైన ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున దృష్టిపెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈనాడు వ్యవసాయం ప్రైమరీ రంగం అయితే, పరిశ్రమలు సెకండరీ రంగం. దాని తరువాత సేవలు. ప్రైమరీ రంగం అభివృద్ధి చెందకుండా రెండవ రంగానికి వచ్చే అవకాశం లేదు. రాజశేఖర రెడ్డి గారు వ్యవసాయానికి, సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంటే, పరిశ్రమలను పూర్తి మర్చిపోతున్నారనే భావన కల్పించారు వాళ్లు. పారిశ్రామికంగా దేశంలోనే పెట్టుబడులను అత్యధికంగా ఆకర్షించుకున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొందిందనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను.

మ.1.00

అధ్యక్షా, ఈరోజు నెల్లూరులో పది స్పిన్నింగ్ మిల్లుల్ని ఏర్పాటు చేయడానికి సౌత్ ఇండియా అసోసియేషన్ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. గుంటూరు జిల్లాలో పెద్ద సంఖ్యలో కొత్తగా స్పిన్నింగు మిల్లులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎన్నో విధాలుగా సహకరిస్తోంది. తడ వద్ద గల అపాచీ ఫ్యాక్టరీ ఇప్పటికే తన ఉత్పత్తిని ప్రారంభించి, ప్రముఖ ఆడిదాస్ షూ లను రోజుకి లక్ష తయారుచేస్తోంది. శ్రీలంక జాయింట్ వెంచర్ అయిన బ్రాండీక్స్ ఇప్పటికే విశాఖపట్నంలో తమ కార్యకలాపాలు మొదలుపెట్టడం జరిగింది. దేశంలోనే ప్రముఖ అపరెల్ ఎగుమతిదార్లు రంగారెడ్డి జిల్లాలో తమ కార్యకలాపాల్ని పెద్ద ఎత్తున ఈ రోజున ప్రారంభించడం జరిగింది. అదే ప్రకారంగా, ఈనాడు విశాఖ స్టీల్ ప్లాంటు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరుపుకుంటోంది. అలాంటి విశాఖ స్టీల్ ప్లాంటును విస్తరించడానికి గాను కేంద్ర ప్రభుత్వం రూ. 9 వేల కోట్లను మన రాష్ట్రంలో ఇన్వెస్ట్ చేయబోతున్నది. అదే ప్రకారంగా, విశాఖలో హెచ్‌పిసిఎల్ విస్తరణ కార్యక్రమాలు గొప్పఎత్తున జరుగుతున్నాయి. మెదక్‌లోని ఎం.ఎల్.ఆర్. అనే మోటార్స్ కంపెనీ రేపు ఏప్రియల్, 2007 కల్లా తమ ఉత్పత్తిని కూడా మొదలు పెట్టబోతున్నదనే మాట కూడా మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. అదే ప్రకారంగా, కాకినాడలో ఒఎన్‌జిసి ఫ్యాక్టరీ రాకపోతే, పోయింది,పోయింది అని ప్రచారం చేశారు. అయితే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని కేంద్రంతో మాట్లాడి ఒక్కపుడు కేవలం 11 వేల కోట్ల సామర్థ్యం ఉన్న ఆయిల్ రిఫైనరీ ఈనాడు తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 22 వేల కోట్లకు పెంచి, ఆయిల్ రిఫైనరీని కాకినాడలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం చాల గొప్ప విషయం. అదే ప్రకారంగా, కాకినాడలో రూ. 750 కోట్ల పెట్టుబడితో బయో డీజిల్ యూనిట్ అతి తొందరలోనే ఏర్పాటు కాబోతున్నదనే మాటను సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇక ఐ.టి. రంగాన్ని చూసుకుంటే, ప్రపంచంలో, ముఖ్యంగా భారతదేశంలో ఐ.టి. రంగం అంటే చంద్రబాబునాయుడుగారే అనే విధంగా ప్రచారం చేసుకున్నారు. అటువంటి రంగం, ఆరోజున వారు దిగిపోయేనాటికి అయిదవ స్థానంలో ఉండేది. బెంగళూరు, నోయిడా, చెన్నై నగరాల తరువాత మన ఆంధ్రప్రదేశ్ స్థానం ఉండేది. ఆ విధంగా వారు దిగిపోయే నాటికి ఐ.టి. ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో ఉండేది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, 2004-05లో ఎగుమతుల పెట్టుబడుల్ని రూ. 8270 కోట్లకు పెంచుకోవడం జరిగింది. 2005-06లో 12,521 కోట్లకు, 2006-07లో రూ.19 వేల కోట్లకు మనం పెంచుకోవడం జరిగింది అనే మాట మనవి చేస్తున్నాను. రేపు రాబోయే సంవత్సరంలో దాదాపుగా రూ. 25 వేల కోట్లకు మన ఐ.టి. ఎగుమతులు పెరగబోతున్నాయనే అంచనా మన దగ్గర ఉంది. ఈరోజున మన ప్రక్కనే

ఉన్న బెంగళూరులో ఐ.టి. ఎగుమతులు రూ. 36 వేల కోట్లు ఉంటే, దానిని మించిపోయేందుకు మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. అందుకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ఫ్యాబ్‌సిటీ ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు వస్తుందని ఇదే నాయకులు అడిగారు. ఈవేళ ఫ్యాబ్ సిటీకి కావలసిన సెమీ కండక్టర్ పాలసీని కూడా మొన్న మొన్ననే కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది అనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. వేయి కోట్ల డాలర్లు మనకు పెట్టుబడులుగా రాబోతున్నాయి. దాదాపుగా 25 శాతం సబ్సిడీతో అనేక రాయితీలు మన ప్రభుత్వం ఈరోజున కల్పించబోతున్నది. అదే ప్రకారంగా, హార్డ్‌వేర్ పార్క్ మన దగ్గరకు వస్తోంది. ఆ ప్రకారంగా, ఐ.టి. పరిశ్రమ కేవలం హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఈ రాష్ట్రంలో 31 అనువైన ప్రాంతాల్ని గుర్తించి స్పెషల్ ఎకనామిక్ జోన్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అదే మాదిరిగా, రెండవ శ్రేణి నగరాలైన విజయవాడ, విశాఖపట్టణం, వరంగల్, కాకినాడ, తిరుపతి నగరాల్లో ఐ.టి. ఆధారిత పారిశ్రామిక కేంద్రాల్ని అభివృద్ధి చేయడానికి ఈ రోజు ప్రభుత్వం గొప్పఎత్తున ప్రయత్నం చేయడం జరుగుతోందనే మాట మనవి చేస్తున్నాను.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బల్క్ డ్రగ్స్ రంగంలో దేశానికే ఆదర్శంగా ఉంది. సిమెంట్ ప్రొడక్షన్‌లో మన రాష్ట్రం దేశంలోనే అందరి కన్నా ముందు ఉన్నదనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా ఫెర్టిలైజర్స్ ఉత్పత్తిలో మనం అందరి కన్నా ముందు ఉన్నాం. ఒకసారి చూడండి అధ్యక్షా. ఈరోజు డా. అంజిరెడ్డి బల్క్ డ్రగ్స్‌లో మంచిపేరు తెచ్చుకున్నారు దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా. ఆయన ఒకప్పుడు ఐడిపిఎల్‌లో కేవలం ఒక సాధారణ ఉద్యోగస్థుడు మాత్రమే. అలాంటి అంజిరెడ్డిగారు బయటకు వచ్చి, రెడ్డి ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసినపుడు, అప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, మధ్యలో వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం వల్ల వారు దేశంలోనే అత్యున్నత స్థాయికి ఎదగడం జరిగిందనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. అందువల్లే ఆంధ్రప్రదేశ్ ఈనాడు ఫార్మా క్యాపిటల్‌గా కూడా ఉందనే మాట మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాటి పి.వి. రాజుగారు ఒకప్పుడు సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఒక సాధారణ ఉద్యోగి. వారు బయటకు వచ్చి నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించారు. ఆ విధంగా ఈనాడు భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అత్యున్నత స్థాయిలో సిమెంట్ రంగం ముందు ఉండి, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు కలిగి ఉంది. సిమెంట్ ఉత్పత్తిలో దేశానికే తలమానికంగా మన రాష్ట్రం ఉందనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను.

అదే ప్రకారంగా, మన రాష్ట్రంలో మొట్టమొదటగా ఐ.టి. పరిశ్రమను రామలింగరాజుగారు స్థాపించారు. ఈరోజున వారిని అనుసరించి, అనేక కంపెనీలు వచ్చాయి. ఐ.టి. రంగంలో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రం అన్ని విధాలుగా ముందు ఉండే పరిస్థితి ఏర్పడిందనే మాట మనవి చేస్తున్నాను.

అదే ప్రకారంగా, వరప్రసాద్‌రెడ్డిగారు ఒకప్పుడు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక చిన్న ఉద్యోగి. ఆయన కూడా బయటకు వచ్చి, భారతదేశంలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మొన్న మొన్ననే మనమందరం పేపర్లో చదివాము. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని బయో టెక్నాలజీ డిపార్టుమెంట్ దేశం మొత్తానికి చాలా అత్యున్నతమైనదనే మాట వింటున్నాము. కాబట్టి ఐ.టి. రంగంలోనే కాకుండా, బి.టి. లో కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల కన్నా ముందు ఉన్నామనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రానికి ఎక్కువ పరిశ్రమలు రావడానికి, ఎక్కువ పెట్టుబడులు రావడానికి, ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు రావడానికి వ్యవసాయంతోపాటుగా, స్పెషల్ ఎకనామిక్ జోన్లు ఏర్పాటు చేసి, తద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అయితే ఈనాడు రాష్ట్రంలో స్పెషల్ ఎకనామిక్ జోన్లు రావద్దనే మాటగా మాట్లాడుతున్నారు. పారిశ్రామికాభివృద్ధికి తాము ఎంతో గొప్పగా కృషి చేసామని చెప్పుకున్న చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నంత కాలం పారిశ్రామిక రంగం ఏ మాత్రం ప్రగతి సాధించకపోగా, తిరోగమనం పట్టింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిని సాధించడంలో, పెట్టుబడులు ఆకర్షించడంలో తొమ్మిదవ స్థానానికే పరిమితమయింది. 2003వ సం.లో జరిగిన భాగస్వామ్య సదస్సు సందర్భంగా రూ.17,204 కోట్ల విలువైన ఒప్పందాలు, ఆసక్తి ప్రకటన లేఖలు వచ్చినప్పటికీ, ప్రయోజనం లేకపోయింది. 1 లక్షా, 30 వేల కోట్ల రూ.ల విలువైన పెట్టుబడులు వస్తాయని 2001, జనవరి,12న ప్రకటించినా, 2003, జనవరి నాటికి, ప్రకటించిన వాటిలో వాస్తవ రూపం దాల్చినవి కేవలం రూ.3700 కోట్ల రూ.లు మాత్రమే. అదే సంవత్సరంలో ఉపాధి కల్పన రేటు విపరీతంగా పడిపోయింది. కొత్తగా ఉపాధి అవకాశాలు పొందుతున్న వారిలో ప్రధానంగా పారిశ్రామిక రంగం నుండి కేవలం ఆరు శాతం మాత్రమే ఉన్నారని అన్నారు. ఈ రంగం ద్వారా ఉపాధి కల్పన రేటు గుర్తించలేని స్థాయిలో నామమాత్రంగా నమోదు అయిన మాటను ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఒకసారి పెట్టుబడుల విషయాన్ని మీరు చూడండి. 2002-03 సం.లో పెట్టుబడులు కేవలం రూ. 5347.18 కోట్లు ఉంటే, 2003-04లో రూ. 6798.32 కోట్లు, 2004-05 లో అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, రూ. 8840 .01 కోట్లకు పెరిగింది. 2005-06లో ఇది రూ. 21,318.30 కోట్లకు పెరిగింది. 2006-07లో రూ. 25,842.69 కోట్లకు పెరిగింది. వారు దిగిపోయేనాటికి ఉన్న పారిశ్రామిక ప్రగతిని కనుక 2003-04 సంవత్సరంతో పోల్చిచూసుకుంటే, ఆనాడు రూ.6798.32 కోట్లు ఉంటే, 2006-07 సంవత్సరానికి అది నాలుగింతలు పెరిగి రూ. 25,842.69 కోట్లకు చేరుకున్నదనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం వెనుకబడలేదు.

ఈవేళ వ్యవసాయ రంగంలో, నీటిపారుదల రంగంలో మన రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఏ విధంగా అయితే ఆదర్శంగా ఉందో, పారిశ్రామిక రంగంలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని వెళ్లేందుకు ముఖ్యమంత్రిగారు అహర్నిశలు కృషి చేస్తున్నారనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజున పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు వచ్చే సంవత్సరంకల్లా పూర్తి కాబోతున్నదనే మాట మనఆర్థిక శాఖామాత్యులు వారు తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. అది హైదరాబాద్ పట్టణానికి added atrraction అవబోతున్నది. అదే విధంగా రాష్ట్రంలో గంగవరం, కృష్ణపట్నం వంటి చిన్న, మధ్యతరహా పోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈరోజున రెండవ తరహా పట్టణాలన్నింటిలోనూ ఏయిర్‌పోర్టులను ఏర్పాటు చేసి, అభివృద్ధి పరిచేందుకు వేల కోట్ల రూ.లను ఈ ప్రభుత్వం ఖర్చు చేయబోతున్నదనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను.
మ 1.10

ఆ ప్రకారంగా ఈనాడు విశాఖపట్నం కాకినాడ మధ్యలో కోస్టల్ క్యారిడార్ పేరుతో కావలసిన ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం జరుగుతోంది. అదే ప్రకారంగా ఈ రోజు వ్యవ

సాయం కానీ, పరిశ్రమలు కాని రాష్ట్రాభివృద్ధి కానీ జరగాలంటే విదుచ్ఛక్తి ఎంతో అవసరం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను. మొన్న రబీ సీజన్‌లో విద్యుచ్ఛక్తికి కేవలం ఒక్క వారం రోజులు ఇబ్బంది అయితే ప్రతిపక్ష పార్టీలు చాలా గగ్గోలు పెట్టారు. ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా విద్యుచ్ఛక్తి గురించి పట్టించుకోవడం లేదు రైతాంగాన్ని ఇబ్బంది పరుస్తున్నది అని అనేక పద్ధతులలో వారు నిరశన తెలియజేశారు. అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈనాడు విద్యుత్ రంగం ఈ స్థితికి రావడానికి కారణం ఎవరు అంటున్నాను. 1993-94 లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బి.పిఎల్‌తోనా, హిందూజా తోనా, జి.వి.కే తోనా బ్రూక్లిన్ పవర్ సిస్ట మ్స్ తోనా అని ఆలోచించి ఆనాడు బి.పి.ఎల్‌తో అగ్రిమెంట్ కావడం జరిగింది. 1994 లో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏమాత్రం కూడా వాటిని పట్టించుకోకుండా ఆ ఒప్పందాలను గౌరవించకుండా ఆ ఉత్పత్తిని పెంపొందించే విధంగా ప్రయత్నం చేయకుండా 1999 సంవత్సరంలో ఉత్పాదన ప్రారంభించవలసినటువంటి స్వల్ప కాలిక ఉత్పాదక ఉపాధి ప్రాజెక్టులు ఇంతవరకు కూడా తమ కార్యకలాపాలను ప్రారంభించలేకపోయాయి. ఇటీవలే ఈ ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నా వాటికి గ్యాస్ సరఫరా లేకపోవడం దురదృష్టకరం. గ్యాస్ లేకపోగా నాఫ్తాతో వాటిని నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. నాఫ్తా కిలోకు రు.20 లు ఉంటుంది. గ్యాస్ మూడు, నాలుగు రూపాయలకు వస్తుంది. మీరు చేసిన తప్పుడు ఆలోచనతో థర్మల్ ప్రాజెక్టులు బి.పి.ఎల్ కానీ హిందూజా కానీ జి.వి.కే కానీ బ్రూక్లిన్స్ కానీ ఏవీ కూడా మీరు ఆ ఒప్పందాలను కొనసాగించలేకపోయినారు. ఇటు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులను 1999 లో పెద్ద ఎత్తున బీరాలు పలికారు. కానీ గ్యాస్ కూడా మీరు ఆ రోజు ఒప్పందం చేసుకోకపోవడం వల్ల గ్యాస్ రాకపోవడం వల్ల ఆ విద్యుత్ రాకపోవడం వల్లే ఈ రోజు ఇంత ఇబ్బంది అయింది అనే మాట మనవి చేస్తున్నాను. మీరు చేసిన నిర్వాకం అక్కడితోనే వదిలివేయలేదు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి ఏడు గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తూ బకాయిలు రు.1200 కోట్లు మాఫీ చేయడం జరిగింది. ఈనాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా ఈ రాష్ట్రంలో చాలావరకు మూత పడి ఉండే. అలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ బకాయిలు కూడా మాఫీ చేసి ఇవ్వాళ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజె క్టులకు కూడా ఉచిత విద్యుత్ ఇస్తూ ఉన్నాము. ఈనాడు పరిశ్రమలకు యూనిట్‌కు 75 పైసల చొప్పున తగ్గించి పారిశ్రామిక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాలని ఈ విద్యుత్‌ను అందించాలని ప్రయత్నం చేస్తూ ఈ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో మొదలు పెట్టిన విద్యుత్ ప్రాజెక్టులను చూడమని మనవి చేస్తున్నాను. ఈనాడు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు 2వ దశ 500 మెగావాట్లు. నాగార్జునసాగర్ టైల్ పాయింట్ 50 మెగావాట్లు. దిగువ జూరాల హైడ్రాలిక్ ప్రాజెక్టు 240 మెగావాట్లు. పులిచింతల హెచ్ఇఎస్ ప్రాజెక్టు 120 మెగావాట్లు. దుమ్ముగూడెం హెచ్.ఇ.పి 320 మెగావాట్లు. పోలవరం హెచ్ఇపి 960 మెగావాట్లు. సింగరేణి కాలనీ హెచ్.ఇ.పి 200 మెగా వాట్లు. ఆ ప్రకారంగా 8963 మెగావాట్లు విద్యుత్ కొరకు మనం ఈనాడు ప్రణాళిక రచించడం జరిగింది. అదే ప్రకారంగా 11 వ పంచవర్ష ప్రణాళిక రేపు ఏప్రిల్ 1 నుంచి మొదలు కాబోతున్నది. 5 సంవత్సరాలు కొనసాగబో తోంది. ఈ 11 వ పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కూడాఈ రోజు కృష్ణపట్నంలో 4000 మెగావాట్లు విద్యుత్ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టును నెలకొల్పబోతున్నది. సింహాద్రిలో ఒక 1000 మెగావాట్లు విద్యుత్ ఉత్పాద క ప్రాజెక్టు రాబోతున్నది. ఆ విధంగా 5000 మెగావాట్ల విద్యుత్ కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రాబోతున్నది అని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రెండున్నర సంవత్సరాలలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు ఈ రోజు ఆర్‌టిపిపి రెండవ దశ మూడవ యూనిట్‌ను మొన్న మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు 210 మెగావాట్లకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. జూరాల హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు 234 మెగావాట్ల ప్రాజెక్టు. అది కూడా ప్రారంభోత్సవం కొరకు అది సమీపంలో ఉంది అనే మాట తమరి ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఆర్‌టిపిపి నాల్గవ యూనిట్ 210 మెగావాట్లకు ఈ సంవత్సరం అది కూడా ప్రారంభించడం జరుగుతుంది. అదే ప్రకారం విజయవాడ థర్మల్ పవర్ ప్రాజెక్టు 4 వ దశ 500 మెగావాట్లు.

కాకతీయ టి.పి.ఎస్ 1 వ దశ 500 మెగావాట్లు. ఆర్.టి.పి.పి 3 వ దశ 710 మెగావాట్లు. కొత్తగూడెం టి.పి.ఎస్ 6 వ దశ 500 మెగావాట్లు. కృష్ణపట్నం 1600 మెగావాట్లు. కరీంనగర్ సమీపంలో కంబైన్డ్ సైకిల్ గ్యాస్ ఆధారిత ప్రాజెక్టు 2100 మెగావాట్లు. ఇవన్నీ కూడా అతి తొందరలో మనకు అందుబాటులోకి రాబోతున్నాయి. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. 2008 సంవత్సరం నుంచి రైతాంగం కోరుకున్న విధంగా ఉచిత విద్యుత్ 9 గంటలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది అన్న మాట నేను సవినయంగా తెలియజేస్తున్నాను. ఇవ్వాళ కూడా ఇవ్వాలని కోరిక ఉంది. రైతులంటే ప్రేమ ఉంది. కాని గ్యాస్ అందుబాటులో లేదు. మీరు చేసిన నిర్వాకం వల్ల అటు థర్మల్ కానీ, గ్యాస్ కానీ మీరు సక్రమంగా మేము చేసిన ఒప్పందాలు కూడా మీరు సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల ఇబ్బందులలో ఉన్నాము. మేము తీసుకున్న చర్యల వల్ల అది తొందరలో దాదాపుగా 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన మనకు అంద బోతోంది. 2008 సంవత్సరం నుంచి తప్పకుండా 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామనే మాట గౌరవ ముఖ్య మంత్రి గారు చెప్పడం జరుగుతోంది.

ఇంకో ముఖ్యమైన విషయం మనం ఈ విద్యుత్‌లో చూసుకుంటే తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు ఈ ట్రాన్సిమిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 36 శాతంగా ఉండేది. ఈనాడు 2007-2008 కనుక మనం చూసుకుంటే దీనిని 18 శాతానికి తగ్గించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. 36 శాతంగా ఉన్న డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 18 శాతానికి తీసుకురావడం వల్ల ఒక్కక్క పర్సెంట్ తగ్గినప్పుడల్లా మనకు వందల కోట్ల ఆదా అవు తుందన్న మాట మనవి చేస్తున్నాను. ఆ రకంగా ఎక్కువగా విద్యుచ్ఛక్తి రైతులకు కానీ పరిశ్రమలకు కానీ ఇచ్చే అవకాశం ఉంటుంది అన్న మాట కూడా తెలియజేస్తున్నాను. అందుకనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి రైతాంగ గ్రామీణ సహాయక చర్యలు చేపట్టకపోగా దానికి వ్యతిరేకంగా ప్రభుత్వం వారు 9 సంవత్సరాలు పరిపా లన చేస్తే 7 సార్లు కరెంటు బిల్లులు పెంచారు. కరెంటు బిల్లులు కట్టలేక పంటలు పండలేక ఆ అప్పులు తీర్చ లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం జరిగింది. కరెంటు బిల్లులు పెంచినప్పుడు ఆనాడు శాసనసభలో ఉండే ప్రతిపక్ష పార్టీలు 98 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అందరమూ కలిసి 11 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేస్తే కనీసం కనికరం లేకుండా పోయింది. ఒక్క నయాపైసా దించడానికి కూడా మనసొప్పలేదు అన్న మాట సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు సంక్షేమం గురించి నాకన్నా ముందు మాట్లాడిన గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు చాలా మాట్లాడారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమానికి బడ్జెటు తక్కువ చేస్తున్నది అనే ఉద్దే శ్యంలో వారు మాట్లాడడం జరిగింది. ఈ రోజు ఎస్.సి సంక్షేమానికి రు.1716 కోట్లు. ఎస్.టి సంక్షేమానికి రు.624 కోట్లు. బి.సి సంక్షేమానికి రు.533 కోట్లు. మైనారిటీ సంక్షేమానికి రు.123 కోట్లు. అదే మాదిరిగా వుమన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్‌కు రు.1001 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ ప్రకారంగా ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి లకు చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికి ఈ రోజున స్కాలర్‌షిప్స్ ఇవ్వడం కొరకు మనకు కేంద్రం నుంచి సహాయం అందుతోంది. బిసిలకు మాత్రము పూర్తిగా ఈ స్కాలర్‌షిప్స్ అన్నీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది అనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అలాంటి బిసి విద్యార్థులకు కూడా సంక్షేమ రంగానికి 2003-2004 ఆర్థిక సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం 2130.52 కోట్లు ఖర్చు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం 2006-2007 ఆర్థిక సంవత్సరంలో రు.3620.28 కోట్లు కేటాయించడం జరి గింది. 9.7 లక్షల మంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఈ రోజు పెన్షన్స్ మంజూరు చేయడం జరిగింది. ఈ పెన్షన్స్ మొత్తం కూడా గతంలో టిడిపి హయాములో రు.75 లు

ఉండేదానిని ఇప్పుడు నెలకు రు.200 లకు పెంచడం జరిగింది. గతంలో కేవలం 19 లక్షల మందికి మాత్రమే రు.75 లు నెలకు పెన్షన్ దొరికేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువా ఈ 1 1/2 సంవత్సరాల లోపల 12 లక్షల మందికి పెన్షన్స్ పెంచడం జరిగింది. మొదటి సంవత్సరం రు.75 లు ఉన్నదానిని రు.100 లు చేశారు. దాని తరువాత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కార్యక్రమం తీసుకున్న తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా నెలకు రు.200 లు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రతి సంవత్సరం కూడా దాదాపు పది లక్షల మందిని అదనంగా ఎంపిక చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం ఈ మార్చి 31 నాటికి పూర్తి అయ్యే మొదటి విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో దాదాపు 9.47 లక్షల మందిని ఈ రోజు లబ్ధి దారులను ఎంపిక చేయడం జరిగింది. నెలకు రు.200 లు పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. రేపు ఏప్రిల్ 1 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో అదనంగా మళ్లీ 10 లక్షలమందికి, చివరి విడత 2008-2009 లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు ఎంపిక చేయబోతున్నామో మళ్లీ ఒక 10 లక్షల మందికి ఆ ప్రకారంగా రాష్ట్రం మొత్తం మీద 50 లక్షల మందికి ఈ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు నెలకు రు.200 లు పెన్షన్ ఇచ్చే స్థాయికి ప్రభుత్వం ఎదిగింది అనే మాట కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను.
మ.1.20

అదే ప్రకారంగా రూ. 183 కోట్లు ఎస్.సి, ఎస్.టి గృహ విద్యుత్ వినియోగదారుల విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. ఈ వేళ కేవలం ఎస్సి, ఎస్టిల వ్యవసాయ, విద్యుత్ బకాయిలే కాక వారి ఇళ్ల విద్యుత్ బకాయిలను కూడా రూ. 183 కోట్ల బకాయిలను మాఫీ చేయడం జరిగింది.

పేదలకు ఇళ్ల స్థలాల కొనుగోళ్ల గురించి 2003-04 లో తెలుగు దేశం ప్రభుత్వం రూ. 64.52 కోట్లు ఖర్చు చేస్తే, 2006-07 లో కాంగ్రెసు ప్రభుత్వం రూ. 500 కోట్లను కేటాయించడం జరిగింది. ఎంత వృద్ధి ఉందో గమనించాలని మనవి.

మహిళలకు 2006-07 సంవత్సరంలో పావలా వడ్డీకి రూ.3,500 కేటాయించడం జరిగింది. ఈ బడ్జెటులో 2007-08 లో రూ. 5 వేల కోట్లు పావలా వడ్డీకి రుణాల నిమిత్తం మహిళల గురించి కేటాయించడం జరిగింది. అలాగే కల్లుగీత కార్మికులు, గొర్రెలు, మేకల బీమా నిమిత్తం వచ్చే ఏప్రిల్ నుంచి '' ఆరోగ్య బీమాశ్రీ '' అనే పథకాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అభివృద్ధి విషయం గానీ, సంక్షేమ విషయం గాని నాణేనికి బొమ్మా బొరుసులుగా ప్రభుత్వం భావిస్తోందే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

ఈ నాడు దళితులకు సహాయపడే ఎస్.సి కార్పొరేషన్ నిధులను చూస్తే 1999-2000 సంవత్సరంలో రూ. 210 కోట్లు కేటాయిస్తే, ఆ నాటి ప్రభుత్వం ఖర్చు పెట్టింది రూ.93.19 కోట్లు మాత్రమే. 2000-01 లో రూ. 102 కోట్లు కేటాయించి రూ.91 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2002-03 లో రూ. 183 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రూ. 36 కోట్లు మాత్రమే. అదే ప్రకారంగా బలహీన వర్గాలకు , ఎస్.సి లకు ఇదే మాదిరిగా కేటాయించి ఖర్చు చేయడం జరిగింది. 1999-2000 లకు రూ. 289 కోట్లు కేటాయించి, రూ. 228 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2000-01 కి రూ. 293 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం రూ. 227 కోట్లు మాత్రమే. 1999 ఎన్నికలకు ముందు బి.సి ఓట్ల కోసం 'ఆదరణ ' పథకాన్ని ప్రవేశపెట్టి ఎన్నికలయ్యాక వెంటనే ఆ పథకాన్ని నిరాదరణ చేసిన తెలుగు దేశం పార్టీ వారికి బి.సి ల గురించి మాట్లాడే హక్కు లేదు. బి.సి ల సంక్షేమం కోసం 4 బి.సి కమీషన్లను కాంగ్రెసు ప్రభుత్వం హయాంలోనే

నియమించడం జరిగింది. 1966 లో అనంతరాం కమీషను, 1981 లో మురళీధర రావు కమీషన్, 1994 లో పుట్టస్వామి కమీషన్, 2004 లో సుబ్రహ్మణ్యం కమీషన్ – ఈ నాలుగు కమీషన్లను కాంగ్రెసు హయాములోనే నియమించడం జరిగింది.

ఈ రాష్ట్రంలో బి.సి లకు చదువులలో గాని, ఉద్యోగాలలోగాని రిజర్వేషన్సు తెచ్చింది ఎవరని అడుగుతున్నాను. వెంగళ రావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు బి.సి. లకు రిజర్వేషన్సు తెచ్చారు. పార్లమెంటులో రాజ్యాంగం 73,74 అమెండ్‌మెంట్ ప్రకారం స్వర్గీయ రాజీవ్ గాంధి స్థానిక సంస్థలలో బి.సి లకు 33 శాతం రిజర్వేషను కల్పించారు. ఈ నాడు ఓ.బి.సి లకు దేశ వ్యాప్తంగా రిజర్వేషను తెచ్చింది ఎవరు ? కాంగ్రెసు ప్రభుత్వం కాదా? డా. మన్మోహన్ సింగు, అర్జున్ సింగ్ సోనియా గాంధీ గారి ఆశీస్సులతో పార్లమెంటులో చట్టం చేసి ఓ.బి.సి లకు రిజర్వేషను తెచ్చారు. అదే ప్రకారం బి.సి లకు బడ్జెటు చూస్తే తెలుగు దేశం పార్టీ హయాములో 2001-02 కు రూ. 292.75 కోట్లు కేటాయిస్తే, 2002-03 లో రూ. 256.8 కోట్లు కేటాయించడం జరిగింది. 2003-04 లో రూ. 258.18 కోట్లు కేటాయించడం జరిగింది. కాంగ్రెసు హయాంలో 2004-05 కు రూ. 267.67 కోట్లు, 2005-06 లో రూ.300.79 కోట్లు, 2006-07 లో రూ. 425 కోట్లు కేటాయించడం జరిగింది.

అదే ప్రకారం గొర్రెల కాపరుల సంక్షేమం కోసం సగం బీమా మొత్తాన్ని ప్రభుత్వమే కట్టే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2006-07 బడ్జెటులో రూ. 52 కోట్లు కేటాయించడం జరిగింది. బి.సి లకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ తెలుగు దేశం హయాంలో చూస్తే 2001-02 లో రూ. 67.62 కోట్లు కేటాయిస్తే 2,97,472 మంది బి.సి విద్యార్థులకు ఉపకార వేతనాలు దొరికాయి. 2002-03 లో రూ. 78.38 కోట్లు కేటాయిస్తే, 3,36,513 మందికి ఉపకార వేతనాలు దొరికాయి. 2003-04 లో రూ. 77.23 కోట్లు కేటాయిస్తే, 3,20,830 మందికి ఉపకార వేతనాలు దొరికాయి. కాంగ్రెసు హయాంలో 2004-05 లో రూ.84 కోట్లు కేటాయిస్తే, 3,51,405 మందికి ఉపకార వేతనాలు దొరికాయి. 2005-06 లో రూ. 99.97 కోట్లు కేటాయిస్తే, 4,23,506 మందికి ఉపకార వేతనాలు దొరికాయి. 2006-07 లో రూ. 124 కోట్లు కేటాయిస్తే 3,20,830 మందికి దొరికాయి. బి.సి ల జనాభా చాలా ఎక్కువగా ఉంది. జనాభాలో 49-50 శాతం బి.సి లు ఉన్నారు. ప్రతి బి.సి విద్యార్థికీ ఉపకార వేతనం దొరకడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పెద్ద ఎత్తున ఉపకార వేతనాలను ఇవ్వాలని నిర్ణయించి బడ్జెటులో కేటాయించడం జరిగింది. బి.సి విదార్థులకు ట్యూషన్ ఫీజు గాని, స్పెషల్ ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం గాని 2001-02 లో రూ. 12.77 కోట్లు కేటాయిస్తే, 2002-03 లో రూ. 12.64 కోట్లు, 2003-04 లో రూ. 18.42 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెసు హయాంలో 2005-06 లో రూ. 24.8 కోట్లు బి.సి లకు స్పెషల్ ఫీజు, ట్యూషన్ ఫీజుల గురించి కేటాయించడం జరిగింది. బి.సి లకు వసతి గృహాలలో మెస్ చార్జీలను గత తెలుగుదేశం ప్రభుత్వం 1999 నుంచి పెంచలేదు. కాంగ్రెసు అధికారంలోకి వచ్చాక 25 శాతం పెంచింది. 3 నుంచి 7 వ తరగతి వరకూ గతంలో నెలకు రూ. 270 చొప్పున ఇస్తే దానిని రూ. 338 కి పెంచడం జరిగింది. 8 నుంచి 10 వ తరగతి వరకూ గతంలో రూ. 330 ఉండగా దానిని రూ. 412 గా పెంచడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి హాస్టల్స్‌లో మెస్ చార్జీలను 20 శాతం పెంచడం జరిగింది. స్కాలర్‌షిప్పు, ట్యూషన్ ఫీజు బడ్జెట్లను చూస్తే కూడా తెలుగు దేశం హయాం కంటే కాంగ్రెసు హయాంలో గణనీయంగా పెంచడం జరిగింది.

గౌ. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ, ఈ నాడు బి.సి లలో అణగారిన వర్గాలు పేర్లు కొన్ని చెప్పి ఇలాంటి వాళ్లకు ఈ సభలోకి వచ్చే అవకాశం లేదని అన్నారు. నేను మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఒక రజకునికి కాంగ్రెసు పార్టీ టికెట్టు ఇచ్చి వరంగల్ నుంచి శాసన సభకు రెండవ సారి ఎన్నికయ్యే అవకాశాన్ని కల్పించింది. ఐలయ్య అనే ఒక కుమ్మరికి కృష్ణా జిల్లాలో ఎమ్మెల్సీ అయ్యే అవకాశాన్ని కాంగ్రెసు పార్టీ ఇచ్చింది. ఈ రోజు ఒక వడ్డెరకు ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం నుంచి కాంగ్రెసు పార్టీ సీటు ఇచ్చింది. బి.సి లలో ఎప్పుడూ అవకాశం రాని కులాలకు ఎమ్మెల్సీలలో ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెసు పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ రోజు గౌడ్‌లలో ముఖేష్ గారున్నారు. యాదవులలో రఘువీరా రెడ్డి గారున్నారు. మున్నూరు కాపులలో అనేక మంది ఉన్నారు. ప్రతి ఒక్క వర్గానికి అవకాశం ఇవ్వడానికి, బలహీన వర్గాల సంక్షేమానికి, బి.సి ల సంక్షేమానికి కాంగ్రెసు పార్టీ కట్టుబడి ఉంది. కేవలం వాస్తవాలను వక్రీకరించి చెప్పడానికి ప్రయత్నించ వద్దని మనవి చేస్తున్నాను.

అదే ప్రకారంగా, విద్య విషయంలో కాంగ్రెసు పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ సంవత్సరం రూ. 7,858 కోట్లు విద్యకు కేటాయించింది. దీనిలో పాఠశాల విద్యకు రూ. 6,181 కోట్లు కేటాయించి, అదే మాదిరిగా ఉన్నత విద్యకు రూ. 1,485 కోట్లు కేటాయించడం జరిగింది.
మ . 1 . 30

టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు రు .232 కోట్లు కేటాయించడం జరిగిందనే మాట వనవి చేస్తున్నాను . ఈరోజు బాలికలలో విద్యాశాతం తక్కువగా ఉందని 2005-06 సంవత్సరంలో 94 మండలాల్లో 94 కస్తూర్బా బాలికల విద్యాలయాలు కేంద్రం నుండి శాంక్షన్ కోరడం జరిగింది . గిరిజన ప్రాంతాలలో మరొక 40 కస్తూర్బా బాలికల విద్యాలయాలు పోయిన సంవత్సరం స్థాపించాము . రాబోయే సంవత్సరం అత్యధికంగా ఈ కస్తూర్బా బాలికల విద్యాలయాలు 184 మన రాష్ట్రంలో ఏర్పాటుచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . విద్యావ్యాప్తికి విశ్వవిద్యాలయాలు ఎక్కువగా పెట్టాలనే ఉద్దేశ్యంతో మరొక మూడు కొత్త విశ్వవిద్యాలయాలు ఇచ్చారు . తెలంగాణా విశ్వవిద్యాలయం పేరిట నిజామాబాద్‌లోను, యోగి వేమన విశ్వవిద్యాలయం పేరుతో కడప జిల్లాలోను, నన్నయ విశ్వవిద్యాలయం పేరుతో రాజమండ్రిలోను పెట్టాము . నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్తగా విశ్వవిద్యాలయాలు పెట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉంది . అక్షరాస్యత తక్కువ ఉంది కాబట్టి మహబూబ్‌నగర్‌లో ఏర్పాటుచేస్తే బాగుంటుందని మేము కోరాము . గౌరవ ముఖ్యమంత్రిగారు నల్గొండకు ఒకటి, మహబూబ్ నగర్‌కు మరొకటి విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేస్తామని అన్నారు . రాబోయే ఎకడమిక్ ఇయర్‌లో ఈ రెండు విశవ్వవిద్యాలయాలు వస్తున్నాయని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను . వెటర్నరీ విశ్వవిద్యాలయం తిరుపతిలోను, ఉద్యానవన విశ్వవిద్యాలయం తాడేపల్లి గూడెంలో ఏర్పాటుచేయాలని ఎంపికచేశారు . పిట్స్ పిలానీ ఎవరన్నా విద్యార్థులు చదువుకోవాలంటే బయటకు పిలానీ వెళ్లవలసి వచ్చేది . ఆ ఇబ్బందిని గమనించి ఆ సంస్థను కూడా హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తున్నారు . ఈ రోజు డెహరాడూన్‌లోని పెట్రోలియం యూనివర్సిటీ భాగాన్ని అనపర్తిలో ..... అనపర్తి అంటే నేను మొదటి వనపర్తి అనుకున్నాను, కానీ, దీనిని అనపర్తి, తూర్పు గోదావరి జిల్లాలో ఏర్పాటుచేయబోతున్నారు . అదే ప్రకారంగా ఐ ఐటి గత 9 సంవత్సరాలు అధికారంలో ఉండి, కేంద్రంలో మీ మాట చెల్లుబాటు అవుతున్నా సాధించలేకపోయారు . గౌరవ ముఖ్యమంత్రిగారు తమ పలుకుబడిని ఉపయోగించి ఐ ఐ టి ఈ రాష్ట్రానికి తేవడం జరిగింది . కడపతో పాటు శ్రీకాకుళం, ఆదిలాబాద్, ప్రకాశం జిల్లాల్లో కొత్తగా

ప్రభుత్వం తరఫున మెడికల్ కాలేజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు . కొత్త ఇంజనీరింగ్ కాలేజ్‌లు జెఎన్‌టియు తరఫున విజయనగరం, కరీంనగర్ జిల్లాల్లోను, 21వ శతాబ్దపు గురుకులాలు 25 జిల్లాల్లో ఏర్పాటుచేయడానికి రు . 21 కోట్లు బడ్జెట్‌లో ఈ సంవత్సరం ఏర్పాటుచేసుకుంటున్నాము . ఆరోగ్య విషయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ, రు . 2726 కోట్లు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది . ముఖ్యంగా ఆరోగ్యశ్రీ అనే కొత్త కార్యక్రమానికి పేదవర్గాలు గుండెజబ్బు, క్యాన్సర్, మూత్రపిండాల మార్పిడి, బ్రైన్ ట్యూమర్ ఉన్నవారికి వైద్యం కావాలంటే సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలకు తక్కువ ఖర్చు కాదు . పేదవారికి చేయూత నివ్వాలనే ఉద్దేశ్యంతో దీనిని ఒక పైలెట్ ప్రాజెక్టుగా మహబూబ్ నగర్, అనంతపూర్, శ్రీకాకుళం జిల్లాల్లో ఏప్రిల్, 1 నుండి ఈ కార్యక్రమం ప్రారంభించి దీనికి బడ్జెట్‌లో రు . 50 కోట్లు కేటాయించడం జరిగింది . పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఉంటే అదే వారు చికిత్స పొందడానికి అర్హతగా సెమినార్లు ఏర్పాటుచేసి, మహిళల్లు చిన్నపిల్లల ఆరోగ్య కాపాడబోతుంది . కొత్తగా బ్లడ్‌బ్యాంకులు వచ్చాయి . 432 అంబులెన్స్ వచ్చాయి . 9 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలకు రు . 20 కోట్లు ఖర్చుచేసి అనేకమందికి గుండె ఆపరేషన్స్ చేస్తుంది అనే మాట మనవిచేస్తున్నాను . ఆర్‌సిహెచ్ ప్రోగ్రాం క్రింద పెద్దఎత్తున గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ ఇన్ఫర్మేషన్ , హెల్త్ లైన్లు ఏర్పాటుచేయడం జరిగింది . ఈ రెండున్నర సంవత్సరాలలో ప్రభుత్వం సాధించిన ప్రగతి కార్యక్రమాలు చూస్తే ముక్కున వేలు వేసుకోవలసిన పరిస్థితి ఉంది . ఈ ప్రభుత్వం ఏ మాదిరిగా పనిచేస్తుంది అంటే మనకు చల్లనీరు వేడిచేసుకోడానికి మెషీన్లు ఉన్నాయి . గీజర్లు వాడుతున్నాము . ఎండాకాలంలో వేడినీరు చల్లగా చేయడానికి కూలర్లు వాడుతున్నాము . పేదవాడి కంటినీరు తుడవడానికి ఇంతవరకు యంత్రాలు లేవు . ఈనాడు ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి కంటినీరు తుడవడానికి , పేదవాడు తృప్తిగా బ్రతకడానికి ప్రయత్నం చేస్తుందనే మాట మనవిచేస్తున్నాను . అదే ప్రకారంగా ఈ రెండు సంవత్సరాల 9 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చూస్తే ఉచిత విద్యుత్ 7 గంటలు ఇస్తుంది . విద్యుత్‌బకాయిలు రు . 1200 కోట్ల వరకు మాఫీచేశారు . లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విద్యుత్ బకాయిలు మాఫీచేశారు . లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 16 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంది . చాలా పెద్దఎత్తున దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలు కేటాయించి ఒక కోటి ఎకరాలకు నీళ్లు అందించే గొప్ప కార్యక్రమం చేపట్టింది . భూపంపిణీ కార్యక్రమం అంటే ఇందిరమ్మకు చాలా ఇష్టమైన కార్యక్రమం . ఇందిరమ్మ రాజ్యంలో మూడు విడతలుగా భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి 4 లక్షల 37 వేల ఎకరాలు పంపిణీ జరిగింది . ఇందిరమ్మ ఎప్పుడో ఇచ్చిన భూమి సాగుకు నోచుకోకపోతే ఆ భూముల అభివృద్ధి గురించి ఇందిరప్రభ పేరుతో రు . 500 కోట్లు కేటాయించి ఆ భూమిని బాగుచేసే కార్యక్రమం చేపట్టారు . ముఖ్యమంత్రిగారు ప్రతి నిత్యం ప్రజల మధ్య ఉండాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ పల్లెబాట, నగరబాట పేరుతో గ్రామీణ ప్రాంతాలలో తిరిగే కార్యక్రమం, ప్రజలు కోరిన కోర్కెలు తీర్చే కార్యక్రమం, గ్రామీణ ప్రాంతాలలో యువకులకు ఎవరికైతే ప్రభుత్వ ఉద్యోగాలు రావడంలేదో, వారు వారి కాళ్లపైన నిలబడేవిధంగా స్వయం శక్తి పథకాలు రాజీవ్ యువ శక్తి పేరుతో పెద్దఎత్తున మొదటి సంవత్సరం రు . 301 కోట్లు, రెండవ సంవత్సరం రు . 604 కోట్లు కేటాయించారు . ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు ఈ దేశంలో ఏ రాష్ట్రంలోను కనిపించదు . రు . 25 వేల కోట్లు ఖర్చుచేసి ప్రతి గ్రామానికి రాబోయే 2, 3 సంవత్సరాలలో ఆదర్శవంతమైన గ్రామాలుగా చేయాలి . ప్రతి ఒక్కరికి స్వంత ఇండ్లు కావాలి, వెనుకముందు చూచేవారు లేనివారికి రు . 200 పెన్షను ఇవ్వాలి . ప్రతిగ్రామానికి రోడ్ కావాలి, మంచినీటి వసతి, మంచి స్కూల్ వ్యవస్థ, అంగన్‌వాడి సెంటర్లు, ప్రతి ఇంటికీ కరంటు ఉండాలి ప్రతి ఒక్కరికీ రు . 200 పెన్షను ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేపట్టింది .

గ్రామీణ ఉపాధి హామీ పథకం చేపట్టి వ్యవసాయ పనులు లేనప్పుడు గ్రామం వదిలి వలస పోకుండా రోజుకు రు . 80 లు కూలీ వచ్చేవిధంగా చాలా పారదర్శకతతో ఈ కార్యక్రమం జరుగుతున్నది . ఆరోగ్యశ్రీ పైలెట్ ప్రాజెక్టుగా ఒక మూడు జిల్లాల్లో రాబోయే సంవత్సరం నుండి ప్రారంభించబోతున్నది . విదర్భ టైప్ ప్యాకేజ్, ఈనాడు రైతులు ఆత్మహత్యలకు తలపడుతున్నారని , కేంద్రప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్‌గారు ప్రధానమంత్రిగా రు . 9650 కోట్ల తో ఒక ప్రణాళిక మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది . అందులో దాదాపు రు . 2000 కోట్లు ఈ రైతులు చేసే అప్పుల పైన వడ్డీ మాఫీకి పోతుంది అనేమాట చెప్పడం జరిగింది . మిగతా డబ్బుతో వ్యవసాయానికి వూతం ఇచ్చే కార్యక్రమానికి ప్రభుత్వం ఈ రోజు సన్నాహం చేస్తుంది . గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు రేషన్‌కార్డు కావాలంటే ఎన్ని కష్టాలు పడాలో చెప్పాల్సిన అవసరం లేదు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఐరిష్ టెక్నాలజీతో ఇండ్లు కట్టి, రేషన్‌కార్డుల ద్వారా బియ్యం, సరుకులు ఇచ్చే కార్యక్రమం చేపట్టింది . ఈ రోజు హైదరాబాద్ ఈ రాష్ట్ర రాజధానిగా గ్రేటర్ హైదంబాద్‌గా చేయడమే కాకుండా, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, అవుటర్ రింగ్‌రోడ్ ఏర్పాటుచేయడం, రు 8 వల కోట్లతో మాక్ ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం ఏర్పాటుచేస్తునారు . ఫ్యాబ్‌సిటీ, హార్డ్‌వేర్ పార్క్ రాబోతున్నది . రు . 700 కోట్లతో బిట్స్‌పిలానీ , ఐ ఐటి రాబోతున్నది . ఇని కార్యక్రమాలు 2 సంవత్సరాల 9 మాసాలలో చేశారు . మీరు హర్షించకపోతే హర్షించపోకయారు . కనీసం జరుగుతున్న మంచిని చూడమని కోరుతున్నాను . జరుగుతున్న మంచి చూస్తూ, మంచిచెడు లేకుండా దానిని వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేయవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను . వీరు అవినీతి, అవినీతి అని మాట్లాడుతున్నారు . వీరు అవినీతి అని మాట్లాడినపుడు నాకు ఒక చిన్న కథ జ్ఞాపకానికి వస్తున్నది . గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవాడిని కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరం నువ్వులు పడిస్తాము . వెంకటమ్మ అనే సామాన్య మహిళా రైతు తనకున్న కొద్దపాటి పొలంలో జొన్న , కంది,మిగతా పంటలతోపాటు నువ్వులు కూడా అంతరపంటగా పండించింది .

మ.1.40

ఆ పండిన పంటలో కల్లం మార్పిడి అయిన తరువాత నువ్వుల గింజలలో పసిమి ఉంటుంది కాబట్టి ఎండలో పెట్టుకొని, ఇంట్లో దాచుకోవడానికి అవకాశం ఉంటుందని అనుకుంది. పండగ వచ్చినా, పబ్బం వచ్చినా వెంకటమ్మ వాటితో ఏ గారెలో, నువ్వుల రెట్టెలో చేసుకోవాలని అనుకుంటుంది. కాబట్టి తన ఇంటి ముందు నువ్వులు ఎండలో ఆరబెట్టాలని అనుకుంటుంది. తాను కూలికి పోకుండా ఒక్క రోజు ఇంట్లో ఉంటే పొట్ట గడవని పరిస్థితి ఉంది. ఆమె నువ్వుల దగ్గర ఎవరిని కాపాల పెట్టాలని అనుకుంటుంది. ఎవరిని పెట్టినా వారు నువ్వులు తినే పిరిస్థితి ఉంది. అందుకని ఆమె ఆలోచనలో పడింది. అలా ఆలోచిస్తూ ఉండగా, చేతులు లేని ఒక వ్యక్తి అటుగా వెళుతూ ఆమెకి కనిపించాడు. అయితే అతనిని కాపలాగా పెట్టుకుంటే అతను నువ్వులు తినే పరిస్థితి ఉండదని భావించి, ఆయనను పిలిచి నేను కూలీకి పోతాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూలీ ఇస్తోంది. కనీసం నాకు రు.80 కూలీ ఇస్తారు. అందులోంచి నీకు రు.20 ఇస్తానని అన్నది. అతను సరే నాకు ఎలాగూ చేతులు లేవు. నేను కాపలాగా ఉంటే నాకు రు.20 కూలీ దక్కుతుందని భావించి ఒప్పుకుని కాపలాగా నువ్వుల వద్ద కూర్చున్నాడు. ఈమె కూలీకి వెళ్లింది. అటు ప్రక్క కూర్చున్న నాయకులలో ఒకరు ఆ పక్క ఊరికి పోతూ ఉన్నారు. (గౌరవ తెలుగుదేశం పార్టీని చూపిస్తూ ) ఆయన అక్కడ ప్రక్కనున్న చేతులు లేని వ్యక్తినీ, అక్కడే ఆరబోసిన నువ్వులను చూసి అరే, ఎంత రుచికరమైన నువ్వులు, అతను వాటిని అలా తినకుండా ఎలా ఉన్నాడని అనుకుని అతనినే అడిగాడు. అతను నాకు తినే

ఆస్కారం లేదని చెప్పాడు. అప్పుడా పెద్ద మనిషి, అరె పిచ్చోడా, నీకు చేతులు లేవు. ఎందుకు తినలేవు. నీ మొండి చేయిని నోట్లో పెట్టుకొని తడి చేసుకో, దానికి ఉమ్ము అంటుకుంటుంది, దానిని నువ్వుల్లో అద్దు. నువ్వులు అంటుకుంటాయి, అప్పుడు నోట్లో పెట్టుకొని వాటిని తిను. తరువాత మళ్లీ ఉమ్ము అంటుతుంది, మళ్లీ నువ్వుల్లో అద్దు, ఆ విధంగా తినమని చెప్పాడు. అంటే చేతులు లేని వారిని కూడా తినమని నేర్పించే అవకాశం ఇచ్చినది వారు ( తెలుగుదేశం పార్టీని చూపిస్తూ). ఈ రోజు వారు అవినీతి గురించి మాట్లాడితే ఏమి చెప్పాలి? మాకు అర్థం కాకుండా ఉంది. వారి హయాంలోజరిగిన అవినీతి కార్యక్రమాలు చదివితే తెలుస్తుంది. వారు చేసిన వాటిలో నీరు-మీరుకి రు.1600 కోట్లు, పనికి ఆహారం పథకం క్రింద రు.560 కోట్లు, అందులో బియ్యం రూపేణా రు.2,000 కోట్లు, 34.5 లక్షల టన్నుల బియ్యం దుర్వినియోగం చేశారు. వాటర్ షెడ్‌లలో రు.2,000 కోట్లు, సోమశిల భూ కుంభకోణానికి సంబంధించి రు.112 కోట్లు, ఏలేరు భూ కుంభకోణానికి సంబంధించి రు.200 కోట్లు, కుప్పంలో ఇజ్రాయిల్ ప్రాజెక్ట్ అవినీతిలో రు.150 కోట్లు, ఆఖరుకు స్కాలర్‌షిప్స్‌ని కూడా వదలలేదు. ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా వదల లేదు. ఇప్పుడు చూసినట్లయితే, ఈ రెండు సంవత్సరాల 9 నెలల కాలంలో 44,000 మందికి ఈనాడు ముఖ్యమంత్రిగారి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెళితే ఒక్క చోట కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చేయడం జరిగింది. వారు దాని కింద ఇచ్చింది అరకొర. అందులోనూ కుంభకోణం. అప్పటి ముఖ్యమంత్రి హయాంలో స్టాంపుల కుంభకోణం, ఆ నాడు వారి పార్టీలో ఎం.ఎల్.ఏగా ఉండి, మంత్రిగా ఉన్న కృష్ణా యాదవ్‌గారు మొన్నటివరకూ పునా జైలులో ఉండి వచ్చారు. ఇంకా పేర్లు ఉన్నాయి. చెబుతాను. పెద్ద పెద్దవారున్నారు. కృషి బ్యాంక్, చార్మినార్ అర్బన్ బ్యాంక్, యూరో లాటరీ కోలా కృష్ణమోహన్ కుంభకోణాలున్నాయి. కోలా కృష్ణమోహన్‌గారు రు.10 లక్షలు తెలుగుదేశం పార్టీకి చెందాగా ఇచ్చారు. రామకృష్ణగౌడ్ దొంగనోట్ల కుంభకోణం ఉన్నాయి. ఇటువంటివారితో చంద్రబాబునాయుడుగారు భుజం మీద చేయి వేసి ఫోటో తీసుకున్నారు. ఇందిరా వికాస పత్రాలలో కుంభకోణాలు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణలో కుంభకోణం, పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుంభకోణం ఈ విధంగా చాలా ఉన్నాయి. ప్రభుత్వం ఎంతో మంచిది. వీటన్నింటి మీద దర్యాప్తు జరిపితే వారంతా జైళ్లలో కూర్చుంటారు. ఇన్ని కుంభకోణాలు వారు చేసి ఈ రోజు వారంతా నీతి మంతులుగా మాట్లాడుతున్నారు. జరుగుతున్న మంచిని హర్షించమనండి. ఆ కోణంలో సహకరించకపోయినా వక్రీకరించవద్దని చెబుతున్నాను. నాకు మాట్లాడడానికి చాలా సమయం ఇచ్చారు. అందుకుగాను నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రోశయ్యగారు మంచి అనుభవంతో చాలా చక్కటి బడ్జట్‌ని రాష్ట్రాభివృద్ధికి ముఖ్యంగా పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం, విద్యుచ్ఛక్తి రంగానికి అందించారు. ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈబడ్జట్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జట్‌కు మనస్ఫూర్తిగా మద్ధతును తెలియచేస్తూ, ఈ రోజు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

MR. CHAIRMAN: I am to announce to the House that on 27.02.2007 the General Discussion on Budget will be continued and completed including winding up. The Working Lunch is also arranged. On 28.02.2007 the Minister for Finance will reply to the Discussion.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం): గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడారు. వారు బడ్జెట్ మీద సుదీర్ఘంగా 1.40 ని.లు మాట్లాడారు. వారు మాట్లాడిన దానిలో కొన్ని అవాస్తవాలు ఉన్నాయి. 24 ఎంక్వయిరీలు వేశారు. పనికి ఆహారం, నీరు మీరు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మొదలైనవాటి మీద హౌజ్ కమిటీలు ఉన్నాయి. ప్రభుత్వం వాటి మీద ఏ నిర్ణయాలు తీసుకున్నారో అది వారే అర్థం చేసుకోవాలి. అంతేకానీ, అశోక గజపతి రాజుగారి మీద, సభలో లేని వారి మీద మాట్లాడడం నిజంగా విచారించదగ్గ విషయం. ఉపాధి హామీ పథకం మాజిల్లాలో తప్పుగా జరుగుతోంది.

MR. CHAIRMAN: The House is adjourned to meet again at 08.30 Am tomorrow.

(The House then adjourned at 01.47 PM to meet again at 08.30 PM on Tuesday, the 27th February, 2007).